
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-12-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 319 పేజీలు : 8+16 వెల : 6.50



బిగ్‌బాస్ అభిమానుల దాడిలో ఆర్టీసీ బస్సులు ధ్వంసం 3లో

జ్ఞానవాపి కేసులో కోర్టుకు ఎఎస్ఐ నివేదిక 5లో





సోమవారం వారణాసిలో ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యానమందిరాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

## ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యానమందిరం

## హైదరాబాద్‌లో రాష్ట్రపతి ముర్ము

### ఘనంగా స్వాగతం పలికిన గవర్నర్ తమిళిసై. సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్18:** శీతాకాల విడది కోసం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణలో ఐదు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో... సోమవారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు... రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,డిజిపి రవి గుప్తా ఇతర అధికారులు విమానాశ్రయంలో స్వాగతం పలికారు. అనంతరం ఆమె నేరుగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి వెళ్లారు.

**నేడు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌ను సందర్శించనున్న రాష్ట్రపతి**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ పర్యటన చేయనున్నారు. అక్కడ స్కూల్ ఉత్సవాలలో పాల్గొననున్నారు.



సోమవారం హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న గవర్నర్ తమిళిసై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



## 'డాన్' దావూద్‌పై విష ప్రయోగం?

### తీవ్ర అస్వస్థతతో కరాచీలోని ఆస్పత్రిలో చేరిక

**ఇస్లామాబాద్, డిసెంబర్ 18:** పరారీలో ఉన్న అండర్ వరల్డ్‌డాన్,ముంబయి పేలుళ్ల సూత్రధారి దావూద్ ఇబ్రహీం తీవ్ర అనారోగ్యంతో కరాచీలోని ఆస్పత్రిలో చేరినట్లు సమాచారం. అతనిపై విష ప్రయోగం జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. భారీ భద్రత నడుమ అతడికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లుగా ఆంగ్ల మీడియా కథనాలు వెలువడుతున్నాయి. రెండు రోజుల క్రితమే అతడిని ఆస్పత్రిలో చేర్చారట. మీడియా కథనాల ప్రకారం.. కరాచీలోని ఓ ఆస్పత్రిలో ఫ్లోర్ మొత్తం ఖాళీ చేసి కేవలం దావూద్ ఒక్కడినే ఉంచి చికిత్స అందిస్తున్నట్లు ఆంగ్ల ≫2



## మళ్లీ ముసురుతున్న కరోనా!

### రాష్ట్రాల్లో హై అలర్ట్

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొవిడ్-19 కేసులు పెరుగుతున్నాయి. కేరళలో కొత్త సబ్ వేరియంట్ వెలుగు చూసిన దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో కరోనా సమయంలో తీసుకున్న జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలను హెచ్చరిస్తూ తాజా అడ్వైజరీ జారీ చేసింది. రానున్న పండుగల సీజన్‌లో వైరస్ కట్టడి చర్యలను ముమ్మరంగా చేపట్టాలని సూచించింది. ఇన్‌ఫ్లుయెంజా తరహా కేసులను జిల్లాస్థాయిలోనే నమోనదు చేసి వాటిపై పర్యవేక్షణ ఉంచాలని ≫2

## నేడు సిఎం ఢిల్లీకి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్18:** తెలంగాణ పిసిసి అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మంగళవారం ఉదయం 9 గంటలకు ఢిల్లీ వెళ్లనున్నారు. ఢిల్లీలో అధిష్ఠాన పెద్దలతో సమావేశం కానున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక, నామినేటెడ్ పదవులపై హైకమాండ్‌తో చర్చించనున్నారు. ఇదే సమయంలో రాష్ట్ర రాజకీయాలపై కూడా ఆయన చర్చించనున్నారు. త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరగనుండటంతో ముందుగా పదవుల పంపిణీ ద్వారా పార్టీలోజోష్ తేవాలని భావిస్తున్నారు. లోక్‌సభ అభ్యర్థుల విషయంలోనూ ఇప్పటికే ఒక జాబితా సిద్ధం చేసినట్లు సమాచారం. ఇక,ఎమ్మెల్సీ పదవుల ఎవరికి దక్కుతుందనే చర్చ మొదలైంది. రేవంత్‌రెడ్డి పాలనలో పార్టీలో కీలక నిర్ణయాలు దిశగా అడుగులు వేస్తున్నారు. పార్టీలో ముఖ్య నిర్ణయాలకు హైకమాండ్ అనుమతితోనే అమలు చేయనున్నారు. ఇదిలా ఉండగా ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానంతో భేటీ అనంతరం ప్రధాని నరేంద్రమోడీని సిఎం ≫2

# లోక్‌సభకు ముందే ఎన్నికలు!

### సంక్రాంతి తర్వాత పార్లమెంటు అభ్యర్థుల ప్రకటన

### పిఎసి సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

### నామినేటెడ్ పదవులు కూడా నెలరోజుల్లో భర్తీ



సెక్రటేరియట్‌లో సోమవారం పారిశ్రామిక సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్

**హైదరాబాద్, డిసెంబర్18,ప్రభాతవార్త:** సంక్రాతి పండుగ తరువాత లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన వుంటుందని ముఖ్యమంత్రి, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. సోమవారం గాంధీ భవన్‌లో కాంగ్రెస్ రాజకీయ వ్యవహాల కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ పార్లమెంట్ దిగువ సభకు నిర్ణీత సమయానికి నెలరోజుల ముందే ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం వుందని పార్టీ కార్యకర్తల నుంచి మొదలు కొని నాయకుల వరకు సన్నద్ధంగా వుండాలని ఆయన హెచ్చరించారు. తెలంగాణ శాసనమండలిలో ఖాళీగా వున్నఎమ్మెల్సీ స్థానాల భర్తీ విషయంలో అదిష్ఠాంన చూసుకుంటుందని ఆయన తెలిపారు. నామినేటెడ్ పదవులు కూడా నెలరోజుల్లోనే భర్తీ చేస్తాం అని ప్రకటన చేశారు.నామినేటెడ్ పదవుల నియామక బాధ్యత తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రే, ఏఐసిసి కార్యదర్శులదే అని ఆయన స్పష్టం చేశారు. మన పార్టీ ఎమ్మెల్యే ఉన్నాడా లేదా అనేది కాకుండా మనకోసం పనిచేసినఅందరికి సంక్షేమపథకాలు అందాల్సిందేఅని ఆయనఅన్నారు. సంక్షేమపథకాలు గెలుపోటములతో ≫2

## కొత్త పారిశ్రామిక వాడల కోసం భూసేకరణ

### సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్18:** నూతన పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేసేందుకు ఔటర్ రింగ్ రోడ్‌కు బయట,రీజినల్ రింగ్ రోడ్‌కు లోపల 500 నుంచి 1000 ఎకరాల మేరకు భూములను గుర్తించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇవికూడా,విమానాశ్రయాలకు,జాతీయ రహదారుల,రాష్ట్ర రహదారులకు 50 నుంచి 100 కిలోమీటర్ల దూరంలోపే ఉండాలని అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిపై సోమవారం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ,పరిశ్రమల ≫2

## దారుణం

### ఒకే కుటుంబంలో ఆరుగురి హత్య

**నిజామాబాద్‌లో అమానుషం**

స్నేహితుడే హంతకుడు

వివిధ ప్రాంతాల్లో దొరికిన మృతదేహాలు

**సహకరించిన మరో ముగ్గురు**

పోలీసుల అదుపులో నిందితులు



నిందితుడు ప్రశాంత్

**హైదరాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూలు జిల్లాలో గుప్త నిధుల పేరిట ఒక తాంత్రికుడు 12 మందిని హత్య చేసి వారి ఆస్తులను, నగలను కాజేసిన ఘటన మరువక ముందే నిజామాబాద్‌లో ఒక కిరాతకుడు తనకు బాగా తెలిసిన వ్యక్తి కుటుంబంలోని ఆరుగురిని వరుసగా హత్య చేసిన ఘోరం వెలుగు చూసింది. ఈ దారుణంలో మూడుహత్యలను ఒకే వ్యక్తి చేయగా మిగతా మూడు హత్యలను సదరు నేరగాడు మరో ముగ్గురితో కలిసి చేసినట్లు తేలింది. ఈ కేసులో నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. తనతో స్నేహంగా వున్న వ్యక్తి ఇంటినా కాజేసేందుకే ఈ నేరగాడు ఇంతటి దారుణానికి ఒడిగట్టినట్లు తే లింది. వివరాలు ఇలావున్నాయి. డిచ్‌పల్లి మండలంలోని మాక్లూర్‌కు చెందిన ప్రసాద్ అనే వ్యక్తి కొన్నేళ్ల క్రితం కుటుంబంతో మాచారెడ్డికి వలస వెళ్లాడు. ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు, ఇద్దరు చెల్లెళ్లువున్నారు. కాగా ప్రసాద్‌కు మాక్లూర్‌లో ≫2

# 79 మంది ఎంపీల సస్పెన్షన్

### లోక్‌సభ నుంచి 33 మంది, రాజ్యసభలో 46 మందిపై వేటు

### భద్రతా వైఫల్యంపై కొనసాగుతున్న ఆందోళనలు

### హోంమంత్రి అమిత్‌షా సభలో ప్రకటన చేయాల్సిందే: పట్టువదలని విపక్షాలు




సోమవారం పార్లమెంటు వద్ద ఆందోళన చేస్తున్న ఎంపీలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** పార్లమెంట్‌లో భద్రతా ఉల్లంఘన తీవ్రమైనదని,దీనిపై చర్చ అవసరం లేదని, సమగ్ర విచారణ జరగాలని ప్రధానమంత్రి మోడీ పిలుపునిచ్చినప్పటికీ ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వెనక్కి తగ్గడం లేదు. పార్లమెంట్ ఉభయసభల్లో మొత్తం 79 మంది ఎంపిలను సస్పెండ్ చేశారు. ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటన చేయాలని విపక్ష ఎంపిలు పట్టువిడుపులు లేని ధోరణిలో ఆందోళన సాగిస్తుండటంతో తాజాగా 30 మందికిపైగా ఎంపిలు సస్పెండయ్యారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగిసేంత వరకూ వీరి సస్పెన్షన్ అమలులో ఉంటుంది. పార్లమెంట్‌లో గతవారం సంభవించిన భద్రతా వైఫల్యం ఘటనపై ఉభయ సభల్లో ఆందోళనలు కొనసాగుతున్నాయి. విపక్షాల నిరసనలతో సోమవారం కూడా లోకసభ, రాజ్యసభల్లో కార్యకలాపాలు స్తంభించాయి. మరోవైపు, లోకసభలో ఆందోళన చేస్తున్న విపక్ష ఎంపిలపై స్పీకర్ మళ్లీ సస్పెన్షన్ వేటు వేశారు.కాగా, ఇదే కారణంతో గత వారంలో 13 మంది ఎంపిలపై సస్పెన్షన్ వేటు పడింది. వీరితోపాటు ప్రివిలేజ్ కమిటీ వద్ద నివేదిక పెండింగ్‌లో ఉన్నందున మరో ముగ్గురు ఎంపిలు ≫2




### కర్ణాటక, మహారాష్ట్ర, బీహార్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్‌లో ఎన్ఐఎ సోదాలు..

### బళ్లారిలో ఎనిమిది మంది ఉగ్రవాదుల అరెస్టు...

### భారీగా పేలుడు పదార్థాల స్వాధీనం

**పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాతో లింకులున్నట్లు నిర్ధారించిన ఎన్ఐఎ**

## భారీ పేలుళ్లకు ఐసిస్ కుట్ర?

**హైదరాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** మధ్య ఆసియాతో పాటు యూరప్ దేశాలలో గతంలో వరుస పేలుళ్లకు పాల్పడిన ఇస్లామిక్ స్టేట్స్ (ఐసిస్) ఉగ్రవాదులు భారత్‌లో మరోసారి వరుసగా పేలుళ్లు జరిపేందుకు కుట్ర పన్నారు. కర్నాటకలోని బెళ్లారి కేంద్రంగా జరిగిన ఈ కుట్రను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) సోమవారం భ గ్నం చేసింది. ఈ సందర్భంగా బెళ్లారిలో ఐసిఎస్ నాయకుడు మినాజ్ అక మహమ్మద్ సులేమాన్ సహా ఎనిమిది మందిని అరెస్టు చేసిన ఎన్ఐఎ అధికారులు పెద్దఎత్తున పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఇదే సమయంలో కర్నాటక, బిహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, జార్కండ్‌లోని 19 చోట్ల సోదాలు కూడా నిర్వహించిన ఎన్ఐఎ అధికారులు ఐసిఎస్ కుట్రకు సంబంధించిన అనేక విషయాలను రట్టు చేశారు. భారత్‌పై నిషిద్ద ఐసిఎస్ ఉగ్రవాదుల కుట్రలు ఆగడం లేదు. ఇప్పటి వరకు తమ సంస్థ తరపున ఉగ్రవాదులను భర్తీ చేసుకుంటూ వారిచేత పేలుళ్లకు పాల్పడిన ఐసిస్ తాజాగా ఏడాది క్రితం నిషేధానికి గురైన మరో ఉగ్రవాద సంస్థ ≫2

## మంత్రులకు ఎన్నికల బాధ్యతలు

**హైదరాబాద్, డిసెంబర్ 18,ప్రభాత వార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో విజయ దుందిభి మ్రోగించడంతో అదే సమరోత్సాహాన్ని నిరంతరంగా ప్రదర్శిస్తున్నది. నూతన సంవత్సర తొలి త్రైమాసికంలో జరుగబోయే లోక్‌సభ ఎన్నికల్లో రెట్టించిన స్థానాలలో ప్రతిభ కనపరిచేందుకు కార్యాచరణను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిపిసిసి అధ్యక్షుడిగా చేపట్టారు. 17లోక్‌సభ నియోజకవర్గాలకు ఇంచార్జీలను రేవంత్ ప్రకటించి పార్లమెంట్ ఎన్నికలకు సమరశంఖం పూరించారు. ప్రతిపక్షాలకు ఏ మాత్రం వూపిరి తీసుకునే అవకాశం ఇవ్వకుండా ఎన్నికల విన్యాసాలు చేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలను రెండో సమరంకు సమాయత్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా లోక్‌సభ ఇంచార్జీలు పెంచారు. చేవెళ్ళ, మహబూబ్‌నగర్ ≫2




సోమవారం పిఎసి సమావేశంలో సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి తదితరులు

### చేవెళ్ల, మహబూబ్‌నగర్ సెగ్మెంట్లకు సిఎం రేవంత్, హైదరాబాద్, సికిందరాబాద్‌కు భట్టి ఇన్‌ఛార్జిలు

### పిఎసి సమావేశంలో నిర్ణయం

### 17 నియోజకవర్గాలలో గెలుపు సాధించే దిశగా వ్యూహాలు

## సోనియా గాంధీ తెలంగాణ నుంచి పోటీ చేయాలి

### పిఎసి ఏకగ్రీవ తీర్మానం

**హైదరాబాద్,డిసెంబర్ 18,ప్రభాత వార్త:** కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ లోక్‌సభ ఎన్నికలలో తెలంగాణ నుంచి పోటీ చేయాలని విజ్ఞప్తిచేస్తూ టిపిసిసి రాజకీయ వ్యవహారాల కమిటి ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఐదు అంశాల ఎజెండాగా గాంధీభవన్‌లో సోమవారం పిఎసి సమావేశం జరిగింది. లోక్‌సభ ఎన్నికల వ్యూహంతో పాటు ఆరు గ్యారెంటీల అమలుపై భేటి చర్చించారు. తెలంగాణ ≫2



న్యూఢిల్లీలో సోమవారం బిజెపి సర్కార్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు

# కొత్త పారిశ్రామిక వాడల కోసం భూసేకరణ

≫ కోసం సేకరించే భూములు, బంజరు భూముల భూములై ఉండటంతో పాటు సాగుకు యోగ్యంకానివిగా ఉండాలని స్పష్టం చేశారు. దీనివల్ల రైతులకు నష్టం కలగకుండా ఉండటంతో పాటు కాలుష్యం తక్కువగా ఉండి, అభివృద్ధి వికేంద్రీకరణ జరిగే విధంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో పరిశ్రమలకు కేటాయించిన భూములు, ఆ భూములను పారిశ్రామిక అవసరాలకు ఉపయోగించకుండా ఉన్న భూములపై పూర్తి వివరాలు అందజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... పారిశ్రామిక వికేంద్రీకరణకు ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు అనేక కంపెనీలకు పెద్ద ఎత్తున భూములను కేటాయించారు.ఆ భూముల్లో ఎని పరిశ్రమలు ఏర్పాటు చేశారు? వాటి పరిస్థితి ఏమిటీ? అనే అంశాలపై పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను సిఎం రేవంత్ ఆదేశించారు. కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యత నివ్వాలని,హైదరాబాద్‌లోని నాచారం,జీడిమెట్ల,కాటేదాన్ తదితర పారిశ్రామిక వాడల విషయంలో ప్రత్యామ్నాయాలను సూచించాలని పేర్కొన్నారు. బల్క్ డ్రగ్ ఉత్పత్తుల కంపెనీల ఏర్పాటుకు చేపట్టాల్సిన చర్యలపై మధ్య ప్రాచ్య, యూరోపియన్ దేశాలలో అమలులో ఉన్న విధానాలపై అధ్యయనం చేయాలని కోరారు. రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలైన తొమ్మిది జిల్లాల్లో ప్రభుత్వ,నిరుపయోగ,బంజరు భూములను గుర్తించి పరిశ్రమల ఏర్పాటుకు ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. ఇవి నివాస ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించారు. దీని వల్ల, ఆయా భూములకు ధరలు కూడా తక్కువ ఉండటంతో పాటు భూసేకరణకు రైతులు కూడా సహకరిస్తారని తెలియజేశారు. పరిశ్రమలకు థర్మల్ విద్యుత్ వినియోగం కాకుండా సోలార్ పవర్‌ను ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని గ్రామాలను మోడల్ గ్రామాలుగా అభివృద్ధి చేయడానికి ప్రాధాన్యతనిస్తూ తగు ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. ఈ సదంర్భంగా బాలానగర్‌లోని ఐడిపిఎల్ భూముల పరిస్థితిపై సిఎం ఆరా తీశారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్,మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిశోర్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ కృష్ణ భాస్కర్, సిఎంఓ అధికారులు శేషాద్రి, శివధర్‌రెడ్డి, షా-నవాజ్ ఖాసీం తదితరులు హాజరయ్యారు.

# లోక్‌సభకు ముందే ఎన్నికలు!

≫ సంబంధంలేకుండా బి ఫారం పొందిన ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభుత్వ సంక్షేమపథకాల అమలు బాధ్యతను తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు.సంక్షేమ పథకాల అమలు బాధ్యత జిల్లా ఇంచార్జీలదే అన్నారు. ప్రతి జిల్లాకు ఇంచార్జీ మంత్రులను కూడా వేస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమం కూడా వారి ద్వారానే ముందుకు తీసుకెళ్ళుతామని తెలిపారు. ఒకటి రెండు రోజులలో ఈ నియామకాలు జరుగుతాయని ఆయన తెలిపారు. గ్రామసభల్లో లబ్దిదారుల ఎంపిక జరుగాలి అని ఆయన స్పష్టం చేశారు. ఈనెల 28 నుంచిదరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. నాగపూర్ కాంగ్రెస్ సమావేశానికి టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఇంచార్జీగావుంటారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై అసెంబ్లీలో ఆర్థిక మంత్రిభట్టీ విక్రమార్క నివేదిస్తారని బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణా రాహిత్యాన్ని ప్రజలకు అసెంబ్లీలోనే వివరిస్తామని తెలిపారు.

# ఎంపీల సస్పెన్షన్

≫ సస్పెన్షన్‌లో ఉన్నారు. మొత్తంగా 46 మంది ఎంపిలపై ఈ సమావేశాల్లో వేటు పడగా, వీరిలో 43 మంది భద్రతా ఉల్లంఘనపై హోంమంత్రి ప్రకటనకు డిమాండ్ చేస్తూ సస్పెండ్ అయ్యారు. కాంగ్రెస్ సభాపక్ష నేత అధిర్ రంజన్‌చౌధరి సహా 33 మందిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. వీరిలో 30 మందిని ఈ శీతాకాల సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేయగా.. మరోముగ్గురి సస్పెన్షన్ అంశం పెండింగ్‌లో ఉన్నట్లు అధికారిక వర్గాల సమాచారం. ఎంపిలు కె జయకుమార్, విజయ్ వసంత్, అబ్దుల్ ఖలీఖ్ స్పీకర్ పోడియంను ఎక్కి నినాదాలు చేశారు. వీరి సస్పెన్షన్‌కు సంబంధించి ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు.

మరోవైపు శీతాకాల సమావేశాలు ముగిసే వరకు సస్పెన్షన్‌కు గురైన వారిలో కాంగ్రెస్ సభాపక్ష నేత అధిర్ రంజన్ చౌధరి, ఆ పార్టీ ఎంపి గౌరవ్ గొగొయ్, డిఎంకె ఎంపిలు ఎ. రాజా, టిఆర్ బాలు, దయానిధి మారన్, టిఎంసి ఎంపిలు సౌగత్‌రాయ్, కల్యాణ్‌బెనర్జీ, కకోలి ఘోష్, శతాబ్ది రాయ్ తదితరులు ఉన్నారు. సభాపతతి ఆదేశాలు ధిక్కరించిన సభ్యుల సస్పెన్షన్‌కు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మూజువాణి ఓటుతో లోక్‌సభ ఆమోదించింది. తర్వాత స్పీకర్ ఓంబిర్లా తన నిర్ణయాన్ని ప్రకటించారు.

కాగా,లోక్‌సభలో ఇప్పటికే 13 మంది విపక్ష ఎంపిలపై సస్పెన్షన్ వేటు పడిన విషయం విదితమే. గత గురువారం వారిపై వేటు వేశారు. దీంతో ఈ సమావేశాల్లో ఇప్పటివరకు మొత్తం 46 మందిని లోక్‌సభ నుంచి సస్పెండన చేసినట్టయింది. మరోవైపు, రాజ్యసభలో టిఎంసి ఎంపి డెరెక్ ఒ్‌బ్రియెన్‌పై ఈ శీతాకాల సమావేశాలు ముగిసేవరకు సస్పెన్షన్ అమలులో ఉంది.

**లోక్‌సభ రేపటికి వాయిదా..**

భద్రతా వైఫల్యంపై ఉభయ సభల్లో ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై కేంద్రం సభలోప్రకటన చేయాలని విపక్షాలు పట్టుబట్టాయి. దీంతో లోక్‌సభ రేపటికి వాయిదా పడింది. ఇదిలా ఉండగా రాజ్యసభలో నుంచి 46 మంది ఎంపిలను చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ సస్పెండ్ చేశారు. శీతాకాల సమావేశాల వరకు ఈ సస్పెన్షన్ విధించారు. పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యంపై చర్చించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ప్రతిపక్షాలు ఆందోళనలు కొనసాగిస్తుండడంతో సభా కార్యకలాపాలకు అంతరాయం కలుగడంతో స్తంభించిపోతున్నాయి. ఈ క్రమంలో పలుసార్లు ఇవాళ సభను ఛైర్మన్ వాయిదా వేశారు. సభ్యులను సర్దిచెప్పినా వినకపోవడంతో సభ నుంచి సస్పెండ్ చేశారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:18/12/23

DAY - SINGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 863577
2nd Prize Rs.7000/- 86875
3rd Prize Rs.3500/-
03990 05897 11006 22105 25677
42840 45659 46276 94705 97756
4th Prize Rs.200/-
0101 1218 1705 4952 7299 7570 7593
8436 9051 9282
5th Prize Rs.100/-
0334 0585 0731 2170 3145 3809 4013
4446 5518 5754
6th Prize Rs.50/-
0242 1518 3097 4539 5577 7050 8985
0406 1688 3326 4551 5778 7117 9031
0644 1754 3592 4562 5819 7192 9126
0673 1772 3606 4721 6103 7503 9217
0766 1996 3699 4782 6126 7728 9469
0860 2010 3845 4818 6189 7814 9586
1242 2032 3958 4833 6210 7840 9608
1257 2039 3980 4936 6381 7860 9634
1267 2148 4002 4940 6710 7975 9689
1347 2151 4084 5044 6819 8092 9722
1390 2207 4133 5054 6846 8115
1400 2374 4326 5102 6855 8264
1476 2578 4367 5179 6872 8374
1477 2690 4477 5258 6894 8521
1504 2799 4537 5540 7020 8601

DAY - KUIL SERIES Dr No:218
1st Prize Rs.100000/- 723625
2nd Prize Rs.7000/- 51058
3rd Prize Rs.3500/-
03111 13751 14116 20185 25962
30281 49616 52205 83261 97505
4th Prize Rs.200/-
0712 1227 1450 3620 4078 4638 5388
5609 5627 9960
5th Prize Rs.100/-
1266 2970 3464 3605 4270 5010 7076
8559 9233 9453
6th Prize Rs.50/-
0067 1436 3669 4975 6711 8258 9143
0134 1702 3712 5619 6862 8372 9225
0202 2165 3808 5834 6872 8497 9429
0251 2349 3929 5898 7051 8512 9441
0566 2656 3987 6035 7104 8562 9467
0671 2707 3998 6122 7158 8640 9472
0689 2942 4104 6187 7499 8641 9597
0720 3096 4130 6220 7535 8644 9746
0760 3239 4230 6223 7561 8796 9976
0829 3272 4272 6241 7594 8804 9977
1152 3302 4357 6345 7596 8838
1159 3329 4378 6394 7941 8869
1236 3455 4696 6466 7998 8894
1302 3482 4789 6585 8177 9023
1341 3524 4843 6695 8229 9069

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:18/12/23

DAY - ROSA SERIES Dr No:218
1st Prize Rs.100000/- 136214
2nd Prize Rs.7000/- 26290
3rd Prize Rs.3500/-
40205 43797 55112 63994 66736
69252 75568 81277 88748 96579
4th Prize Rs.200/-
0474 1164 2792 3887 4400 4787 4914
6147 6521 9349
5th Prize Rs.100/-
1489 1490 2007 2381 3630 4879 7452
7592 8195 9706
6th Prize Rs.50/-
0049 1622 2583 3974 5386 6813 8797
0192 1738 2609 4090 5493 7349 8805
0264 1809 2872 4104 5587 7376 8862
0569 1887 3052 4134 5608 7482 9260
0868 1922 3070 4229 5655 7518 9311
1090 1928 3083 4356 5805 7540 9488
1129 1943 3162 4495 5819 7649 9591
1132 2070 3177 4587 6075 7803 9653
1196 2238 3226 4683 6220 7976 9835
1199 2337 3249 4694 6318 7994 9852
1280 2391 3425 4718 6327 8138
1496 2423 3554 4888 6680 8269
1548 2432 3642 4997 6689 8365
1593 2457 3854 5134 6700 8403
1603 2575 3918 5164 6800 8773

DAY - DEAR SERIES Dr No:218
1st Prize Rs.100000/- 247441
2nd Prize Rs.7000/- 42333
3rd Prize Rs.3500/-
02937 14815 14924 20916 33017
44211 50247 60451 85344 90747
4th Prize Rs.200/-
1605 2574 4063 4552 5255 5799 6408
8423 9543 9680
5th Prize Rs.100/-
0828 4480 4976 5496 6477 6831 7737
8119 8264 9327
6th Prize Rs.50/-
0042 1540 3231 5467 6784 7706 8637
0098 1545 3304 5500 6829 7741 8801
0131 1554 3391 5577 6877 7775 8864
0250 1625 3420 5986 6895 7806 8992
0276 1643 3424 6162 6903 7859 9064
0417 1894 3460 6228 6928 7889 9334
0564 2002 3630 6241 6939 8095 9346
0713 2109 3731 6342 7089 8117 9480
0810 2288 3937 6427 7182 8120 9559
0854 2436 4260 6488 7256 8131 9733
1136 2907 4460 6535 7302 8255
1161 2932 4583 6543 7513 8366
1266 3083 4956 6550 7523 8463
1397 3137 5429 6593 7538 8477
1528 3183 5454 6715 7676 8485

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:18/12/23

DAY - THANGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 316118
2nd Prize Rs.7000/- 14030
3rd Prize Rs.3500/-
08210 15726 23001 25337 32914
37126 52170 60575 90989 90997
4th Prize Rs.200/-
2069 2395 2584 5007 5107 5206 5494
6642 8475 9865
5th Prize Rs.100/-
1419 4588 5871 6009 6544 7819 8070
8241 8905 9973
6th Prize Rs.50/-
0172 2063 3602 4647 6267 7680 8784
0295 2175 3631 4750 6329 7760 8798
0437 2203 3755 5235 6359 7815 9044
0472 2366 3988 5458 6409 7942 9133
0494 2694 4041 5551 6451 7981 9374
0649 2730 4076 5658 6620 8128 9488
0701 2859 4156 5772 6641 8148 9607
0793 3006 4230 5866 6708 8171 9642
0980 3037 4299 5915 6749 8176 9813
1007 3066 4342 5996 7164 8181 9832
1442 3201 4400 6038 7243 8194
1627 3245 4448 6067 7315 8390
1819 3300 4504 6139 7376 8465
1869 3437 4523 6162 7497 8764
1884 3595 4578 6173 7586 8767

DAY - VAIRAM SERIES Dr No:77
1st Prize Rs.50000/- 952312
2nd Prize Rs.7000/- 61294
3rd Prize Rs.3500/-
03280 08095 19566 20083 45246
51078 58883 83553 86774 88340
4th Prize Rs.200/-
0458 1916 3186 6085 6615 6904 7260
7420 7616 8563
5th Prize Rs.100/-
1906 2830 4088 5208 5607 5980 6589
7518 7772 9119
6th Prize Rs.50/-
0014 1252 2448 3871 5317 6945 8911
0025 1321 2505 4098 5332 7107 9108
0040 1331 2530 4106 5678 7135 9228
0058 1533 2597 4155 5688 7198 9315
0103 1588 2633 4222 5929 7267 9470
0106 1730 2738 4289 5977 7402 9585
0141 1868 2899 4469 6139 7527 9683
0168 1884 2970 4538 6163 7671 9822
0236 1988 3065 4629 6195 7907 9839
0844 2090 3449 4833 6198 8102 9890
0898 2112 3549 4879 6676 8211
0927 2199 3562 4947 6763 8529
1045 2204 3690 4964 6769 8668
1088 2346 3781 5080 6869 8779
1211 2404 3789 5223 6898 8792

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:18/12/23

DAY - NALLANERAM SERIES Dr No:218
1st Prize Rs.50000/- 482349
2nd Prize Rs.7000/- 02802
3rd Prize Rs.3500/-
02012 03465 11270 16201 24631
35393 65304 75681 76608 85255
4th Prize Rs.200/-
0585 2381 5268 5359 5882 7772 8431
8706 9825 9913
5th Prize Rs.100/-
1272 1334 1625 2387 3446 3853 5504
6753 9351 9616
6th Prize Rs.50/-
0014 1641 3622 4992 6083 7153 8841
0042 1788 3689 5033 6491 7242 8872
0092 1996 3714 5238 6500 7280 9051
0203 2041 3906 5432 6620 7368 9068
0283 2307 3998 5500 6652 7508 9237
0323 2764 4035 5512 6686 7579 9270
0558 2803 4079 5596 6747 7729 9425
0696 2862 4097 5598 6837 7827 9764
0839 2940 4145 5712 6855 8103 9945
0906 3002 4224 5723 6934 8110 9989
0963 3065 4558 5730 6986 8428
1068 3124 4611 5785 7041 8432
1078 3314 4801 5788 7062 8690
1230 3460 4872 5796 7071 8701
1322 3468 4920 6075 7123 8801

DAY - MANI SERIES Dr No:77
1st Prize Rs.50000/- 396349
2nd Prize Rs.7000/- 03603
3rd Prize Rs.3500/-
08797 17818 24559 25027 41852
42094 53470 71836 78341 89938
4th Prize Rs.200/-
0325 0977 0998 3164 4190 4963 7835
8453 8759 9580
5th Prize Rs.100/-
0877 1994 3717 4436 6238 7203 7217
7421 8439 8505
6th Prize Rs.50/-
0101 2180 3914 5123 6242 8177 9578
0223 2339 3937 5175 6289 8231 9624
0244 2465 4033 5454 6398 8289 9653
0247 2476 4416 5555 6423 8342 9698
0464 2924 4461 5675 6450 8411 9718
0721 2957 4520 5683 6459 8494 9721
0810 3003 4573 5707 6484 8623 9755
0828 3136 4628 5717 6763 8657 9934
0860 3375 4688 5927 6872 8683 9963
0945 3596 4727 5980 6968 8702 9974
1365 3636 4826 6132 7127 8707
1470 3652 4869 6153 7214 8853
1627 3669 4958 6163 7560 9125
1965 3761 4966 6173 7587 9147
2032 3815 4976 6207 8110 9435

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:18/12/23

DAY - KUMARAN SERIES Dr No:218
1st Prize Rs.50000/- 328253
2nd Prize Rs.7000/- 24114
3rd Prize Rs.3500/-
00716 07522 32471 36545 48944
49121 63235 77833 78036 83379
4th Prize Rs.200/-
0561 0994 1017 2264 2292 3554 5019
5443 5728 9438
5th Prize Rs.100/-
0085 0755 2597 2894 2920 5101 5953
6686 8821 9970
6th Prize Rs.50/-
0194 1450 2923 4222 6418 7548 8895
0205 1860 3111 4334 6476 7839 9037
0334 2014 3157 4667 6514 7912 9107
0411 2033 3368 4770 6541 8003 9125
0433 2087 3424 4837 6871 8007 9216
0477 2255 3427 5099 6885 8251 9658
0516 2270 3520 5535 6894 8255 9708
0532 2353 3605 5685 6988 8368 9748
0619 2361 3793 5797 7038 8455 9828
0703 2393 3848 5820 7044 8545 9939
0848 2595 3862 5894 7065 8578
0993 2606 3930 5919 7239 8787
1012 2650 4071 5975 7268 8820
1198 2777 4195 6299 7326 8841
1327 2877 4206 6399 7481 8878

DAY - VISHNU SERIES Dr No:218
1st Prize Rs.50000/- 536387
2nd Prize Rs.7000/- 42813
3rd Prize Rs.3500/-
02350 18572 20361 34790 44257
57310 67957 71362 71707 96647
4th Prize Rs.200/-
0117 2675 3102 4527 4615 5182 6559
6586 6924 7317
5th Prize Rs.100/-
0817 1791 2235 2310 2744 3094 6427
7907 8288 9115
6th Prize Rs.50/-
0026 1764 2991 4827 6332 7432 8983
0234 1952 3128 5054 6357 7504 8998
0297 2054 3203 5066 6364 7564 9040
0420 2133 3234 5086 6379 7600 9159
0519 2193 3299 5091 6428 7911 9398
0566 2335 3427 5238 6579 8039 9434
0660 2391 3483 5283 6587 8104 9438
0747 2392 3554 5314 6640 8203 9453
0857 2394 3809 5398 6728 8220 9454
0876 2397 3956 5418 6751 8417 9768
1094 2612 4204 5420 6811 8424
1242 2626 4362 5538 6895 8757
1260 2645 4445 5632 7014 8768
1517 2745 4583 5917 7142 8849
1673 2975 4624 6176 7425 8934

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:18/12/23

DAY - SWARNALAXMI SERIES Dr No:218
1st Prize Rs.50000/- 831745
2nd Prize Rs.7000/- 86594
3rd Prize Rs.3500/-
18273 29948 31617 42345 42743
53427 64116 64815 75772 97344
4th Prize Rs.200/-
0830 1442 2116 2574 3851 4081 7216
7934 9073 9972
5th Prize Rs.100/-
1294 2457 3334 4397 4487 5813 7989
8452 8598 9883
6th Prize Rs.50/-
0030 1346 2750 4820 6742 7938 9129
0130 1382 2756 4903 6822 8031 9141
0174 1445 2947 5122 6838 8043 9241
0277 1506 3124 5219 7091 8227 9461
0322 1548 3653 5284 7114 8301 9500
0344 1595 3654 5653 7234 8443 9516
0436 1824 3671 5815 7291 8467 9653
0451 1937 3724 5873 7420 8494 9768
0481 2058 3750 6145 7532 8498 9828
0574 2134 3986 6153 7550 8516 9992
0992 2190 4179 6291 7602 8522
1012 2332 4231 6306 7623 8684
1056 2340 4415 6537 7714 8797
1092 2531 4524 6632 7735 8931
1261 2534 4579 6646 7783 8954

DAY - LION SERIES Dr No:77
1st Prize Rs.50000/- 685127
2nd Prize Rs.7000/- 63150
3rd Prize Rs.3500/-
17155 17742 28154 39606 41701
52588 63810 74618 85653 96431
4th Prize Rs.200/-
0390 0933 2324 2342 4670 5498 5951
6938 7548 8971
5th Prize Rs.100/-
3316 3963 5883 5934 6440 6751 7818
9367 9501 9859
6th Prize Rs.50/-
0104 1621 3309 5105 6296 7687 9036
0209 1625 3311 5123 6363 7791 9037
0275 1749 3366 5167 6423 7839 9058
0281 1763 3626 5205 6818 7986 9209
0348 1788 3992 5216 6840 8041 9230
0366 1826 4148 5228 6902 8060 9658
0452 2036 4172 5378 6997 8093 9673
0476 2129 4202 5395 7112 8135 9786
0559 2169 4425 5466 7126 8474 9819
0631 2406 4431 5642 7242 8561 9820
1041 2444 4878 5872 7314 8628
1095 2456 4903 5981 7359 8719
1303 2700 4905 6109 7440 8758
1382 2886 4981 6272 7645 8831
1596 3027 5010 6283 7668 8948

# పేలుళ్లకు ఐసిస్ కుట్ర?

≫ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాతో చేతులు కలిపినట్లు ఎన్ఐఎ విచారణలో తేలింది. తమ పై కేంద్రం నిషేధం విధించడంతో పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా తన పేరును పీపుల్స్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాగా మార్చుకోగా ఈ సంస్థతో ఐసిఎస్ చేతులు కలిపి తా జాగా దేశ వ్యాప్తంగా పలుచోట్ల పేలుళ్లకు కుట్ర పన్నింది. కర్నాటకలోని బెళ్లారి కేంద్రంగా జరిగిన ఈ కుట్రను ఎన్ఐఎ భగ్నం చేసింది. ఈ సందర్భంగా సోమవారం నాడు ఎన్ఐఎ అధికారులు బెళ్లారితో పాటు కర్నాటకలోని పలు ప్రాంతాలు, బిహార్, మధ్యప్రదేశ్, ఛతీస్‌ఘడ్, ఒడిషా, మహారాష్ట్రలోని పూణె, ముంబాయి, నాగ్‌పూర్, జార్ఖాండ్‌లోని ఇ ంకొన్ని ప్రాంతాలలో సోదాలు నిర్వహించారు.

మొత్తం 19 చోట్ల ఎన్ఐఎ అధికారులు సోదాలు నిర్వహించారు. బెళ్లారిలో ఐసిస్ తరపున కీలకంగా పనిచేస్తున్న మినాజ్ అకా మహమ్మద్ సులేమాన్ సహా ఎనిమిది మందిని ఈ సందర్భంగా అరెస్టు చేశారు. స్థానిక పోలీసులతో కలిసి ఎన్ఐఎ అధికారులు దాడు లు చేశారు. దాడుల సంద ర్భంగా సల్ఫర్, పొటాషియం నైట్రేట్, గన్‌పౌడర్, పదునైన కత్తులు, ఐఈడి బాంబులు, ఇంకొంత ఆయుధ సామాగ్రిని, భారత మిలటరీ యూ నీఫాంలు పెద్ద ఎత్తున ఎ న్ఐఎ అధికారులు జప్తు చేశారు. బెళ్లారిలో జప్తు చేసిన మందుగుండు సామాగ్రితో వందల సంఖ్యలో బాంబులు తయారు చేయవచ్చని ఎన్ఐఎ అధికారులు చెబుతున్నారు. పట్టుబడ్డ మందుగుండు సామాగ్రిని ఎఫ్ఎస్ఎల్‌కు తరలించారు. ఉగ్రవాదులు తమ మధ్య సమాచార మార్పిడికి ఐఎం యాప్‌లను తొ లిసారిగా వాడారని తేలింది, కుట్ర అమలు విషయాన్ని దీనిద్వారానే వారు మార్పిడి చేసుకున్నారు.

దేశ వ్యాప్తంగా పలుచోట్ల 1993 ముంబాయి తరహాలో వరుస పే లుళ్లకు పాల్పడాలని ఐసిఎస్ ఉగ్రవాదులు, పిఎఫ్ఐ ఉగ్రవాదులు కలిసి వ్యూహాలు రచించినట్లు ఎన్ఐఎ తేల్చింది. కాగా మహారాష్ట్రలో అంతకు ముందు వారం రోజుల క్రితం మహారాష్ట్రలో నిర్వహించిన దాడుల్లో 15 మంది ఐసిస్ ఉగ్రవాదులను ఎన్ఐఎ అధికారులు అరెస్టు చేయగా వీరిని విచారించిన తరువాత వెలుగు చూసిన సమాచారం ఆధారంగా తాజా దాడులు నిర్వ హించారు. పట్టుబడ్డ ఉగ్రవాదులను ఎన్ఐఎ అధికారులు రహస్య ప్రాంతానికి తరలించి విచారించసాగారు.

# మళ్లీ ముసురుతున్న కరోనా!

≫ తెలిపింది. కరోనా వైరస్ కొత్త సబ్ వేరియంట్ జేఎన్1 కేసులు ఇటీవల కేరళలో వెలుగు చూసిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన కేంద్ర ఆరోగ్యశాఖ భారత్ సహా 38 దేశాల్లో ఈ కొత్త వేరియంట్ గుర్తించినట్టు వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన సూచనల మేరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్రాలను హెచ్చరించింది.

అప్రమత్తంగా ఉంటూ, కొత్త కేసులపై నిఘా ఉంచాలని ఆదేశించింది. ఆర్‌టీపీసీఆర్ టెస్టులు ఎక్కువ సంఖ్యలో చేయాలని వేరియంట్ తెలుసుకునేందుకు జీనోమ్ సీక్వెన్స్ టెస్టులు నిర్వహించాలని సూచించింది. వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవాళ్ల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని తాజా అడ్వైజరీలో కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో సంసిద్ధతలను పరీక్షించేందుకు కేంద్ర ఆరోగ్యశాఖ చేపడుతోన్న మాక్ డ్రిల్స్‌లో భాగస్వామ్యం కావాలని సూచించింది.

**అప్రమత్తంగా ఉండాలి: వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా**

పొరుగు రాష్ట్రాల్లో కొవిడ్-19 కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సూచన మేరకు వైద్య శాఖ అప్రమత్తంగా ఉండాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా శబరిమలకు వెళుతున్న భక్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొవిడ్-19ను ఎదుర్కొనేందుకు రాష్ట్ర యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందన్నారు. తగినన్ని వ్యాధినిర్ధారణ పరీక్షలకు కావల్సిన కిట్స్, చికిత్సకు అవసరమైన మందులు, ఆక్సిజన్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పౌరులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. చలికాలం నేపథ్యంలో శ్వాసకోశ సంబంధించిన వ్యాధులు పెరిగే విషయాన్ని గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి రాజనర్సింహ సూచించారు.



సోమవారం వారణాసిలో వికసిత భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమంలో యోగాసనాలను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# మంత్రులకు ఎన్నికల బాధ్యతలు

≫ ఇంచార్జీగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తారు. సికింద్రాబాద్,హైదరాబాద్ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇంచార్జిగా వుంటారు. నాగర్‌కర్నూల్ - జూపల్లి కృష్ణారావు, నల్లగొండ -ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భువనగిరి - కొమటిరెడ్డి వెంకటరెడ్డి, వరంగల్ - కొండా సురేఖ, మహబూబాబాద్, ఖమ్మం - పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఆదిలాబాద్- సీతక్క, పెద్దపల్లి -దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, కరీంనగర్- పొన్నం ప్రభాకర్, నిజామామాద్ -టిజీవన్‌రెడ్డి, జహిరాబాద్ - పి.సుదర్శన్ రెడ్డి,మెదక్- దామోదర రాజనర్సింహా, మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గంకు - తుమ్మల నాగేశ్వరావులు ఇంచార్జీలుగా వుంటారు. ఎలాగైనా తెలంగాణలో 17 నియోజకవర్గాలలో పాగావేసి ఇండియా కూటమిలో కాంగ్రెస్ అతిపెద్ద పార్టీగా అవతరించాలని రేవంత్‌రెడ్డి టిపిసిసి అధ్యక్షుడిగా ఎన్నికల వ్యూహరచన చేస్తున్నారు.

**ఏఐసిసి లోక్‌సభ అబ్జర్వర్లు నియామకం**

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ అబ్జర్వర్ల నియామకం చేసింది. 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు పరిశీలకులను నియమించారు. వరంగల్ -రవీంద్ర దాల్వి, జహిరాబాద్-మేయప్పన్, నాగర్‌కర్నూల్-పివి మోహన్, ఖమ్మం-ఆరీఫ్ నసీంఖాన్, నల్లగొండ -రాజేశేఖర్‌పాటిల్, పెద్దపల్లి- మోహన్‌జోషి, మల్కాజ్‌గిరి - రిజ్వాన్ ఆర్షద్, మెదక్- యూబి వెంకటేశ్, సికింద్రాబాద్- రూబి మనోహరన్, హైదరాబాద్- బాయ్‌గదప్, భువనగిరి -శ్రీనివాస్,మహబూబాబాద్ -శివశంకర్‌రెడ్డి, ఆదిలాబాద్- ప్రకాశ్ రాథోడ్, నిజామాబాద్-అంజలీ నింబాల్కార్, మహబూబ్‌నగర్ -మోహన్‌కుమార్ మంగళం, చేవెళ్ళ -ఎంకెవిష్ణుప్రసాద్,కరీంనగర్-క్రిష్టోఫర్ తిలక్.

# సోనియా తెలంగాణ నుంచి పోటీ చేయాలి

≫ తెచ్చిన తల్లిగా సోనియాగాంధీకి రుణపడి వుంటాం. గతంలో ఇందిరాగాంధీని మెదక్ నుంచి గెలిపించాం అని పిఎసి కీలక నిర్ణయాలు ప్రకటించారు. పిఎసి సమావేశం నిర్ణయాలను మాజీ మంత్రి షబ్బీర్ అలీ గాంధీభవన్‌లో విలేఖరుల సమావేశంలో తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ గెలుపునకు కృషిచేసిన పార్టీ అగ్రనేత సోనియాగాంధీకి ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంక వధేరాకు ఇతర జాతీయ నేతలకు ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేశామని షబ్బీర్ అలి వివరించారు.

మిగితా గ్యారెంటీలపై సిఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటిస్తారని షబ్బీర్ అలి చెప్పారు. నాగపూర్‌లో ఈనెల 28న జరగబోయే కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవానికి రాష్ట్రం నుంచి 50వేల మందిని తరలిస్తామని షబ్బీర్ అలి అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క, నీటిపారుదలపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరిస్తారని ఆయన తెలిపారు. వేల కోట్లు సాగునీటిపై ఖర్చుచేసినా ఎకరాకు నీరు ఇచ్చిందిలేదని షబ్బీర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్‌కార్డులు, ఇళ్ళ విషయంలో త్వరలో గ్రామ సభలు ఏర్పాటు చేస్తామని నిర్ణయించామని షబ్బీర్ చెప్పారు. గ్రామసభల్లోనే సంక్షేమ పథకాల లబ్దిదారులను ఎంపిక చేస్తామని వివరించారు.28 నుంచి గ్రామసభలు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

# నేడు సిఎం ఢిల్లీకి

≫ రేవంత్ కలవనున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం సిఎం ప్రధాని అప్పాయింట్‌మెంట్ కోరినట్లు సమాచారం. అవకాశం లభిస్తే సిఎం రేవంత్ ప్రధాని నరేంద్రమోడీని కలిసి రాష్ట్రానికి రావాల్సిన నిధుల బకాయిలు, పెండింగ్ ప్రాజెక్టులపై వినతి పత్రం ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. సిఎం రేవంత్ మంగళవారం సాయంత్రం తిరిగి ఢిల్లీ నుంచి రానున్నారు. 20న అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయనున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 19-12-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
సప్తమి మ.1.07, పూర్వాభాద్ర
రా.12.02, వ.ఉ.7.24-8.55,
దు.ఉ.8.44-9.28, 2) రా.10.47-11.38
శుభసమయం ఉ.5.30-6.15,మూల కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఉన్నత స్థానంలోని వారికి సలహాదారునిగా రాణించే సూచనలు.వాహన యోగ సూచన.

**వృషభం :** అవాంతరాలను అధిగమించి కార్యవిజయాలను సాధిస్తారు. వస్తువుల కొనుగోలు.

**మిథునం :** మొండిబాకీలను రాబట్టుకోవడానికి చేసే ప్రయత్నాలు కొంత వరకు ఫలిస్తాయి.

**కర్కాటకం :** వ్యాపార విస్తరణా అంశాలు కలిసి వస్తాయి. అభిప్రాయ భేదాలు తొలగిపోతాయి.

**సింహం :** కోపాన్ని ఆవేశాన్ని మీ అదుపులో ఉంచుకొనగలిగితే మంచి ఫలితాలు పొందుతారు.

**కన్య :** ఆర్థిక వ్యవహారాలలో నింపాదిగా వ్యవహరిస్తారు. ఋణాలు చాలావరకు తీరుస్తారు.

**తుల :** ఎగుమతి, దిగుమతి వ్యాపారులకు అనుకూలం. ఉద్యోగ అవకాశాలు లాభసాటిగా ఉంటాయి.

**వృశ్చికం :** సన్నిహితులలో ఒకరికి మీరు ఆర్థిక సహాయాన్ని అందిస్తారు. దైవదర్శనం.

**ధనుస్సు :** ఒకే చట్రంలో జీవితం మూస పోసిన విధంగా సాగుతోందని భావిస్తారు.

**మకరం :** ఆదాయ పరిధిని విస్తృత పరచుకోవడానికి క్రొంగొత్త మార్గాలు లభిస్తాయి.

**కుంభం :** అనాలోచిత నిర్ణయాలు చోటు చేసుకుంటాయి. ఉద్యోగ అవకాశాలు కలిసి వస్తాయి.

**మీనం :** పజాసంబంధాలను మరింతగా విస్తృతపరచుకోవడానికి గాను ఆరాటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# దారుణం

≫ ఒక ఇల్లు వుంది, ఈ ఇంటిపై ఇతని స్నేహితుడు ప్రశాంత్ కన్నేశాడు. ఈ ఇంటిపై రుణం ఇప్పి స్తానని నమ్మించి తన పేరిట ప్రశాంత్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. అయితే ఎంతకు రుణం రాకపోవడంతో ప్రసాద్, ప్రశాంత్‌ను నిలదీయడంతో పాటు తన ఇంటిని తనకు వెంటనే బదిలీ చేయాలని కోరాడు. దీంతో ప్రసాద్‌ను అంతమొందించాలని నిర్ణయించుకుని వారం రోజుల క్రితం పక్కాగా వ్యవహరించాడు. ప్రసాద్‌ను ఒంటరిగా తీసుకువెళ్లి కామారెడ్డి అటవీ ప్రాంతంలో జాతీయ రహదారి పక్కన హత్యచేసి శవాన్ని అక్కడే పడవేశాడు. అనంతరం ప్రసాద్‌ను పోలీసులు అరెస్టు చేశారని అతని భార్యను నమ్మించి ఆమెను కూడా తన వెంట తీసుకువెళ్లి చంపేసి శవాన్ని బాసర వద్ద నదిలో పడవేశాడు. దీని తరువాత ప్రసాద్ సోదరిని, తరువాత ఇద్దరు పిల్లలను ప్రశాంత్ హత్య చేశాడు. చివరగా ప్రసాద్ చెల్లెలును హత్య చేశాడు. కాగా మొదటి మూడు హత్యలను ప్రశాంత్ ఒక్కడే చేయగా ఆ తరువాతి హత్యలను తన స్నేహితులు ముగ్గురితో కలిసి చేశాడు. కాగా నిజామాబాద్ ప్రాంతంలో కొన్ని చోట్ల గుర్తు తెలియని శవాలు పడి వుండడంతో దీనిపై సమాచారం సేకరించిన పోలీసులు దీనిపై ఆరాతీయగా వీరంతా ప్రసాద్‌తో పాటు అతని కుటుంబీకులుగా తేలింది. దీనిపై మరింత ఆరా తీయగా ఈ హత్యలకు ప్రశాంత్ అతని స్నేహితులు కారణమని తేలింది. ఆరు హత్యలకు పాల్పడ్డ నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని సమాచారం. వీరిని విచారిస్తున్నారు.ఈదారుణఘటనపై మంగళవారం మీడియాకు వెల్లడించే వీలుంది.

# విష ప్రయోగం?

≫ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. మీడియాల కథనాల ప్రకారం కరాచీలోని ఓ ఆస్పత్రిలో ఫ్లోర్ మొత్తం ఖాళీ చేసి కేవలం దావూద్ ఒక్కడినే ఉంచి చికిత్స అందిస్తున్నారు. కేవలం వైద్యులు, కుటుంబ సభ్యులు మాత్రమే ఆ అంతస్తుకు అనుమతిస్తున్నారు. అయితే, ఈ వార్తలపై ఎలాంటి అధికార ధ్రువీకరణ లేదు. వీటిపై దావూద్ సమీప బంధువులనుంచి సమాచారం సేకరించేందుకు ముంబయి పోలీసులు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు, పాకిస్థాన్‌లో రాత్రి నుంచే ఇంటర్నెట్ సేవలకు అంతరాయం కలిగినట్లు తెలుస్తోంది. యూట్యూబ్,ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వెబ్‌సైట్‌లు కూడా డౌన్ అయినట్లు సమాచారం. ముఖ్యంగా కరాచీ,లాహోర్, రావల్పిండి వంటి ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయినట్లు పాక్ మీడియా కథనాలు వెల్లడించాయి.

# అసెంబ్లీ సమావేశాల తర్వాతే కేబినెట్ విస్తరణ?

హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి పది రోజులు పూర్తి కావడంతో రెండో విడత మంత్రివర్గ విస్తరణపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ సాగుతోంది. రాష్ట్ర కేబినెట్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు 17 మంది మంత్రులు ఉండాలి. అయితే, కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మాత్రమే మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో మరో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. అసెంబ్లీ సమావేశాల తర్వాత మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉంది. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో అధిష్ఠానంతో సీఎం రేవంత్ చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. మంత్రి పదవుల కోసం పోటీ పడుతున్న వారి జాబితా పెద్దగానే ఉన్నప్పటికీ సామాజిక వర్గాలు, సీనియార్టీ, ఏళ్ల తరబడి పార్టీని నమ్ముకుని వారికి మంత్రి పదవులు దక్కే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీలో రాజకీయ అనుభవం ఉన్న ఎంతో మంది సీనియర్లు ఉన్నప్పటికీ విజయం సాధించలేక పోయారు. అయినప్పటికీ పార్టీపై విధేయత ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని మంత్రి పదవులు ఇవ్వాలన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, ఎస్టీ సామాజికవర్గంలో ఒకరికి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలన్న డిమాండ్ వ్యక్తమవుతోంది. ఇందులో భాగంగా ఆదివాసీల్లో కోయ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పొడెం వీరయ్య పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆదివాసీ ప్రజా ప్రతినిధిగా గత మూడు దశాబ్దాలకు పైగా పార్టీకి సేవ చేస్తూ అధిష్ఠానానికి విధేయుడిగా ఉన్న పొడెంను రేవంత్ కేబినెట్‌లోకి తీసుకుంటున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయలు ప్రలోభపెట్టి పార్టీలో చేర్చుకోవడానికి ప్రయత్నం చినప్పటికీ కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని ఉన్న కారణంగా అధిష్ఠానం మంత్రిగా అవకాశం కల్పించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## అభిమానం పేరుతో పిచ్చిచేష్టలు సరికాదు

### ఆర్టీసీ ఎండి సజ్జనార్

### బస్సుల ధ్వంసం ఘటనలో కేసు నమోదు

హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త : అభిమానం పేరుతో చేసే పిచ్చిచేష్టలు సమాజానికి శ్రేయస్కరం కాదని టిఎస్ఆర్టీసి ఎండి విసి సజ్జనార్ అన్నారు. ప్రజలను సురక్షితంగా, క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చే ఆర్టీసి బస్సులపై దాడి చేయడమంటే సమాజంపై దాడిచేసినట్లేనని పేర్కొన్నారు. బిగ్‌బాస్ ఫినాలే పూర్తి అయిన తరువాత విజేతగా నిలిచిన పల్లవి ప్రశాంత్, రన్నరప్ అమర్ అభిమానుల మధ్య గొడవ జరిగింది. ఈ గొడవలో ఆర్టీసీ బస్సుల అద్దాలను ఫ్యాన్స్ ధ్వంసం చేశారు. తాజాగా ఈ ఘటనపై సజ్జనార్ స్పందించారు. అభిమానం పేరుతో ఫ్యాన్స్ చేసే గొడవలను టిఎస్ఆర్టీసి యాజమాన్యం ఏమాత్రం ఉపేక్షించదని స్పష్టం చేశారు. ఆర్టీసి బస్సులు ప్రజల ఆస్తి అని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్పష్టం చేశారు. కాగా, ఫ్యాన్స్ దాడి ఘటనలో ఆరు ఆర్టీసి బస్సులు ధ్వంసం అయ్యాయి. ఈ ఘటనపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఆర్టీసి అధికారులు ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఆరు బస్సులు, ఒక పోలీసు వాహనం, రెండు ప్రైవేట్ వాహనాలను అభిమానులు ధ్వంసం చేశారని, సిసిటివి, వీడియో ఆధారాలతో పోలీసులు నిందితులని గుర్తించినట్లు సమాచారం.

## బిగ్‌బాస్ అభిమానుల దాడిలో ఆరు ఆర్టీసి బస్సులు ధ్వంసం

### రెండు పోలీస్ వాహనాలపై కూడా దాడి

### కంటెస్టెంట్ల కార్లు ధ్వంసం.. పలు సెక్షన్ల కింద కేసులు నమోదు




హైదరాబాద్ (ఫిల్మ్ నగర్), డిసెంబరు 18, ప్రభాతవార్త: శనివారం రాత్రి బిగ్ బాస్ ఫైనల్ ముగిసిన అనంతరం హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్ వెలుపల జనం అత్యుత్సాహం చూపించారు. స్టూడియో నుంచి బయటికొస్తున్న కార్లపై దాడికి తెగబడ్డారు. ఆదివారం ఫైనల్స్ జరిగిన విషయం తెలిసిందే. ఈ ఫైనల్ నేపథ్యంలో బిగ్‌బాస్ 7 షూటింగ్ జరుగుతున్న అన్నపూర్ణ స్టూడియోకు అమర్, ప్రశాంత్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అయితే పల్లవి ప్రశాంత్ బిగ్‌బాస్ సీజన్ 7 విజేత అని ప్రకటించగానే ప్రశాంత్ అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఈ సంబరాలలో విజేత రన్నర్ అఫ్ ఇరువురి అభిమానుల మధ్య అత్యుత్సాహం తో మొదలైన వాగ్వాదం పరస్పరదాడులకు దారితీసింది. ఒకరినొకరు తోసుకుంటూ పిడిగుద్దులు గుద్దుకున్నారు. తొలత రన్నరప్ అమర్‌దీప్ కారు అద్దాలను ధ్వంసం చేశారు. కాసేపటికి బయటికొచ్చిన ఈ సీజన్ కంటెస్టెంట్ అశ్విని శ్రీ, గీతు, సీజన్ కంటెస్టెంట్ గీతూరాయల్ వాహనాలపై దాడి చేశారు. స్టూడియో ముందు నుంచి అటుగా వెళుతున్న ఆరు ఆర్టీసి బస్సులపై దాడికి తెగించారు. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను చెదరగొట్టారు. ఈ ఘటనపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో టిఎస్ఆర్టీసి అధికారులు ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చట్టప్రకారం చర్య తీసుకోవాలని కోరారు. ఇక ఈ దాడులను సుమోటుగా స్వీకరించి జూబ్లీహిల్స్ పోలీసులు పల్లవి ప్రశాంత్‌తో పాటు అతని అభిమానులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పోలీసులు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో బూత్ కమిటీలు, మండల కమిటీల ఏర్పాటు

### రాష్ట్రంలో పర్యటించనున్న నడ్డా, అమిత్ షా

### బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సునీల్ బన్సాల్

హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పాత, కొత్త నేల కలయికతో బూత్ కమిటీలు, మండల కమిటీలను ఏర్పాటు పూర్తిచేసే పని విభజన చేయాలని బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సునీల్ బన్సాల్ ఆదేశించారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సునీల్ బన్సాల్ ముఖ్యఅతిథి హాజరై పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన అంశాలపై కార్యకర్తలను దిశానిర్దేశం చేశారు. ఈనెలాఖరులో పార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డాగానీ, కేంద్రహోంమంత్రి అమిత్ షాగానీ పర్యటనకు రానున్నట్లు తెలిపారు. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి పార్టీ సమాయత్తంపై హైదరా బాద్‌లోనే చర్చించనున్నామన్నారు. అత్యధిక ఎంపి స్థానాల్లో గెలుపొందడమే లక్ష్యంగా, పార్టీ శ్రేణులకు జాతీయ నాయకత్వం దిశానిర్దేశం చేయనుంది.

## ప్రిన్సిపల్ సెక్రటరీగా పదోన్నతి పొందిన శ్రీదేవసేన

### పదోన్నతితో పాఠశాల విద్యలో కమిషనర్‌గా కొనసాగింపు

హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్య డైరెక్టర్‌గా కొనసాగుతున్న 2008 బ్యాచ్‌కి చెందిన ఐఏఎస్ అధికారిణి శ్రీదేవసేనకి పదోన్నతి లభించింది. ఐఏఎస్‌గా 15 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న నేపథ్యంలో లెవల్ 14 పే మ్యాట్రిక్స్‌గా పదోన్నతి పొందారు. దీంతో ఇప్పటి వరకు పాఠశాల విద్య డైరెక్టర్‌గా కొనసాగిన శ్రీదేవసేన ఇకపై పదోన్నతి పొందిన అనంతరం పాఠశాల విద్య కమిషనర్‌గా కొనసాగనున్నారు. శ్రీదేవసేనకి పదోన్నతి పొందిన అనంతరం బదిలీ కాకుండా ప్రస్తుతం కొనసాగుతున్న పోస్టులోనే పాఠశాల విద్య డైరెక్టర్ నుంచి పాఠశాల విద్య కమిషనర్‌గా కొనసాగుతారని సోమవారం ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులో పేర్కొంది.

# కచ్చితమైన లెక్కలు ఇవ్వండి

### అధికారులు జవాబుదారీగా ఉండాలి

### ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి

### పాలేరు నియోజకవర్గ సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి



ఖమ్మం,డిసెంబరు 18, ప్రభాతవార్త: అధికారులు ప్రజలకు జవాబు దారిగా ఉండాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజలు ఆశించిన ఆశయాల మేరకు, వారి నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయబోమని అన్నారు. ప్రతీ అంశంలో రాష్ట్ర వ్యాప్తంగా శ్వేత పత్రం విడుదల చేస్తామన్నారు. అధికారులు తమ తమ శాఖలకు సంబంధించి ఖచ్చితమైన లెక్కలు ఇవ్వాలన్నారు. సమీక్షలో పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, రోడ్లు భవనాలు, డబుల్‌బెడ్ ఇళ్ల, వైద్యం, రిజిస్ట్రేషన్, ఎక్సైజ్ శాఖల పనులపై సమీక్ష చేశారు. మిషన్ భగీరథ ద్వారా క్షేత్ర స్థాయిలో ఎంత మంది ప్రజలు, ఎన్ని గృహాలకు తాగునీటి సరఫరా చేస్తున్నది నివేదిక సమ ర్పించాలన్నారు. విద్యుత్ ఎన్ని గంటలు ఇస్తున్నది తెలపాలన్నారు. జిల్లాయ ఇంజనీరింగ్ కళాశాలకు స్థల కేటాయింపు, ఫ్యాకల్టీ, పూర్తి స్థాయిలో కళాశాల నడిపేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో పంచాయతీరాజ్‌కు సంబంధించి 2 సబ్ డివిజన్లు ఉన్నట్లు, 143 గ్రామ పంచాయతీలు ఉండగా, 95 గ్రామ పంచాయతీలకు స్వంత భవనాలు ఉండగా, 43 భవనాలు జిజిఎస్ కింద మంజూరయి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మిగిలిన 5 గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణానికి జిజిఎస్ కింద ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. సీతారామ ప్రాజెక్టు కింద 2 ప్యాకేజీల పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. అవసరం లేని చోట భూసేకరణలు చేసిన దగ్గర అవసరాలకు పనికివచ్చే భూములను చుట్టుపక్కల గ్రామాల నిరుపేదలకు పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా నియోజకవర్గ పరిధిలో 5 కాలనీల్లో 97 గృహ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నట్లు, 2 కాలనీల్లో సంక్రాంతి లోగా పూర్తయే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికి కేటాయించిన డబుల్ బెడ్ రూం ఇండ్లు, గ్రామ సభ ద్వారా, లాటరీ ద్వారా, ఏ ప్రాతిపదికన కేటాయించింది నివేదిక సమర్పించాలన్నారు. తహశీల్దార్లు ఇప్పటికి జారీచేసిన పొజిషన్ సర్టిఫికెట్లు, పాస్ బుక్‌లు పునఃపరిశీలించి తప్పులు జరిగితే సరిదిద్దాలన్నారు. అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. వైద్యానికి సంబంధించి పాలేరు నియోజకవర్గంలో ఎన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఎంతమంది సిబ్బంది ఉన్నది, ఎంత మంది ఖాళీలు ఉన్నవి నివేదిక ఇవ్వాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రామాల్లో బెల్ట్ షాపులు లేకుండా చూడాలన్నారు. ఆర్థిక వ్యవస్థను అతిక్రొత్తగా రోజుల్లో గాడిలోకి తెస్తామని, వేతనాలు 1-5వ తేదీలోగా ఇచ్చేలా చర్యలు చేపడతామని అన్నారు. ప్రాథమ్యం 50 శాతానికిపైగా పూర్తయినవి ఉన్న పనులను పూర్తి చేయాలని, మంజూరయిన పనులు పునః సమీక్షించి, ప్రాధాన్యత ప్రకారంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

## సింగరేణి ఎన్నికలపై కౌంటర్ దాఖలు చేయండి

### ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు

### విచారణ 21కి వాయిదా

హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలను వాయిదా కోరుతూ కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 21 కి వాయిదా వేసింది. ఈ నెల 27 న ఎన్నికలు జరపాలని నోటిఫికేషన్ జారీ అయిన విషయం తెలిసిందే. కొత్త ప్రభుత్వం ఏర్పడినందున పోలింగ్ సిబ్బంది, కేంద్రాల ఏర్పాటుకు కొంత సమయం అవసరమని, అందుకే ఎన్నికలు మార్చి నెలలో నిర్వహించేందుకు అనుమతించాలని అభ్యర్థిస్తూ తెలంగాణ ఇంధన శాఖ కార్యదర్శి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా గతంలో జరిగిన విచారణ సందర్భంగా శాసనసభ ఎన్నికలతో సంబంధం లేకుండా ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయాన్ని కోర్టు ప్రస్తావించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తదుపరి విచారణను కోర్టు వాయిదా వేసింది.



వాస్తవంగా 2017లోనే గుర్తింపు సంఘం ఎన్నికలు జరగాల్సి ఉంది. పలు కారణాలతో వాయిదా వస్తున్నాయి. అక్టోబర్‌లోనే ఎన్నికలు జరగాల్సి ఉండగా శాసనసభ ఎన్నికలు ఉన్నందున ఈ నెల 27కి వాయిదా పడ్డాయి. ఈసారి ఎన్నికలు వాయిదా వేయాలని కోరుతూ సర్కారే కోర్టును ఆశ్రయించింది. కాగా, ఇప్పటికే ఎన్నికల ప్రచారాన్ని కార్మిక సంఘాలు హోరెత్తిస్తున్నాయి. కోర్టు తీర్పు ఎలా ఉంటుందో.... ఈ నెల 27న ఎన్నికలు జరపాలని ఆదేశిస్తుందా? లేదా అనే విషయం సింగరేణి పరిధిలో ఉత్కంఠను రేకెత్తిస్తోంది.

## పదిరోజుల్లో మరో రెండు గ్యారెంటీ పథకాల అమలు

### మంత్రి శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం ఏర్పడిన తరువాత వందరోజుల్లో అమలు చేస్తామని చెప్పి కేవలం వారం రోజుల్లోనే రెండు గ్యారెంటీ పథకాలు అమలు చేశామని మరో పది రోజుల్లో మరో రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా మంథనిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ చేతుల మీదుగా ఆరుగ్యారెంటీ హామీలను ప్రజలకు విడుదల చేయటం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలుపుకుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

## పడిపోయిన పత్తి ధరలు

### గత యేడాది కంటే సగానికి తగ్గిన రేటు

హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త: పత్తి ధరలు పాతాళానికి పడిపోయాయి. గత సీజనులో పలికిన రేటు చూసి ఈ సారి గట్టెక్కుదామనుకుని పత్తి సాగు చేసిన రైతులకు ప్రస్తుతం కష్టం, నష్టాలు తప్పడం లేదు. ఇప్పటికే వర్షాభావం, తెగుళ్లు, తుపాను వంటి సమస్యలతో గణనీయంగా దిగుబడులు తగ్గిపోయింది. సాధారణంగా వాతావరణం అనుకూలిస్తే ఎర నేలల్లో 10 నుండి 12 క్వింటాళ్లు, నల్లరేగడి భూముల్లో 15 నుండి 20 క్వింటాళ్ల వరకూ పత్తి దిగుబడి వచ్చేది. అయితే ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ పరిస్థితులు అనుకూలించక పోవడంతోఎర్రనేలల్లో 5 క్వింటాళ్లు, నల్లరేగడి భూముల్లో 7 క్వింటాళ్లకు మించి పత్తి దిగుబడి రావడం లేదు. దీంతో మినిలిన పత్తికి కూడా ధరలు రాకపోవడంతో రైతాంగం కన్నీటి పర్యంతమవుతోంది. గత ఏడాది 10 నుండి 12 వేల రూపాయలు పలికిన ధర ఈ సారి 6,500 రూపాయలు పలకడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంట కొనుగోళ్లకు సవాలక్ష నిబంధనలు విధించడంతో కాటన్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల పట్ల పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఇక ప్రైవేటు వ్యాపారులయితే ఇష్టారాజ్యంగా కొనుగోలు చేస్తున్నారు. దీంతో మార్కెట్లో పత్తి రేట్ల పరిస్థితి ఇలా ఉంటే ఆయనా రైతాంగ ఇక్కడ అమ్మాలో రైతులకు దిక్కుతోచడం లేదు.

## నల్లగొండలో గూండాయిజం, రౌడీయిజం లేకుండా చేస్తా

### 20 యేళ్లు ఒక లెక్క.. ఇప్పుడు ఒక లెక్క.. అక్రమ ఇసుకదందా, బెల్టుషాపుల ఆట కట్టిస్తా

### గంజాయి రవాణా, వాడకంపై ఉక్కుపాదం : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ అర్బన్, డిసెంబరు 18, ప్రభాతవార్త: రాష్ట్రంలో నియంత పాలన పోయి మళ్లీ ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా సోమవారం నల్లగొండ వచ్చిన సందర్భంగా మర్రిగూడ బైపాస్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు డప్పు చప్పుళ్లు, బాణాసంచాలతో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మర్రిగూడ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెలికాప్టర్ నుంచి ర్యాలీలో ఉన్న మంత్రికి పూల వర్షం కురిపించారు. అక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్జీఆర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గజమాలతో మంత్రికి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య తెలంగాణ రాష్ట్రం వచ్చినందున పేదలందరికి సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టంచేశారు. ప్రతి పేదవాడి గుండెల్లో కన్నీళ్లు రాకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో నల్లగొండలో రౌడీయిజం, భూకబ్జాలు, అక్రమ ఇసుక దందా కొనసాగాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నల్లగొండ నియోజకవర్గంలో ఇక అలాంటి వాటికి చోటు ఉండదని స్పష్టం చేశారు. నల్లగొండ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. రోడ్లన్నింటిని పూర్తిగా బాగుచేయిస్తానని అన్నారు. మూడేళ్లలో ఎస్ఎల్‌బిసి సొరంగం,ఆరు మాసాల్లో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పనులను పూర్తి చేయిస్తానని చెప్పారు. వచ్చే ఆరు మాసాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చూడతానని అన్నారు. డిసెంబర్ 28న కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని మరో రెండు పథకాలను ప్రారంభిస్తామని మంత్రి అన్నారు. ఇప్పుడు ఆరోగ్య శ్రీ కింద రూ.10లక్షల వరకు ఉచితంగా ట్రీట్మెంట్ తీసుకునేలా ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ప్రారంభించిన ఉచిత బస్సు ప్రయాణంతో ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ అబ్బగోని రమేష్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, నల్లగొండ జెడ్పీటీసి వంగూరి లక్ష్మయ్య, ఎంపిపి మనిమద్దెసుమన్, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకూరి రమేష్, తిప్పర్తి జెడ్పీటీసి పాశంరాంరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం అనుప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసి నర్సింగ్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాంపల్లి బాగ్య, సూరెడ్డి సరస్వతి,వివిధ వార్డులకు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎపి, తెలంగాణలో ఒక్కో ఎంపి స్థానానికి పోటీ చేస్తాం

### ఇండియా కూటమిలోని అన్ని పార్టీలను కలుపుకుపోవడం కాంగ్రెస్ బాధ్యత

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ




హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త: రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఒక ఎంపీ స్థానానికి పోటీ చేస్తామని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ స్పష్టం చేశారు. దేశానికి ఇండియా కూటమి ఎంతో అవసరమని... ఆ కూటమిలోని భాగస్వామ్య పక్షాలను కలుపుకుపోవడం కూడా కాంగ్రెస్‌కు అత్యంత ముఖ్యమని సూచించారు. పార్టీ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా, కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డితో కలిసి సోమవారం హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్దూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. సీపీఐతోపాటు అందరిని కలుపుకుని పోవడంతోనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని నారాయణ అన్నారు. ఈ ఎన్నికలను ఏఐసీసీ గుణపాఠంగా తీసుకుని రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో అందరినీ కలుపుకొని వెళ్లాలని కాంగ్రెస్‌కు సూచించారు. కాంగ్రెస్ ఒంటెద్దు పోకడలతోనే రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్,మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఆ పార్టీ ఓడిపోయి, ప్రమాదకరమైన బీజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు. మితిమీరిన అహంకారం, ఎవరినీ కలుపుకోలేదని అందుకే కాంగ్రెస్ ఓటమి పాలయిందన్నారు. వామపక్షాన్ని అణచివేయాలనే కుట్రతోనే సీపీఐకి జాతీయ గుర్తింపును తొలగించారని నారాయణ మండిపడ్డారు. వామపక్ష తీవ్రవాదం పేరుతో సాంకేతిక కారణాలను చూపుతూ సీపీఐని దెబ్బకొట్టారన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కేరళలో నాలుగు, తమిళనాడులో రెండు, పశ్చిమబెంగాల్‌లో మూడు, ఛత్తీస్‌గఢ్‌లో బస్తర్‌తోపాటు ఏపీ, తెలంగాణలో ఒక్కో లోక్‌సభ స్థానంలో పోటీ చేయనున్నట్లు నారాయణ ప్రకటించారు. కాంగ్రెస్‌తో ఎన్నికల అవగాహన కుదిరితే సరేనని లేదంటే కలిసొచ్చే వామపక్ష లౌకిక శక్తులతో కలిసి పోటీ చేస్తామని నారాయణ స్పష్టం చేశారు. నిపుణులు, మంచి అనుభవం ఉన్నదనే పేరుతో రిటైర్డ్ అధికారులను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవద్దని నారాయణ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు. బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. దీంతో ఇబ్బందిపడుతున్న ఆటోవాలాలకు నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందించి, వారికి న్యాయం చేయాలని సీఎంని కోరారు.

## హాస్టళ్లలో సౌకర్యాలపై నిపుణుల కమిటీ

### హైకోర్టు చీఫ్‌జస్టిస్ అలోక్‌అరాధే. విచారణ 2 వారాలు వాయిదా

హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త : రాష్ట్రంలోని హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలల్లో వసతులు, విద్యాబోధన ఇతర అంశాలపై అధ్యయనానికి నిపుణుల కమిటీ వేయాలని హైకోర్టు నిర్ణయించింది. తదుపరి విచారణ సందర్భంగా ఈ మేరకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే తెలిపారు. పాఠశాలల్లో వసతులు, బోధనా సిబ్బంది లేమిపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్)ను సిజె నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారించింది. పిటిషనర్ తరఫున న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. నేషనల్ కమిషన్ ఫర్ ది ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ యాక్ట్, 2019ను అమలు చేయడం లేదని, వందలాది పాఠశాలల్లో సౌకర్యాల కరువయ్యాయని, కొన్ని పాఠశాలల్లో విద్యార్థినుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని నివేదించారు. ఇదే పరిస్థితి ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కూడా ఉందని విన్నవించారు.


తెలంగాణ ప్రభుత్వం
మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం :: కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా
'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
టెండర్ నోటీసు నెం. E1/గ్రేడ్ చెక్/15th FCG/W-1/2023-24/001, తేది: 18.12.2023
కల్వకుర్తి మున్సిపాలిటీలో 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్ క్రింద 'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది. అంచనా విలువ : రూ.40.00 లక్షలు. పనులు 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్ ... బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది 16.12.2023 ఉ.11.00గం. బిడ్ దాఖలు చివరి తేది, సమయం: 23.12.2023 సా.4.30గం. ... "www.eprocurement.gov.in" ... సెల్ నెం. 9110540243, 7330690590.
DIPR.No.8746-PP/CL/Advt/1/2023-24 తేది: 18.12.2023 ... కమిషనర్, కల్వకుర్తి మున్సిపాలిటీ.

వార్త

మానవాళికి అద్భుతాలపైన గల అభిలాషయే మూఢనమ్మకాలకు హేతువు.

-డేవిడ్ హ్యూమ్

# మాటలతో ధరలు తగ్గవు!


సన్నాయినొక్కులే కానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల నియంత్రణ విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. అదుపుఆజ్ఞా లేకుండా పెరిగిపోతున్నాయి. ధరలను నియంత్రిస్తాం, నల్లబజారులపై ఉక్కుపాదం మోపుతామంటూ పదేపదే పాలకులు అధికారగణం చెప్తున్నా ఆచరణలో ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదేపరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాట మాత్రం పాతదే అన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆందోళన వ్యక్తంచేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోవడం సర్వసాధారణమైపోతున్నది. ముఖ్యంగా కేంద్ర పెద్దలు ఈ ధరల విషయంలో తీవ్రనిర్లక్ష్యం చేస్తున్నారనే అపవాదు మూటకట్టుకుంటున్నారు. ముఖ్యంగా పండుగ సీజన్‌లో ప్రజల అవసరాలు ముందుగానే పసిగట్టి కృత్రిమకొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలను పెంచుకుంటున్నారు. ఒకరోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్న ధర మరొక పట్టణంలో ఉండడం లేదు. ఈ ధరలు ఇలా కొండెక్కడానికి కారకులు ఎవరు, కారణాలు ఏమిటి? ఎవరికి చెప్పుకోవాలి? చర్యలు ఎవరు తీసుకుంటారు? దిక్కుతోచక సన్న జనంతోపాటు మధ్యతరగతి కుటుంబాలు కూడా కొట్టుమిట్టాడుతున్నాయి. ఉత్పత్తి చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర వస్తుందంటే అదీలేదు. అక్కడ పెట్టుబడులు పెరుగుతున్నాయి. గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అల్లాడిపోతున్నారు. రైతువద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు విపరీతంగా పడిపోతున్నాయి. వారి వద్ద ప్రైవేట్ గోదాముల్లోకి చేరుకోగానే అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇదేదో కొత్తగా వచ్చిందని చెప్పడం లేదు. ఎప్పటి నుంచో జరుగుతున్నది. రానురాను పెరుగుతున్నది. ఈ విషయం పాలకులకు తెలియంది కాదు. కొందరు దళారులు కమిషన్ రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా, నిబంధనలను అతిక్రమించి అటు రైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి గిట్టుబాటు ధర ఇప్పించి అటు రైతులకు, ఇటు వినియోగదారులకు సరైన ధరలకు నిత్యావసర వస్తువులను అందుబాటులో ఉంచడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు రైతులు, వినియోగదారుల భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయి. దళారులను అదుపు చేయలేకపోగా కొన్ని ప్రాంతాల్లో వారితోనే కుమ్మక్కైపోతున్నారు. అనేక సందర్భాల్లో రైతులు ఉద్యమించి ధర్నాలు, నిరసనలు చేశారు. కొన్నిచోట్ల దాడులకు కూడా పాల్పడింది నిజమే కావొచ్చు. కేసులు పెట్టి రైతులను వేధిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలెక్కి ఉపన్యాసించే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేశారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు, ఎందుకు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతులపాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్యపద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతు ప్రతినిధికి బదులుగా నేతల బంధుమిత్రులనో, తమ తోకలు, బాకాలుగా ఉన్న రాజకీయ కార్యకర్తలనో ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు. మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాసంగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజలతోతిరస్కరించబడినవారు, ఎన్నికల్లో పోటీచేసే సత్తాలేనివారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియవారిని సైతం ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు. పాలకులు దయాదాక్షిణ్యాల మీదఎంపికైన పాలకమండళ్ల ఉనికి నామమాత్రంగానే కాదు అవి దళారుల సంక్షేమంగా పనిచేస్తున్నారు. దీంతో రైతు నుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. అవసరం అనుకుంటే ఇతర ప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి స్థానిక రైతులఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. ఇక ఇటీవల కాలంలో రైతుల పేరుతోనే గ్రామాల్లో సరుకులు నిలువ చేసుకొని కృత్రిమ కొరతసృష్టించి ధరలు పెరిగిన తర్వాత మార్కెట్లోకి దించుతున్నారు. పప్పుదినుసులే కాదు మిర్చి లాంటి వాణిజ్యపంటల ధరలన్నీ ఆకాశాన్ని అంటుతున్నాయి. నూనెల పరిస్థితిచెప్పాల్సిన పనిలేదు. యేడాది వ్యవధిలో కందిపప్పు ధర యాభైశాతం పైగా పెరిగితే, బియ్యం ఇరవైఐదుశాతం వరకుపెరిగింది. మొత్తం పది, పన్నెండు రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినట్లు అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి. పెరిగిన ధరలతో ప్రజలు విలవిల్లాడుతున్నా పట్టించుకునే తీరిక అధికారగణానికి లేకపోవడం అనేక సందేహాలకు తావిస్తున్నది. కేంద్రప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్‌ధరలు వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావంచూపుతున్నాయి. పెట్టుబడి అంతకంతకు పెరిగిపోతున్నది. అటు వినియోగదారులు, ఇటుఉత్పత్తిదారులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ధరలు ఇంతగా పెరుగుతున్నా అటు పార్లమెంటులోకానీ, ఇటు శాసనసభలో కానీ గత రెండేళ్లుగా ఎన్నిసార్లు చర్చజరిగింది? నియంత్రించేందుకు పాలకులు తీసుకున్నచర్యలు ఏమిటంటే శూన్యమనే చెప్పొచ్చు. వ్యాపారులు లాభాలకోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. అలాగే కమిషన్‌ల కోసమే దళారుల వ్యవస్థ ఉన్నదనేదికూడా నిజమే. అలావారు వ్యవహరించడాన్ని తప్పుపట్టలేం. కానీ నెలనెలా వేలాది రూపాయలు జీత భత్యాల రూపంలో ప్రజాధనాన్ని భోంచేస్తున్న అధికారులను ఏమనాలి? అధికార యంత్రాంగం నిర్లక్ష్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం, రాజకీయ జోక్యంకారణంగా ఈ పరిస్థితి దాపురిస్తుందన్నదనే విమర్శలను కొట్టివేయలేం. ఒక్క విష యం మాత్రం వాస్తవం. అదుపులేకుండా పెరిగిపోతున్న ఈధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేదవర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు కూడా అల్లాడి పోతున్నారు. పరిమిత ఆదాయం లేని నల్లధనస్వాములను గూర్చిచింతలేదుకానీ రెక్కాడితే కానీ డొక్కాడని, ప్రజలు, నెలసరి పరిమిత ఆదాయం గల జీతగాళ్ల పరిస్థితి అయోమయంగా మారిపోతున్నది.

అతిగా జాగ్రత్త పడడం దౌర్భాగ్యుని లక్షణమైతే, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం అవివేకి లక్షణం.



సెసిల్

బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ఈ రోజు మనం ప్రజల్ని విద్యావంతుల్ని చేయాలి.



జాన్ ఎఫ్.కెనడీ

# ప్రజావాక్కు



## మార్పుకు కొలమానం

దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో ఓటు హక్కు కలిగి ఉన్నవాళ్లలో ఎక్కడోతప్ప 70శాతానికి మించిఓట్లు పోలవడం లేదు. చాలాచోట్ల 50 నుండి 60శాతానికి ఆగిపోతోంది. ఇది ప్రజాస్వామ్య దేశంలో ఓడి గెలుస్తున్నవాళ్లకు గెలిచి ఓడుతున్నవాళ్లకు తేడా లేకుండాపోవడమే. ఇక ఓటు వేసిన 70శాతం మందిలోనే రాజకీయ నాయకులే మాట్లాడుకుంటున్నట్లుగా దొంగ ఓట్ల పోలింగ్ కూడా జరిగితే మరి అసలు ఓట్ల శాతంఎంత? 60శాతానికి మించి ఓటింగ్ లేకపోతే ఎన్నుకున్న నాయకుడు అధికారంలోకి రావాలని ఎంత మంది కోరుకున్నట్లు? అతి కొద్ది మెజార్టీతో ఓడిపోతున్న నాయకునిపై విశ్వాసం లేనట్లేనా? ఉన్న నాయకుల్లో బెటర్ ఆప్షన్‌గా ఎవరినో ఒకరిని ఎన్నుకోవడం తప్పనిసరి చేయాల్సిన పరిస్థితుల్లో నోటా ఆప్షన్ విధానం ప్రజలకు మంచి చెడు బేరీజు వేసుకునే శక్తిని కూడా కోల్పోయేలా చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషనర్లు ఈ విషయం గురించి తప్పనిసరిగా ఆలోచించాలి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## నాణ్యమైన మందులు ఇవ్వండి

గంపెడు ఆశతో పేదలు అనారోగ్యంతో ప్రభుత్వ ఆస్పత్రికిపోతే మరణపు కోరల్లో చిక్కుకుంటున్నారు. నాణ్యమైన మందులు లేకపోవడం, అరకొర సౌకర్యాలు, సమయానికి డాక్టర్లు అందుబాటులో లేకపోవడం దీనికి ప్రధాన కారణం. ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పుకొనే ప్రభుత్వం నాణ్యమైన మందులు సరఫరా చేసి పేదల ప్రాణాలు కాపాడగలరు.

-తూలురు రమణారావు, అక్కరాపల్లి, విజయనగరం జిల్లా

## నిరాశ మిగిల్చిన కాప్ సదస్సు

**ఎప్పటిలాగే** వాతావరణ సదస్సు మళ్లీ నిరాశనే మిగిల్చింది. ఒక్క శిలాజ ఇంధనాలు లాస్ డ్యామేజ్ ఫండ్ గురించి చర్చ జరిగిన అభివృద్ధిచెందిన దేశాలనుండి స్పష్టమైన హామీ రాబట్టడంలో కాప్ విఫలం అయింది. అంతేకాదు లాస్ డ్యామేజ్ ఫండ్‌కి నిధులు పోగేయ్యాలి అనుకున్న లక్ష్యంలో 0.2 శాతం మాత్రమే నెరవేరడం విచారకరం. లక్ష్యాలు గొప్పగా ఉన్నా ఆచరణలో మాత్రమ నెమ్మదిస్తోంది. ఐస్‌ల్యాండ్ దేశాలు ఈకాప్ డ్రాఫ్ట్‌ను మృతశాసనంతో పోల్చాయి అంటేనే పరిస్థితి అర్థమవుతుంది. పైపెచ్చు అభివృద్ధి చెందిన దేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాల్లో బొగ్గు వినియోగం తగ్గించాలని విచిత్ర వాదన చేస్తున్నాయి. ఇది ఎంత మాత్రం సమంజసం కాదు. మరి గ్లోబల్ ఏమిషన్‌లో 60 నుండి 70శాతం ఎమిషన్ అభివృద్ధి చెందిన దేశాల నుండి మాత్రమే లభిస్తుంది.

-భారత అవినాష్, జనగామ

## మానవత్వం పరిమళించాలి

**మానవజాతి** పవిత్రమైనది. ఉత్తమైనది. అంతేకాదు చాలా విలువైనది కూడా. అలాంటి విలువైన మానవత్వాన్ని నేడు మనం విస్మరిస్తున్నాం. మానవతా లక్షణాలనుమరచిపోతున్నాం. మానవుల మధ్య మానవుడే మృగంలా ప్రవర్తిస్తున్నాడు. రాక్షసుడుగా జీవిస్తున్నాడు. అందుకే దేశంలో అలజడులు ఏర్పడుతున్నాయి. పవిత్రమైన హృదయం ప్రశాంతనిచ్చే కోవెల లాంటిది. మనలో మనవత్వాన్ని పంచగలిగినంత ఆత్మీయత, అనురాగం నిండి ఉండాలి. మంచి ఆలోచనలు, నడవడిక కలిగి మంచి పనులూ చేస్తుంటే భగవంతుని అనుగ్రహం తప్పక లభిస్తుంది. శరీర శుభ్రత, దుస్తులశుభ్రత ఉన్నంతమాత్రాన ప్రయోజనం ఉండదు. మన మనసును పవిత్రంగా ఉంచుకోవడం ముఖ్యం. అప్పుడే చుట్టుపక్కల వాళ్లను ప్రేమించగలుగుతాం. సమాజంలో అక్రమం, అధర్మం, అన్యాయాలు నశిస్తే మానవత్వం పరిమళిస్తుంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## ఎందుకింకా ఆలస్యం?

తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికై సాగించి సమరంలో అందెశ్రీ విరచిత జయజయహే తెలంగాణ జననీ జయకేతనం గీతం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరినీ ఉర్రూతలూగించింది. అప్పటి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి మా తెలుగుతల్లికి మల్లె పూదండ గేయానికి బదులుగా ప్రతిరోజూ ప్రార్థనా సమయంలో పాఠశాలల్లో జయజయహే తెలంగాణ గీతం మారుమ్రోగింది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి ఒక శ్వాసగా నిలిచింది. రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల నుండి కూడా ఈ గేయాన్ని ఇంకా రాష్ట్ర గేయంగా ప్రకటించకపోవడం దురదృష్టకరం. కాబట్టి ఈ ప్రభుత్వమైనా వెంటనే ఈ గేయాన్ని రాష్ట్ర గేయంగా ప్రకటించి తెలంగాణ కవులకు సముచిత గౌరవం కల్పించాలి.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామజిలా

## మానిటరింగ్ కమిటీలు

తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆయా జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీలు, వికలాంగుల కమిటీలను ప్రతినెల సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్రస్థాయిలో కూడా మానిటరింగ్ కమిటీలను నియమించాలి. అనుభవజ్ఞులను, సామాజిక కార్యకర్తలను, ఉన్నత విద్యావంతులను, మానిటరింగ్ కమిటీలలో నియమించాలి. కమిటీలను నియమించడమే కాదు. వాటిని అమలు చేసే విధానంలో కూడా మార్పురావాలి. ప్రతి నెల కమిటీలు, సమావేశాలు ఏర్పాటు చేయడం వలన ఉన్న సమస్యలపై చర్చించి వెంటనే పరిష్కరమార్గాలు చూపవచ్చు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బహుజనాభివృద్ధికి మూలం రాజ్యాధికారమే!

*ఈ ప్రపంచంలో ఆత్మగౌరవంతో జీవించడం నేర్చుకోండి. ఏదో ఒకటి చేయాలనే కోరికను మీమనస్సుల్లో ఎల్లవేళలా ఉంచుకోవాలి. పోరాటం చేసేవారే పైకి వస్తారు. ఈ లోకంలో అభివృద్ధిలోనికి రాలేమనే భావాన్ని మీలో కొందరు పెంచి పోషిస్తున్నారు. నిస్సహాయ అనే యుగం నశించిందని గ్రహించండి. కొత్త యుగం మొదలైంది. ఈ దేశం రాజకీయాల్లో, శాసనసభల్లో మీరు పాల్గొనడం ద్వారానే అన్నీ సాధ్యమవుతాయి అని అంబేద్కర్ 1933 లో నిమ్నకులాల ప్రజలను ఉద్దేశించి ఉపన్యాసించారు. రాజకీయాధికారం ద్వారా శాసనసభ స్వాధీనమవుతుంది. శాసనసభ స్వాధీనమైతే, మంచి శాసనాలు వస్తాయి. మంచి శాసనాలు వస్తే బహుజనుల బతుకులు బాగుపడతాయి. కాబట్టి బహుజనాభివృద్ధికి మూలం రాజ్యాధికారమే, కాబట్టి దళిత బహుజనులందరం ఆ దిశగా నడుద్దాం.*



డాక్టర్ కత్తి పద్మారావు

తెలంగాణ సి.ఎం రేవంత్ రెడ్డి అనే ప్రకటన రావడంతో తెలంగాణ కాంగ్రెస్ శ్రేణుల్లో రెడ్డివర్గం 10 సంవత్సరాల తర్వాత వారికి వచ్చిన రాజ్యాధికారం గురించివాళ్లుఉత్సాహపడుతున్నారు. నిజానికి అంతకుముందు చాలా కాలం రెడ్లరాజ్యమే నడిచింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎక్కువ మంది రెడ్లేపరిపాలించారు. సంజీవ్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నెదురమల్లి జనార్ధన రెడ్డి, అంజయ్యరెడ్డి, వై.యస్. రాజశేఖర్ రెడ్డి ఇలా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాన్ని కూడా రెడ్లే పాలించారు. కొంతకాలం కమ్మవారు పాలించారు. ఎన్టీరామారావు, నాదేండ్ల భాస్కరరావు, నారా చంద్రబాబు నాయుడు ఇలా కమ్మవారుకూడా పాలించారు. దామోదర్ సంజీవయ్య కొంతకాలమే పాలించారు. ఇటీవల తెలంగాణలో జరిగిన ఎన్నికల నుండి మనం గుణాత్మకమైన మార్పును ఆశించలేం. సహజంగా రెడ్లు ఢిల్లీకి లోబడే సామంత రాజుల స్వభావం ఉన్నవారు, అందుకు వారు స్వతంత్రమైన పాలన చేస్తారనే నమ్మకం ఎప్పటికీ లేదు. కానీ తెలంగాణ కోసం పోరాడేకాలంలో ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ తెలంగాణ పోరాట సమితితో కలిసి పోరాడింది. అప్పుడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితే పరిపాలనా పాలకునికి దగ్గరగా ఉంటుందని అన్ని జిల్లాలు ముఖ్యమంత్రులు, మంత్రులు తిరగడానికి వీలుగా, సమస్యలను గుర్తించడానికి వీలుగా భౌగోళిక తెలంగాణను కోరారు. అంతేకాకుండా దక్షిణ భారతదేశ గుర్తింపునకు వీలుగా హైదరాబాద్‌ను రెండవ రాజధానిగా చేయాలని అంబేద్కర్ చెప్పిన రాష్ట్రాల విభజనకు చెప్పిన అంశాలుకూడా చర్చలోకి తీసుకువచ్చారు. అంబేద్కర్ ఆ రోజు మైనార్టీల మీద మెజార్టీలు పెత్తనం చేస్తారని చెప్తూ చాలా కీలకమైన విషయాలను చెప్పారు. భారతదేశ విషయంలో సామాజిక నిర్మాణంఅనేదిహిందూ నాగరికత సంస్కృతుల ప్రత్యేక సృష్టి అయిన కులవ్యవస్థపై నిర్మితమై ఉంది. కులవ్యవస్థ స్వభావం గురించి ఎవరికీ వివరించాల్సిన అవసరం లేదు. దానిగురించి అందరికీ బాగాతెలుసు. అందువల్ల భాషాప్రాయుక్త రాష్ట్రాలపై కులవ్యవస్థ ఎటువంటి ప్రభావాన్ని కలుగచేయబోతోంది అనే అంశాన్ని చెప్పేందుకు నేరుగా ప్రయత్నించవచ్చు. అందువల్ల కులవ్యవస్థకు ఉన్న కొన్ని ప్రత్యేక లక్షణాలను గుర్తించి తీరాలి. కులాలు ఎలా పంపిణీ అయ్యాయి అంటే ప్రతి ప్రాంతంలోనూ ఒకప్రధాన కులం కొన్ని ఇతర చిన్న కులాలు ఉన్నాయి. జనాభా రీత్యా ప్రధాన కులంతో పోల్చినప్పుడు చిన్నవి కావడం వల్లనూ, గ్రామంలో ఉన్నభూమిలో ఎక్కువభాగం సొంతం చేసుకున్నటువంటి ప్రధానకులంపై ఆర్థికంగా ఆధారపడి ఉండడం వల్లనూ ఈచిన్నకులాలు ప్రధాన కులానికి లోబడి ఉండేవి. కేవలం అసమానతలే కులవ్యవస్థ ప్రత్యేకత కాదు. క్రమబద్ధంగా శ్రేణీకరింపబడిన అసమానతతో ఇది ప్రభావితమై ఉంది. అన్ని కులాలు ఒక దానికొకటి సమానంగా ఉండవు. అవి ఒకదానిపై మరొకటి ఉంటాయి. అదొక రకమైన ఆరోహణాక్రమపు ద్వేషం, అవరోహణా క్రమపు ఏవగింపు కలిగి ఉన్నాయి. ఒక ప్రత్యేక దేశానికి ఉండేటటువంటి ప్రత్యేకతలూ, అహం, అభిమానం అన్ని కులాలకి ఉన్నాయి. అందువల్ల కులాల సమూహాన్ని మేజర్, మైనర్ జాతులుగా పేర్కొనడం అసమంజసం కాదు. అంబేద్కర్ ఆలోచనల్లో ధనం ఉన్న మైనార్టీ కులాలు పేదలుగా, సమూహాలుగా దేశీయులుగా ఉన్నా మేజర్ కులాల మీదపెత్తనం చేస్తున్నాయని మనకి అర్థం అవుతుంది. త్రివర్ణాల ఆధిపత్యం గురించి డా॥ రామ మనోహర లోహియా ఇలా పేర్కొన్నారు. భారతదేశపు ఉన్నత కులాల వారందరూ కలిసిపోగల లక్షణాన్ని రుజువుచేసే ఒక విచిత్రం ఇటీవల ఈక్లబ్బులో జరిగింది. భారతదేశంలో వర్తక వాణిజ్యవర్గాల వారు ఎక్కువగా కోమటి కులస్థులు. వృత్తిపరంగా ఈవర్గంలో బ్రహ్మణులూ, కాయస్థులూ, బెంగాలీకు చెందిన బడ్డీ కులస్థులు కూడా చేరారు. యూరోపియన్లకు వీరిమధ్య గౌరవస్థానాలు లభిస్తుంటాయి. ఇటీవల ఒక కోమటి కులస్థుల వారు ఈ క్లబ్బు సభ్యత్వం కోసం దరఖాస్తు పెట్టుకున్నాడు. స్వతంత్రం రాకపూర్వం అయితే ఈయన ఈ క్లబ్బు సభ్యత్వం కోసం ఆరాటపడి ఉండేవాడుకాదు. ఆ రోజుల్లో వర్తకవాణిజ్య వర్గం అత్యధికంగా జాతీయ భావాలు కలిగిఉండేది. వృత్తిపరంగా ఈ వర్గంలో చేరినవారు మాత్రమే ఆంగ్లేయులకు అందగా ఉంటూ ఉండేవారు. ఆనష్టాన్నిప్పుడు పూరించుకోవాలని కోమట్లు తంటాలు పడుతున్నారు. ఈ దరఖాస్తుదారుడు తాను తాంతీయా వంశం వాన్ని పేర్కొన్నాడు. క్లబ్బు కమిటీ సభ్యులు బహుశా దానికి అధ్యక్షుడుగా ఉండిన ఆంగ్లేయుడు శ్రీబ్లీజ్ కూడా ఆయన పేరును ఆమోదించలేదు. తాను బిర్లా తాతావంశాలనూ గురించి విని ఉన్నానుగాని, తాంతియా వంశం పేరే వినలేదని కూడా ఆ అధ్యక్షుడు అన్నాడు. ఈ మహాశయుని అన్నగారిని ఇటీవల కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కోశాధ్యక్షునిగా ఎన్నుకున్నారు. కొద్దిపాటి జాతీయ ప్రతిష్ట కలిగి ఉండిన కోమట్లందరూ ఇప్పుడు సంస్కృతిని కొనుగోలు చేసుకోవడానికి బయలుదేరారు. కొంతవరకు డబ్బు సంపాదనలో తలమునకలవడం వల్లనైతేనేమీ కొంతవరకు గాంధీజీ ప్రభావం వల్లనైతేనేమి ఇంతవరకూ దానిని పొందలేకపోయారు. భారతదేశ రాజకీయం, ఆచరణలో మతతత్వం, రాజకీయాలలో వీరపూజ, వ్యక్తి ఆరాధన ఏమాత్ర పనికిరావు. ఈ ధోరణి ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచి, నియంతృత్వానికి దారితీస్తుంది. ఒక మనిషిని దేవునిగా పూజించడం మంచిదికాదు. వ్యక్తి పూజవినాశనానికి తోవ చూపుతుంది. దానిని మొగ్గ దశలోనే తుంచివేయాలి. పవిత్రమైన ఆశయం కోసం సాగించే పోరాటయే గొప్పది. అధికారం కోసమో, ఐశ్వర్యం కోసమో ముందుకు సాగకూడదు. అట్టిది పోరాట చరిత్రనే బలహీనపరుస్తుంది. 26, జనవరి, 1950తేదీన మనంరాజకీయంగా సమానత్వం, సాంఘిక, ఆర్థిక జీవితంలో అసమానత్వం కలిగి ఉన్నాం. పరస్పర విరుద్ధమైన ఈ వ్యత్యాసాలు అత్యంత శ్రీఘ్రంగా తొలగించబడాలి. లేనియెడల అసమానత్వంతో కృంగిపోతున్న వర్గాలు, ఎంతో శ్రమించి నిర్మించుకున్న ఈ రాజకీయ ప్రజాస్వామిక సౌధాన్ని విచ్ఛిన్నం చేయగలవు. స్వరాజ్యం అంటే ఏమిటి? ప్రతి ఒక్కరికీ తిండి, బట్ట, నివాసం ఉండాలి. సమాజంలో ఇవన్నీ అందరికీ లభిస్తున్నాయా? లేనప్పుడు స్వరాజ్యం ఎక్కడుంది? (దళిత బహుజనులకు ఇప్పటికీ నిజమైన స్వాతంత్ర్యం రాలేదు. భారతదేశంలో రాజకీయ ఆధిక్యత అంటే మతపరమైన ఆధిక్యత. హిందూ సాంప్రదాయ పునరుద్ధరణకే ఈ రాజకీయ స్వాతంత్ర్యం పనికివస్తుంది. భారతదేశానికి స్వరాజ్యం ఎంత అవసరమో అస్పృశ్యులకు మతం మార్పిడి అంతే అవసరం. స్వేచ్ఛా పిపాస ఒక్కటే ఈ రెండు ఉద్యమాలలోను అంతర్లీనమై ఉన్న ప్రేరణ. రాజ్యాంగ ఎంత మంచిది అయినప్పటికీ దానిని చేయవలసినవారు చెడ్డవారయితే కచ్చితంగా అది చెడ్డరాజ్యాంగం అయిపోతుంది. రాజ్యాంగం ఎంత చెడ్డదయినా దానిని అమలు చేయవలసిన వారు మంచివారయితే అది మంచి రాజ్యాంగంగా మారవచ్చు. మన పోరాటం ఐశ్వర్యంకోసమో, అధికారం కోసమో కాదు. ఈ పోరాటం స్వేచ్ఛ కోసం. ఇది మానవ వ్యక్తిత్వ పునరుద్ధరణ కోసం జరుగుతున్న పోరాటం. ఆయారాష్ట్రాలలో ఇప్పటికీ దళితులు అగ్రవర్ణాలు రాజ్యాధికారం చేయాలనే నమ్మకంతో ఉన్నారు. అందుకే సొంత పార్టీలలో నిలబడ్డా వారు ఓట్లు వేయడం లేదు. ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ తన ఉద్యోగానికి రాజీనామా చేసి బి.యస్.పిలో చేరినిన్నటి ఎలక్షన్‌లో నిలబడడమే కాక అభ్యర్ధులను నిలబెట్టి తన శిష్యుల చేత రాత్రింబవళ్లు తిరిగి ప్రచారం చేశారు. దళిత ఉద్యోగులు, దళిత విద్యార్థులు నీలివస్త్రాలు ధరించి ఏనుగు గుర్తును ఎంతో అంకిత భావంతో అన్నాహారాలుకూడా మానేసి ఆకలి దప్పులతో తిరిగారు. నిజానికి బి.యస్.పికి వాళ్లు చేసిన శ్రమకి పదిసీట్లయినా రావాలి. ఒకసారి కొత్త ప్రభుత్వానికి భజంత్రీలుగా మారడం సమంజసం కాదు. నిజానికి రాబోయే కాలం తప్పకుండా బహుజనులదే. బహుజన రాజ్యాధికారం వీరికి రావాలంటే వీరు ఇప్పుడు రాజకీయ స్వభావాన్ని అర్థం చేసుకోవాలి. నిజానికి రాజ్యం మార్కెట్ చేతిలో ఉంది. దళిత బహుజల్ని వస్తువులు కొనేవారుగా మార్చేశారు. అందుకే వారు భూమి పంపకాన్ని కాంగ్రెస్ ప్రకటించిన ఈ ఆరు సూత్రాలలో పెట్టలేదు. దళిత, ఆదివాసీలకు స్థిరమైన ఆర్థికవనరుల రూపకల్పన చేయడం ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వ రాజకీయ పాలకులకు ఇష్టం లేదు. భారతదేశంలోని సహజ వనరులు కార్పొరేట్‌కి తాకట్టుపెట్టి రాజకీయ నాయకులు కుబేరులవుతున్నారు. దళిత బహుజనులు మోసగించి రాజకీయ ప్రకటనకు ఎక్కువగా ఖర్చు చేస్తున్నారు. నిజానికి అగ్రవర్ణ అగ్రకుల రాజకీయాధికారం వల్ల దళిత ఆదివాసీలకు ఎక్కువ ఒరిగిదేమీ లేదు. 2028లో వచ్చే ఎన్నికలకంతా డా॥బి.ఆర్.అంబేద్కర్ మార్గంలో ఒక తెలంగాణలోనే కాకుండా భారతదేశ వ్యాప్తంగా దళిత బహుజనులు రాజకీయాధికారానికి వచ్చే విప్లవ అయితే కనిపిస్తుంది. అయితే దీనికి సొంత మీడియా, సొంత పత్రికలు, సొంత మేనిఫెస్టోలు రూపొందించుకోవాలి. మోసపూరితమైన అగ్రకులాల, రాజకీయ నినాదాల మోజు నుంచి బయటపడాలి. అందుకే అంబేద్కర్ ఇలా అన్నారు. ఈ ప్రపంచంలో ఆత్మగౌరవంతో జీవించడం నేర్చుకోండి. ఏదో ఒకటి చేయాలనే కోరికను మీమనస్సుల్లో ఎల్లవేళలా ఉంచుకోవాలి. పోరాటం చేసేవారే పైకి వస్తారు. ఈ లోకంలో అభివృద్ధిలోనికి రాలేమనే భావాన్ని మీలో కొందరు పెంచి పోషిస్తున్నారు. నిస్సహాయ అనే యుగం నశించిందని గ్రహించండి. కొత్త యుగం మొదలైంది. ఈ దేశం రాజకీయాల్లో, శాసనసభల్లో మీరు పాల్గొనడం ద్వారానే అన్నీ సాధ్యమవుతాయి అని అంబేద్కర్ 1933 లో నిమ్నకులాల ప్రజలను ఉద్దేశించి ఉపన్యాసించారు. రాజకీయాధికారం ద్వారా శాసనసభ స్వాధీనమవుతుంది. శాసనసభ స్వాధీన మైతే, మంచి శాసనాలు వస్తాయి. మంచి శాసనాలు వస్తే బహుజనుల బతుకులు బాగుపడతాయి. కాబట్టి బహుజనాభివృద్ధికి మూలం రాజ్యాధికారమే, కాబట్టి దళిత బహుజనులందరం ఆ దిశగా నడుద్దాం. ●

# కొత్త ప్రభుత్వానికి ఎన్నో సవాళ్లు!

కిరణ్ ఫిషర్

తెలంగాణ రాష్ట్రం వచ్చి పదేళ్లు గడిచింది. గతపదేళ్లుగా తెరాసా ప్రభుత్వం అధికారంలో కొనసాగింది. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెరాసా ప్రభుత్వానికి చెక్ పెట్టిన ప్రజలు మరల కొత్త ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. నూతన నాయకత్వంలో అభివృద్ధి కోరుకుంటున్నారు ప్రజలు. అయితే కొత్త ప్రభుత్వం చాలా సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంది. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఆరు గ్యారెంటీలు బాగా కలిసి వచ్చినట్టుంది. అసలు ఉచితాలు ఇవ్వటమే పెద్ద సమస్య అని తెలంగాణ ప్రజలు గ్రహించాలి. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేయాలంటే చాలా పకడ్బందీగా డబ్బులు ఖర్చులు పెట్టాలి. దుబారా తగ్గించాలి. ముఖ్యంగా రైతుబంధు వంటి పథకం వల్ల పెద్ద మొత్తంలో డబ్బు అంతా ఖర్చు అవుతుంది. సన్నచిన్నకారు రైతులు కేవలం పది శాతం ఉంటే మిగత తొంభై శాతం వరకు భూస్వాములు రాజకీయ నాయకుల దగ్గర భూమి కేంద్రీకృతమై ఉంది. కేవలం ఐదు ఎకరాలలోపు కట్ చేసి రైతుబంధు అమలు చేయాలి. అదే విధంగా ఆరు గ్యారెంటీల విషయంలో కూడా ఉచితంగా ఇచ్చేవి చాలా ఉన్నాయి. అందులోపేదవారిని గుర్తించి, వాళ్లకు మాత్రమే అందితే బాగుంటుంది. కౌలుదారు విషయంలో రైతుకు డబ్బులు ఇవ్వడం ఏవిధంగా ఇస్తారో తెలియదు. మన దేశంలో కౌలుదారుల చట్టం అసలు అమలే కాదు. మరీ వాళ్లని ఏవిధంగా ఆదుకుంటారో తెలియదు. ఆరు గ్యారెంటీలా మీద మళ్లీ ఒకసారి పునఃపరిశీలన చేయడం ఎంతైనా అవసరం ఉంది. రాష్ట్రంలో చాలా పెండింగ్ పనులు ఉన్నాయి. అయితే అందులో భాగంగా గత పదేళ్లుగా రేషన్ కార్డుల జారీలేదు. దానివల్ల చాలా కుటుంబాలు బాధలుపడ్డారు. వివిధ రకాల పనులకు రేషన్ తప్పనిసరిగా ఉంటుంది. దాని గురించి కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. అదేవిధంగా చాలా ఏళ్లుగా దక్షిణతెలంగాణలో చాలా ప్రాజెక్టులు పెండింగ్‌లో నిలచిపోయాయి. అందులో నల్గొండలో ఉన్న ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు, దిండి ఎత్తిపోతల వంటి ప్రాజెక్టులా పనులు పెండింగ్‌లోఉన్నాయి. వాటి మీద ప్రభుత్వం దృష్టి సారించాలి. కొత్త ప్రభుత్వంలో బిసి కార్పొరేషన్ లోన్స్ విషయంలో కూడా 2018నుండి నేటివరకులోన్స్ ఇవ్వడం లేదు. చాలా సబ్బండ వృత్తులు ఉద్యోగాలు, ఉపాధి లేక ఖాళీగా ఉన్నవాళ్లు ఎంతో మంది ఉన్నారు. వాళ్లను దృష్టిలో ఉంచుకొని బిసి కార్పొరేషన్స్ లోన్స్ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. ఇల్లు లేని పేదవాళ్లకు ఇళ్లు కట్టుకునే వారికి ఐదు లక్షల మేర ఆర్థిక సహాయం అందించడంలో ముందు ఉండాలి. అసలు తెలంగాణలో రోజు అధికారులు చుట్టూ తిరిగే పది మందిలో తొమ్మిది మంది భూ సమస్యల తోటే ఉంటారు. ప్రతిసోమవారం జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లలో చెప్పులు అరిగే దాకా తిరుగుతారు. కానీ సమస్యలు మాత్రం తిరవ్, ధరణీ విషయంలో ప్రభుత్వం ప్రక్షాళన చేయాలి. రూరల్ స్థాయి విషయంలో కాస్తూ కాలం పట్టకాలం వంటివి డిజిటల్ సర్వే చేయించి యేళ్ల తరబడి ఉన్న సమస్యలకు చెక్‌పెట్టాలి. కోర్టులలో ఉన్న పెండింగ్ కేసులు తగ్గుముఖం పడతాయి. కాబట్టి ప్రధాన సమస్యలలో భూ సమస్యలు ఒకటి. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముందుగా విద్య, వైద్యం సౌకర్యాలలో ముందు ఉండాలి. ఇప్పటికే గత పదేళ్లుగా తెరాసా ప్రభుత్వం మెడికల్ కాలేజీవిషయంలో చాలా నెలకొల్పింది. వీటిని మరిన్ని జిల్లాలకు పెంచి, వైద్యం సామాన్యుడికి అందు బాటులో ఉండేవిధంగా నూతన నాయకత్వం చొరవ తీసుకోవాలి. ప్రభుత్వ హాస్పిటల్‌లలో చాలా సౌకర్యాలు లేవు. స్టాఫ్‌లు లేక ఇబ్బందుల పట్ల చాలా ప్రభుత్వ హాస్పిటల్‌లు నడుస్తున్నాయి. వాటినిమరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ బడుల విషయంలో కూడా పౌష్టిక ఆహారం, పెరుగుదల రేటు, ప్రైవేట్ పాఠశాలలు మాదిరిగా ఉండేటట్టు ప్రభుత్వం పాఠశాలలు ఆధునీకరించాలి. ఢిల్లీస్థాయిలో ఉన్న విధానం రావాలి. ●

# సాంకేతిక విప్లవంతో సామాజిక విలువలు మృగ్యం!

మేకిరి దామోదర్

ఆధునిక టెక్నాలజీ మనకు అందుబాటులోకి వచ్చినప్పటి నుండి ఎంతో పురోగతిని సాధించినప్పటికీ, అవి చేసే లాభాలతో పాటు నష్టాలు భరించాల్సివస్తుంది. టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తిలాంటిది. సక్రమంగా వినియోగిస్తే పురోభివృద్ధికి తోడ్పతుంది. కానీ దాన్ని పరిస్థితి అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. నేడు ఈ టెక్నాలజీ తెచ్చిన సౌకర్యం మూలంతో అరచేతిలో ఆన్రాయిడ్ ఫోను ఉంది. అంతర్జాలం డేటా చౌకగా అందుబాటులోకి వచ్చింది. దీనితో సామాజిక మాధ్యమాలను విరివిగా వాడుతూ మానవులు వాళ్ల విలువైన కాలాన్ని వృధా చేస్తున్నారు. ఈ సామాజిక మాధ్యమాలు అందుబాటులో ఉన్నాయి కదా అని ఇష్టం వచ్చినట్లుగా మెసేజులు వచ్చినవి వచ్చినట్లుగా వాటిలో నిజానిజాలు మంచేదో, చెడేదో రూఢీ చేసుకోకుండానే ఇతర గ్రూపులకు ఫార్వర్డ్ చేస్తున్నారా.. అయితే ఇకపై ఇలా చేసేముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించాల్సిందే, ఎందుకంటే నకిలీ వార్తలు అర్థసత్యాలు, అసత్యాల మెసేజులు వ్యాప్తి చేసినవారిపై పోలీసులు కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. ఒకవేళ ఈ పరిణామాలపై నేరం నిరూపితమైతే మూడేళ్ల శిక్షపడేందుకు ఆస్కారం కూడా ఉంది. ప్రస్తుతం ప్రజలకు నిత్య జీవితంలో సామాజిక మాధ్యమాలతో విడదీయరాని బంధం ఏర్పడింది. అదే అదనుగా వీటి ద్వారా కొందరు వాస్తవాలకంటే! వదంతులను అర్థసత్యాలను, అసత్యాలను ఎక్కువగా వ్యాప్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వాటి కారణంగా ఇబ్బందులు ఉండటంతో వీటిని కట్టడి చేసేందుకు పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. జాతీయ నేరాల నమోదు సంస్థ(ఎన్‌సీఆర్‌బీ)నివేదిక ప్రకారం.. గత ఏడాది నకిలీ అర్థ, అసత్య వార్తలు సమాచార వ్యాప్తికై అత్యధిక కేసులను తెలంగాణలో నమోదు అయినాయి. గత ఏడాది ఈనకిలీ వార్తల ప్రచారానికి సంబంధించి రాష్ట్రంలో 264 కేసులు, రెండవ స్థానంలో ఉన్న ఉత్తరప్రదేశ్‌లో 147 కేసులు నమోదు అయ్యాయి. దేశంలో మొత్తం మీద ఈ తరహా కేసులు 858 నమోదు కాగా, ఇందులో నాలుగోవంతు ఒక్క మన తెలంగాణ రాష్ట్రంలోనే కావడం గమనార్హం. ఇలాంటి వదంతులు ప్రచారం చేస్తే అవి తట్టుకోలేని అనేకమంది మానసిక వేదనకు గురైన సంఘటనలను చూసినం. ఇలా అమానవీయంగా వదంతుల ప్రచారం చేయడం క్షమించరాని నేరమని గ్రహించండి. ఇదిలా ఉంటే.. డీప్ ఫేక్ పరిజ్ఞానం వల్ల అనేక నష్టాలు జరుగుతున్నట్లు వీటిని దుర్వినియోగం చేస్తున్నట్లు ఈ మధ్య అనేక సంఘటనలు చూస్తున్నాం. సాంకేతిక విప్లవం సామాజిక మాధ్యమాలను సైతం మార్చే



స్థాయికి సామాజిక మాధ్యమాలు చేరుకున్నాయంటే అతిశయోక్తి కాదు. దీనికి డీప్ ఫేక్ వంటి పరిజ్ఞానం తోడవడంతో ఏ విషయాన్ని అయినా సరే తమకు కావలసిన విధంగా మార్పులు చేసి సామాజిక మాధ్యమాల్లో గుప్పించడం పరిపాటిగా మారింది. ఇటీవల ఓ హీరోయిన్‌కు సంబంధించిదంటూ సృష్టించిన డీప్ ఫేక్ వీడియో దేశవ్యాప్తంగా కలకలం రేపిన విషయం మనకు తెలిసిందే. అనని విషయాన్ని అన్నట్టుగా, చిత్రీకరిస్తుండటంతో సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖనయంగా మతాలు, వర్గాలు మధ్యవైరం సృష్టించేందుకు కొందరు పనిగట్టుకొని వదంతులను, అర్ధ సత్యాలను, అసత్యాలను సృష్టిస్తూ ఉంటారు. కొన్ని రాజకీయ పార్టీలు కూడా సామాజిక మాధ్యమాలను ప్రత్యర్థులపై దుష్ప్రచారాన్ని ఆయుధాలుగా మలుచుకుంటున్నాయి. వదంతులు, అర్ధసత్యాలు, అసత్యాలను వ్యాప్తి చేయడం భారతీయ శిక్షాస్మృతి(ఐపీసీ)సెక్షన్ 505 ప్రకారం నేరం. దీనికి ఐటీ చట్టం జోడించి పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. ఇందులో నేరం నిరూపితమైతే మూడేళ్ల వరకు శిక్షపడుతుంది. తెలంగాణలోని కొన్ని దృష్టాంతాలను పరిశీలిస్తే ఓ మహిళ రాజకీయ నేతలకు విదేశాల్లో ఖరీదైన ఇల్లు ఉన్నాయంటూ తమ యూట్యూబ్ ఛానల్‌లో ప్రసారం చేసినందుకు హైదరాబాద్, హుజురాబాద్‌లకు చెందిన ఇద్దరు విలేకరులను పోలీసులు అరెస్టు చేశారు. ఓ కలెక్టర్‌కు కరోనా వచ్చిందని వార్తలు ప్రచారం చేసిన వ్యక్తిపై నిర్మల్ పోలీసులుకేసు నమోదు చేశారు. ఒకప్పుడు ఇలాంటి వదంతులు వ్యాప్తి చేసిన చాలామంది చూసి చూడనట్లు వ్యవహరించేవారు. కానీ ఇప్పుడు ఎవరికి వారు కేసులు పెట్టేందుకు సిద్ధమవుతున్నారు. దాంతో తప్పుడు వార్తలను, అర్ధసత్యాలను, అసత్యాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసే ముందు అప్రమత్తంగా వ్యవహరించాల్సి అవసరం ఉంది. వార్తలు సృష్టించడమే కాదు వాటిని ప్రచారం చేసిన పోలీసులకు సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుందన్న విషయాన్ని నేడు సామాజిక మాధ్యమాలను విరివిగాచూస్తున్న విలువైన కాలాన్ని వృధాచేస్తున్న ప్రతి ఒక్కరు ఈ వాస్తవాన్ని గ్రహించాలి. చేతిలో సెల్ఫోన్ చౌకగా (డాటా) సౌకర్యం వచ్చిన పుటి నుండి వయసు తారతమ్యాలు లేకుండా రాత్రిపగలనకుండా పోర్న్ వీడియోలు చూస్తూ అనేక అఘాయిత్యాలకు అత్యాచారాలను పాల్పడుతున్న సంఘటనలు పెరుగుతున్నాయి. ఎంతో విజ్ఞానాన్ని సంపాదించాల్సిన యువత, విలువైన కాలాన్ని వృధాచేస్తూ సమాజంలో నైతిక విలువలకు, దుర్ఘటనలకు, అత్యాచారాలకు పాల్పడుతున్నారు. యూనివర్సిటీల్లో, కాలేజీల్లో యువత చదువులు పక్కన పెట్టి డ్రగ్స్‌రహితంగా తెలంగాణ ఏర్పాటుకు పూనుకోవడం అభినందనీయం. అలాగే పోర్న్వీడియాల నిషేధిస్తూ, విలువలతో కూడిన సమాజం ఏర్పాటుకు అసత్యప్రచారాలుసామా జిక మాధ్యమాలలో కట్టడి చేస్తూ నైతికవిలువలను పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మనిషి అనైతిక ప్రవర్తన, అసత్య ప్రచారం మారణాయుధాలకంటే ప్రమాదకరమని భావించి నేరాలకు గురికాకుండా ఆధునిక టెక్నాలజీని జ్ఞాన విస్తృతికి ఉపయోగించాలి. ●

# ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం



## వారణాసిలో ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

**వారణాసి,డిసెంబరు 18:** ప్రధాని మోడీ రెండు రోజుల పర్యటనలో భాగంగా తన నియోజకవర్గం వారణాసిలో ఉన్నారు. దీనిలో భాగంగా సోమ వారం ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యానకేంద్రమైన స్వర్‌వేద్ మహామందిరాన్ని ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి ఈ కేంద్రాన్ని పరిశీలించారు. ఒకేసారి 20వేల మంది ఏకకాలంలో ధ్యానం చేసుకునేందుకు వీలుగా దీనిని నిర్మించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ 'ఇక్కడ గడిపే ప్రతిక్షణం అద్భుతంగా ఉంటుంది.

కాశీ నాకెప్పుడూ సొంతింటికొచ్చిన అనుభూతి నిస్తుంది. సాధువుల మార్గదర్శకత్వంలో నూతన నిర్మాణాలు, అభివృద్ధి విషయంలో కాశీ ప్రజలు సరికొత్త రికార్డులు సృష్టించారు. అందుకు ఈ మహామందిరం ఓ నిదర్శనం' అని నరేంద్ర మోడీ అన్నారు. అలాగే వారణాసినుంచి ఢిల్లీ మధ్య నడిచే రెండో వందే భారత్ రైలును ప్రారంభించనున్నారు. ఉత్తర రైల్వే వర్గాల కథనం ప్రకారం ఆ రైలు కాషాయ రంగులో ఉండనుంది. డిసెంబరు 10 నుంచి ఈ రైలు సేవలు అందించనుంది. ఇక ఆదివారం సాయంత్రం నమో ఘాట్ వద్ద కాశీ తమిళ సంగమం రెండో ఎడిషన్‌ను ప్రధాని ప్రారంభించారు. దీనిలో భాగంగా డిసెంబరు 17-30 మధ్య సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందుకోసం తమిళనాడు నుంచి వందల సంఖ్యలో ప్రతినిధులు పాల్గొంటారు. ఈ సందర్భంగా మోడీ ప్రసంగాన్ని కృత్రిమ మేధ సాయంతో అనువదించారు. 'తమిళనాడు నుంచి వచ్చిన వారంతా ఇయర్ ఫోన్స్ ధరించాలని కోరుతున్నాను. ఈ సాంకేతికత నా హిందీ ప్రసంగాన్ని తమిళంలో అనువదిస్తుంది. ఇది నాకు తొలి అనుభవం' అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మరింత చేరువకావడానికి ఈ సాంకేతికత ఉపకరిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కాశీ తమిళ సంగమం ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఇది వారణాసి నుంచి కన్యాకుమారి మధ్య రాకపోకలు సాగిస్తుంది.



# క్వీన్స్‌లాండ్‌లో భారీ వరదలు

## విమానాశ్రయంలోకి వర్షం నీరు

**కాన్‌బెర్రా, డిసెంబరు 18:** ఆస్ట్రేలియాలోని ఉత్తర క్వీన్స్‌లాండ్‌లో జాస్పర్ తుఫాన్ కారణంగా రికార్డుస్థాయిలో వర్షాలు కురిశాయి. 1977లో నమోదైన భారీ వరదల రికార్డును ఇవి దాటేసి ఉంటాయని క్వీన్స్‌లాండ్ ప్రీమియర్ జాన్ మైల్స్ పేర్కొన్నారు. 24 గంటల వ్యవధిలో బ్లాక్ మౌంటైన్‌లో 625 మిల్లీమీటర్ల వర్షం పడినట్లు అక్కడి వాతావరణ శాఖ వెల్లడించింది. మరికొన్ని ప్రాంతాల్లో 300 మిల్లీమీటర్ల మేర వర్షం కురిసినట్లు తెలిపింది. తుఫాన్ మొదలైన నాటి నుంచి 20 చోట్ల మీటరుకుపైగా వర్షపాతం నమోదైనట్లు పేర్కొంది. డెయిన్‌ట్రీ నదీ పరీవాహక ప్రాంతంలో మొత్తం 820 మిల్లీమీటర్ల వర్షపాతం రికార్డైంది. ఇటీవల కాలంలో ఆస్ట్రేలియాలో ఒక ప్రదేశం ఈ స్థాయిలో వర్షపాతం చవిచూడడం ఇదే తొలిసారి అని అధికారులు భావిస్తున్నారు. ఫలితంగా నదులు, కాల్వలు కట్టలు తెంచుకొన్నాయి. కెయిర్న్స్ ఎయిర్‌పోర్టును మూసివేశారు. ఇక్కడ కొన్ని విమానాలు రెక్కల వరకు నీట మునిగాయి. కెయిర్న్స్ నగరంలో ఏకంగా 2 మీటర్ల వర్షపాతం నమోదైంది.

దీంతో అక్కడ భారీ వరదలు విరుచుకుపడ్డాయి. భారీ సంఖ్యలో ప్రజలు ఇళ్లను వీడి సురక్షిత ప్రాంతా లకు తరలివెళ్లారు. మరికొందరు అక్కడే చిక్కుకుపోయారు. వైద్యశాలలు కూడా నీట మునిగాయి. కెయిర్న్స్ నగరంలోకి మొసళ్లు కొట్టుకొచ్చాయి. ఇప్పటికే సహాయక బృందాలు రంగంలోకి దిగినట్లు అధికారులు వెల్లడించారు. నగరంలో దాదాపు 300 మందిని రక్షించారు. పోర్ట్ డగ్లస్‌కు ఉత్తరాన ఉన్న పుజాల్‌పుజాల్ నగరం పూర్తిగా నీటిలో చిక్కుకుపోయింది. దీనికి బాహ్యాప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఈ వరదలకు ఎంత లేదన్నా బిలియన్ డాలర్ల వరకు నష్టం వాటిల్లినట్లు భావిస్తున్నారు.

# బైడెన్ కాన్వాయ్‌ని ఢీకొన్న కారు

**విల్మింగ్టన్, డిసెంబరు 18:** అగ్రరాజ్యం అమెరికాలో భద్రతా వైఫల్య ఘటన కలకలం రేపింది. అధ్యక్షుడు జో బైడెన్ కాన్వాయ్‌లోని వాహనాన్ని ఓ ప్రైవేట్ కారు ఢీకొంది. శ్వేతసౌధం తెలిపిన వివరాల ప్రకారం, అధ్యక్షుడు జో బైడెన్, ఆయన సతీమణి జిల్ ఆదివారం రాత్రి డెలావర్‌లోని తమ పార్టీ ప్రచార కార్యాలయానికి వెళ్లారు. అక్కడ డిన్నర్ ముగించుకుని బైడెన్ దంపతులు ఆఫీసు బయట ఉన్న కాన్వాయ్ వద్దకు వస్తుండగా, ఓ కారు వేగంగా దూసుకొచ్చి యుఎస్ సీక్రెట్ సర్వీస్ వాహనాన్ని ఢీకొంది. అనంతరం మరో వాహనంపైకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించింది. ఆ సమయంలో జిల్ బైడెన్ అధ్యక్ష వాహనంలో కూర్చుని ఉండగా, జో బైడెన్ వాహనానికి సమీపంలోనే ఉన్నారు. బైడెన్‌కు కేవలం 130 అడుగుల దూరంలో ఈ ఘటన జరిగింది. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది బైడెన్‌ను వేగంగా అధ్యక్ష వాహనంలోకి తీసుకెళ్లారు. మరోవైపు ఘటనకు పాల్పడిన వాహనాన్ని సీక్రెట్ సర్వీస్ సిబ్బంది చుట్టుముట్టి సదరు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఘటన నేపథ్యంలో బైడెన్ దంపతులను వెంటనే వైట్‌హౌస్‌కు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. అధ్యక్షుడు, ప్రథమ మహిళ సురక్షితంగా ఉన్నట్లు తెలిపారు.

# న్యూఇయర్ వేడుకల్లో భారీగా డ్రగ్స్?

## రాచకొండ పోలీసులకు పట్టుబడ్డ రాజస్థాన్ స్మగ్లర్లు



రాజస్థాన్ స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌ను మీడియాకు చూపుతున్న రాచకొండ కొత్వాల్ సుధీర్ బాబు

**హైదరాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ సరఫరా చేసేందుకు రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు స్మగ్లర్లు ఓపియంతో పాటు పాపి స్ట్రాను రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు తీసుకురాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న రాచకొండ పోలీసులు ఇద్దరు నేరగాళ్లను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 58 లక్షల రూపాయల విలువైన మూడున్నర కిలోల ఓపియం, 45 గ్రాముల పాపిస్ట్రాతో పాటు రెండు లక్షల 85 వేల రూపాయల నగదు ఒక ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను రాచకొండ కొత్వాల్ గొట్టె సుధీర్ బాబు సోమవారం మీడియాకు వెల్లడించారు. రాజస్థాన్‌లోని జోద్‌పూర్‌కు చెందిన శశిపాల్ బిష్ణోయ్(31) కొంతకాలంగా శివార్లలోని కొంపల్లిలో వుంటూ చిన్నపాటి పనులు చేస్తున్నాడు. ఇతను గతంలో నేరేడ్‌మెట్‌లో ఓపియం స్మగ్లింగ్ కేసులో అరెస్టయ్యాడు. ఒకసారి జైలుకు వెళ్లినప్పటికీ ఇతను తన తీరును మార్చుకోకుండా మళ్లీ డ్రగ్స్ దందాను సాగించాలని భావించాడు. ఇందుకోసం ఏఎస్ రావు నగర్‌లో వుంటున్న రాజస్థాన్ వాసి మదన్‌లాల్ బిష్ణోయ్ (36)తో మంతనాలు జరిపాడు. నూతన సంవత్సరం దగ్గర పడుతుండడంతో జంట నగరాలలో డ్రగ్స్‌కు మంచి డిమాండ్ వున్న విషయాన్ని శశిపాల్ బిష్ణోయ్ తెలుసుకుని రాజస్తాన్‌లోని జోద్‌పూర్‌లో తనకు తెలిసిన డ్రగ్స్ స్మగ్లర్ల నుంచి తక్కువ ధరకు మూడున్నర కిలోల ఓపియంతో పాటు 45 గ్రాముల పాపిస్ట్రాను కొనుగోలు చేశాడు. ఈ మాదకద్రవ్యాలను రాజస్తాన్ నుంచి బస్సులో హైదరాబాద్‌కు తరలించాడు, ట్రావెల్ బ్యాగ్‌లో దీనిని దాచి వుంచి నగరానికి తరలించిన తరువాత తన మిత్రుడు మదన్‌లాల్ బిష్ణోయ్‌తో కలిసి ఈ సరుకును తమకు నమ్మకంగా వుండే వారికి అధిక ధరకు అమ్మేందుకు యత్నించాడు.

దీనిపై పక్కా సమాచారం అందుకున్న మల్కాజిగిరి ఎస్ఓటి పోలీసులు సోమవారం ఉదయం ఏఎస్‌రావు నగర్ వద్ద ఒక ద్విచక్ర వాహనంపై వెళుతున్న శశిపాల్ బిష్ణోయ్, మదన్‌లాల్ బిష్ణోయ్‌లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద వున్న ట్రావెల్ బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో మూడున్నర కిలోల ఓపియం, 45 గ్రాముల పాపిస్ట్రాతో పాటు రెండు లక్షల 85 వేల రూపాయల నగదు లభ్యమయ్యింది. పట్టుబడ్డ ఓపియం, పాపిస్ట్రా నూతన సంవత్సర వేడుకల్లో అమ్మేందుకు వీరు తెచ్చినట్లు తేలింది.

పట్టుబడ్డ నిందితులవద్ద రెండు సెల్‌ఫోన్లు వుండగా వాటిని జప్తు చేశారు. నిందితులను తదుపరి విచారణ నిమిత్తం నేరేడ్‌మెట్ పోలీసులకు అప్పగించారు. కాగా రాజస్థాన్ స్మగ్లర్లను అరెస్టు చేసి భారీగా ఓపియం సహా పాపిస్ట్రాను పట్టుకున్న మల్కాజిగిరి ఎస్ఓటి పోలీసులను కమిషనర్ సుధీర్‌బాబు అభినందించారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి ఎస్ఓటి డిసిపి సుధీర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# తమిళనాడులో భారీ వర్షాలు

## జనజీవనం అస్తవ్యస్తం

**చెన్నై, డిసెంబరు 18:** తమిళనాడును భారీ వర్షాలు ముంచెత్తాయి. ఫలితంగా ప్రధాన రహదారులన్నీ జలమయంగా మారాయి. దాంతో జనజీవనం ఆస్తవ్యస్తంగా మారింది. ఈ వానలతో దక్షిణ తమిళనాడుకుచెందిన తిరునెల్వేలి, తూత్తుకుడి, తెన్కాసి, కన్యాకుమారి జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఆయా జిల్లాలో సోమవారం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల కార్యకలాపాలు నిలిచిపోయాయి. విమానాలు, రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షాల కారణంగా పాపనాశం, పెరుంజని, పెచుపార్రై డ్యాముల నుంచి నీటిని వదలడంతో తిరునెల్వేలి, తూత్తుకుడి, తెన్కాసి జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీగా వరదచేరింది. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లు నీట మునిగాయి. సోమవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. అవసరమైతే ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలను తరలించడానికి సిద్ధంగా ఉండాలని ఆయా జిల్లాల కలెక్టర్లను స్టాలిన్ ఆదేశించారు. ప్రస్తుతం భారీస్థాయిలో ఎన్డీఆర్ఎఫ్, పోలీసు బలగాలను మోహరించారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరించారు.

ఈనెల ప్రారంభంలో మిగ్‌జాం తుపాను ప్రభావంతో తమిళనాడు ఉక్కిరిబిక్కిరైంది. దాని నుంచి కోలుకుంటున్న సమయంలో మళ్లీ భారీ వర్షాలు తమిళనాడును అతలాకుతలం చేస్తున్నాయి. తూత్తుకుడిలో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొన్ని విమానాలను దారి మళ్లించారు. మరికొన్ని సర్వీసులను రద్దు చేశారు. వందేభారత్ సహా 17 రైళ్లు రద్దయ్యాయి.

# జ్ఞానవాపి కేసులో కీలక మలుపు

## వారణాసి కోర్టుకు సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పించిన ఎఎస్ఐ

**వారణాసి, డిసెంబర్ 18:** జ్ఞానవాపి మసీదుపై శాస్త్రీయ సర్వే నివేదికను భారత పురావస్తు శాఖ సోమవారం వారణాసిజిల్లా కోర్టుకు సమర్పించింది. సీల్డ్ కవర్‌లో ఈ నివేదికను ఆర్కియాలజికల్ సర్వే స్టాండింగ్ కౌన్సిల్ అమిత్ శ్రీవాత్సవ అందజేశారు. వారణాసి జ్ఞానవాపి మసీదు కాంప్లెక్స్ సర్వే నివేదికను సమర్పించేందుకు కోర్టు గత వారంలో ఎఎస్ఐకి వారం రోజులపాటు గడువు పొడిగించింది. కోర్టుకు సోమవారం నాడు సర్వే నివేదికను అందజేసినట్లు హిందూ వర్గం తరఫు న్యాయవాది మదన్ మోహన్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. సుప్రసిద్ధ కాశీవిశ్వనాథ్ ఆలయానికి ఆనుకుని ఉన్న జానవాపి మసీదును 17వ శతాబ్దంలో నిర్మించడానికి ముందు అక్కడ హిందూ ఆలయం ఉండేదా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు ఎఎస్ఐ ఈ శాస్త్రీయ సర్వేను నిర్వహించింది. శాస్త్రీయ సర్వేకు వారణాసి జిల్లా కోర్టు అనుమతించడం, జిల్లా కోర్టు తీర్పును అలహాబాద్ హైకోర్టు సమర్థించడంతో, హైకోర్టు తీర్పును జ్ఞానవాపి కమిటీ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. సుప్రీంకోర్టు సైతం హైకోర్టు ఆదేశాలపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. దీంతో శాస్త్రీయ సర్వే ప్రారంభానికి ఆటంకాలు తొలగిపోయాయి.

# మరో వందే భారత్ రైలు

# ప్రారంభించిన ప్రధాని మోడీ



**వారణాసి, డిసెంబర్ 18:** ప్రధాని నరేంద్ర మోడీ మరో వందే భారత్ రైలును పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు వారణాసి -ఢిల్లీ మధ్య సర్వీసులందించనుంది. ప్రధాని నరేంద్ర మోడీ ఉత్తరప్రదేశ్ పర్యటన కొనసాగుతోంది. నియోజకవర్గం వారణాసిలో సోమవారం ఆయన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారణాసి నుంచి ఢిల్లీకి మరో కొత్త వందేభారత్ రైలును ప్రధాని ప్రారంభించారు. అధునాతన చేర్లతో తీర్చిదిద్దిన ఈ రైలుకు పచ్చజెండా ఊపారు. అలాగే, పలు గూడ్స్ రైళ్లను సైతం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర్ ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్యతో పాటు పలువురు పాల్గొన్నారు. వారణాసి-ఢిల్లీ మార్గంలో ఇప్పటికే ఒక వందేభారత్ రైలు నడుస్తుండగా.. ఇది రెండోది. ఈ రైలులో వైఫై సేవలతోపాటు టాయిలెట్లు, డిఫ్యూజ్డ్ ఎల్ఇడి లైటింగ్, ప్రతి సీటువద్ద ఛార్జింగ్ పాయింట్లు, టచ్ బెస్డ్ రీడింగ్ లైట్లు వంటి అధునాతన సౌకర్యాలు ఈ రైలులో ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం సర్వీసులందిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు 34 రైళ్లు ఉండగా.. తాజాగా ప్రారంభించిన రైలుతో మొత్తం వందే ఎక్స్‌ప్రెస్‌ల సంఖ్య 35కి చేరింది.

ఈ రైలు మంగళవారం మినహా ఆరు రోజుల్లో 6 గంటలకు వారణాసిలో బయల్దేరి రాత్రి 11.05 గంటలకు తిరిగి వారణాసి చేరుకుంటుంది. అలాగే, దేశంలో తొలిసారి 2019 ఫిబ్రవరిలో మొదలైన వందే భారత్ రైలు గురువారం మినహా ఢిల్లీలో ప్రతిరోజు ఉదయం 6గంటలకు బయల్దేరి మధ్యాహ్నం 2గం.లకు వారణాసి చేరుకుంటుంది. తర్వాత మధ్యాహ్నం3గం.కు బయల్దేరి రాత్రి 11 గంటలకు తిరిగి చేరుకుంది.



# అర్ధరాత్రి ఒంటి గంట వరకూ న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి

**కర్ణాటక, డిసెంబరు 18:** కొత్త యేడాది అంటే ఐటి సిటీలో ఉత్సవ వాతావరణం నెలకొంటుంది. డిసెంబరు ఆఖరి రోజు సాయంత్రం నుంచి జనవరి 1వ తేదీ తెల్లవారే వరకూ రోడ్లు, కూడళ్లలో నగరవాసులు మజాచేస్తారు. ఈనేపథ్యంలో రాబోయే నూతన సంవత్సర సంబురాలపై బిబిఎంపి, పోలీస్ శాఖ మార్గదర్శకాలను విడుదల చేశాయి.

31వ తేదీ అర్ధరాత్రి ఒంటిగంటలోగా న్యూ ఇయర్ వేడుకలను ముగించాలి. బెంగళూరు ఎంజీ రోడ్డు, బ్రిగేడ్ రోడ్డు, ఇందిరా నగర్‌లో న్యూ ఇయర్ సంబురాలకు అనుమతి ఉంది. ఆ రోజు రాత్రి 10 గంటల అనంతరం 31వ తేదీ రాత్రి నగరంలోని ప్రముఖ ఫ్లై ఓవర్లు బంద్. ఎంజీ రోడ్డు, బ్రిగేడ్ రోడ్డులో 200కుపైగా సిసిటివి అమర్చడంతో ఎలంటి అసాంఘిక ఘటనలు జరగకుండా నియంత్రణ. రాత్రి 8 గంటల నుంచి ఈ రోడ్లలో వాహన సంచారం నిషేధం. సంబురాలకు వచ్చే వారికి ప్రత్యేక పార్కింగ్ వ్యవస్థ. మహిళల భద్రత కోసం భారీగా మహిళా పోలీసుల మోహరింపు. అర్ధరాత్రి ఒంటిగంట తర్వాత బార్, పబ్‌లను మూసివేయాలి. సామూహిక న్యూ ఇయర్ విందు వినోదాలకు అనుమతి తప్పనిసరి. లౌడ్ స్పీకర్లు, టపాసులు కాల్చడంపై ఆంక్షలు. రాత్రి ఒంటి గంట వరకు మెట్రో రైలు, సిటీ బస్సులు తిరుగుతాయి.

# క్రిస్మస్ వేడుకల్లో కాల్పులు

## 16 మంది మృతి

**మెక్సికో, డిసెంబరు 18:** క్రిస్మస్ ముందస్తు వేడుకల్లో చోటు చేసుకున్న కాల్పుల ఘటనలో 16 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. మెక్సికోలోని గ్వానాజువాటో రాష్ట్రంలోని సాల్వటియెర్రా నగరంలో ఈ ఘటన చోటు చేసుకుంది. మెక్సికో పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం రాత్రి సాల్వటియెర్రా నగరంలో ఓ ప్రాంతంలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు నిర్వహించారు.

వేడుకలు ముగిసిన తర్వాత అక్కణ్నుంచి వెళ్లిపోతున్న వారిపై ఆరుగురు వ్యక్తులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 16 మంది మృతి చెందగా, 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. మరణించిన వారిలో ఎక్కువమంది యువతీయువకులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కాల్పులు జరిపిన వ్యక్తులను నిర్వాహకులు వేడుకకు ఆహ్వానించలేదని, వారి గుర్తింపును ప్రశ్నించడంతో కాల్పులు జరిపినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# హిందువులు హలాల్ మాంసం తినొద్దు



## కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్ సంచలన వ్యాఖ్యలు

**పాట్నా, డిసెంబరు 18:** హిందువులు హలాల్ మాంసం తినడం మానేయాలని కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం దేశ వ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారాయి. బిహార్‌లోని తన సొంత పార్లమెంటు నియోజకవర్గమైన బెగుసరాయ్‌లో పర్యటించిన గిరిరాజ్‌సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ముస్లింల ఆహారపు అలవాట్లపైనా కేంద్రమంత్రి స్పందించారు. తాను ముస్లింలను గౌరవిస్తానని స్పష్టం చేశారు. ముస్లింలు.. వారి మతాచారాల ప్రకారం హలాల్ చేసిన మాంసాన్ని మాత్రమే తింటారని పేర్కొన్నారు. అలాంటి వారిని తాను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. సనాతన ధర్మంలో ఎప్పటి నుంచో జంతుబలి ఉందని గిరిరాజ్‌సింగ్ వెల్లడించారు. మత ఆచారం ప్రకారం హలాల్ చేసిన మాంసాన్ని తినే ముస్లింలను తాను గౌరవిస్తానని చెప్పారు. ఈ క్రమంలోనే హిందువులు వెంటనే హలాల్ మాంసాన్ని తినడం ఆపేయాలని హితవు పలికారు. హిందువులు జట్కా మాంసాన్ని మాత్రమే తినాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్ కోరారు.

ఒక్క వేటుతో జంతువును చంపేసి దాని నుంచి వచ్చిన మాంసాన్ని జట్కా మాంసం అన్నారు. హిందువులు తమ ఆహార ఆచారాలకు కట్టుబడి ఉండాలని కేంద్రమంత్రి సూచించారు. ఈ సందర్భంగా హలాల్ మాంసాన్ని తినం అని ప్రతిజ్ఞ చేయాలని తన మద్దతుదారులను గిరిరాజ్ సింగ్ కోరారు. హిందువులు హలాల్ మాంసాన్ని తిని తమను తాము భ్రష్టు పట్టించుకోకూడదంటూ కేంద్రమంత్రి హితవు పలికారు. ఎల్లప్పుడు జట్కా మాంసం తినేందుకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ క్రమంలోనే కేవలం జట్కా మాంసాన్ని అమ్మేందుకు రిటైల్ ఔట్‌లెట్‌లను ఏర్పాటు చేసే కొత్త వ్యాపార మార్గాల వైపు మళ్లాలని వ్యాపారులకు కేంద్ర మంత్రి సూచించారు. ఈ విషయంపై కొన్ని వారాల క్రితమే బిహార్ సిఎం నితీష్‌కుమార్‌కు కూడా గిరిరాజ్ సింగ్ లేఖ రాశారు. ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ సర్కార్ లాగా హలాల్ అని లేబుల్ చేసిన ఆహార ఉత్పత్తుల అమ్మకాలపై నిషేధం విధించాలని కేంద్రమంత్రి విజ్ఞప్తి చేశారు. హిందువులు ఖాళీ సమయాల్లో సాయంత్రం పూట దేవాలయాన్ని సందర్శించాలని స్థానికులకు సూచించారు.

ఇక పార్లమెంట్‌లో భద్రతా వైఫలం కుట్ర వెనుక ఉన్నదెవరో త్వరలో బయటపడుతుందని గిరిరాజ్ సింగ్ తెలిపారు. పార్లమెంట్‌లో జరిగిన దాడి.. రైతుల ఉద్యమం లాంటిదేనని పేర్కొన్నారు. ఇందులోకూడా టూల్‌కిట్ గ్యాంగ్ హస్తం ఉందని తీవ్ర ఆరోపణలు చేశారు. పార్లమెంట్‌లో దాడి ఘటనపై విచారణ జరుగుతోందని.. ఘటనకు కారణమైన వాళ్లు ఎవరో త్వరలో తేలుతుందని పేర్కొన్నారు.

రైతుల ఉద్యమ సమయంలో టూల్‌కిట్ గ్యాంగ్ ఎలా బయటపడిందో అలాగే పార్లమెంట్ ఘటన వెనుక ఉన్నదెవరో త్వరలో తెలుస్తుందని కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్ స్పష్టం చేశారు.

# ఢిల్లీ సిఎంకు మరోసారి ఇడి నోటీసులు!



**న్యూఢిల్లీ, డిసెంబర్ 18:** ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో విచారణ కోసం ఈ నెల 21న తమ ముందు హాజరుకావాలని ఇడి తన నోటీసులలో పేర్కొన్నది.

కాగా, ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇప్పటికే ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్‌సింగ్ ఈ కేసులో అరెస్టయ్యారు. సిఎం కేజ్రీవాల్‌ను ఇప్పటికే ఈ కేసులో ఒకసారి విచారించగా ఇప్పుడు మరోసారి నోటీసులు పంపింది.

# ఉచితంగా ఇంటి స్థలాలంటూ నిరుపేదలకు ఆశలు!



మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

### ఒక్కొక్కరి వద్ద రూ.200 తీసుకొని హద్దులతో 120 గజాల భూమి అప్పగింత

### జగిత్యాలకు భారీగా తరలివచ్చిన మహిళలు.. ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా

### ఏడుగురు సిపిఎం నాయకులపై కేసు నమోదు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఉచితంగా ఇంటి స్థలాలు ఇస్తున్నామని తెలుపడంతో అనేకమంది మహిళలు తరలివచ్చి ధరఖాస్తు చేసుకుంటున్నారు. జగిత్యాల జిల్లా రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులో 220 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. కాగా గత మూడు నెలల నుండి సిపిఎం నాయకులు ఈ ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు ఉచితంగా 120 గజాల ప్లాటు ఇస్తున్నామని తెలప డంతో జగిత్యాల జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి అనేకమంది మహిళలు తరలిరాగా వారి వద్ద నుండి రూ.200 తీసుకుంటూ 120 గజాల ఇంటి స్థలానికి హద్దులపెట్టి వారి పేర్లు నమోదు చేసుకుంటు న్నారు. ఇట్టి విషయం తెలియడంతో సోమవారం జగిత్యాల జిల్లా నుండి కాక సిరిసిల్ల, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, పెద్దపల్లి తదితర జిల్లాల నుండి మహిళలు సుమారు 5000 మంది వరకు జగిత్యాల చేరుకున్నారు. మొదట కలెక్టర్ కార్యాలయం అక్కడ పోలీస్ బందోబస్తు ఎక్కువగా ఉండడం చేత కలెక్టర్‌ను కలవలేకపోయారు. అక్కడ నుండి ఆర్డీవో కార్యాలయం చేరుకొని ధర్నా నిర్వహించారు. అనంతరం ఒక్కొక్కరి వద్ద నుండి ధరఖాస్తులు తీసుకొని ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు. పట్టించుకోని రెవెన్యూ అధికారులు, గత మూడు నెలల నుండి ప్రభుత్వ భూమిలో ఇంటి స్థలాలు ఇస్తున్నట్లు సిపిఎం నాయకులు ప్రచారం చేయడంతో అనేకమంది తరలివస్తూ రూ.200 వారి వద్ద తీసుకొని 120 గజాల భూమి హద్దులు పెట్టి వారి పేరు నమోదు చేసుకుని వారికి అప్పగించడంతో ఆ స్థలంలో గుడిసెలు నిర్మించుకున్నారు. ప్రభుత్వం భూమి కేటాయింపుపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈరోజు 5000 పైన మహిళలు జగిత్యాలకు వచ్చి ధర్నాలు చేయడం ఎంత వరకు సమంజసం అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**సిపిఎం ఆధ్వర్యంలో మహిళల ర్యాలీ, ధర్నా**

ఇల్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో పిలుపునివ్వగా వివిధ ప్రాంతాల నుంచి మహిళలు జగిత్యాలకు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆ ధార్‌కార్డులు, ధరఖాస్తులతో జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. కలెక్టరేట్ నుంచి భారీ ర్యాలీగా యావర్‌రోడ్డు మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు వెళ్లిన మహిళలు ధర్నా చేపట్టి అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. మహిళలతో కలిసి సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరై వారితో ర్యాలీలో పాల్గొన్నారు. నర్సింగాపూర్‌లోని ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకునేందుకు ప్రోత్సహించిన ఏడుగురు సిపిఎం నాయకులపై జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.



# రవాణా, బిసి శాఖ మంత్రిగా పొన్నం బాధ్యతల స్వీకారం

### టిఎస్‌ఆర్టీసి, రవాణా శాఖకు చెందిన మూడు ఫైళ్లపై సంతకం

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు సోమవారం ఆయన తెలంగాణ సచివాలయంలోని తన చాంబర్‌లో వేద పండితుల పూజా కార్యక్రమంతో బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పొన్నం కుటుంబ సభ్యులు, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కాగా, మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పొన్నం టీఎస్‌ఆర్టీసీ, రవాణా శాఖకు సంబంధించిన మూడు ఫైళ్లపై సంతకం చేశారు. మొదటగా ఆర్టీసీ ఫైల్‌పై రూ.375 కోట్ల నిధులు విడుదల చేస్తూ మొదటిసంతకం చేశారు. మంత్రితో రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసాద్ సంతకం చేయించారు. ఆర్టీసీకి 3వ త్రైమాసిక బడ్జెట్ కింద పలు రాయితీలకై రూ.375 కోట్ల నిధులు మంత్రి పొన్నం విడుదల చేశారు. బస్‌పాస్‌లకు రాయితీల ఖర్చు రీయింబర్స్‌మెంట్ కోసం రూ.212.50 కోట్లను విడుదల చేస్తూ ఒక ఫైలుపై సంతకం చేశారు. అలాగే, అదే సంవత్సరానికి గాను రూ.162.50ను విడుదల చేస్తూ మరొక ఫైల్‌పై ఎల్. రాజ్యలక్ష్మి, హెడ్ ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్‌కు రూ.లక్ష మెడికల్ క్లెయిమ్ మంజూరు చేస్తూ మూడో ఫైల్‌పై సంతకం చేశారు. అలాగే, కరోనా సమయంలో మృతి చెందిన రవాణా శాఖ ఉద్యోగి పండు బాబు కుటుంబానికి రూ.లక్ష పరిహారంకు సంబంధించిన ఫైల్‌పై కూడా పొన్నం సంతకం చేశారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పొన్నంను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వివేక్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో పాటు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు బుర్రా వెంకటేశం, వాణి ప్రసాద్, టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కిటకిటలాడుతున్న ఆర్టీసి బస్సులు

### ● జీరో టికెట్ జారీతో తేలిన లెక్క

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** తెలంగాణలో మహాలక్ష్మి పథకం ఆర్టీసీ బస్సులపై పెద్ద ప్రభావమే చూపిస్తోంది. గతంతో పోలిస్తే ప్రతీ రోజు 13 లక్షల మేర ప్రయాణికుల సంఖ్య పెరిగింది. అదనంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న వారిలో 90 శాతం మహిళలే అని ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు. ఈ కారణంగా ఆర్టీసీకి రోజువారీ ఆదాయం దాదాపు రూ.4.50 కోట్లు పెరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించినందున టికెట్ రూపంలో నేరుగా ఆర్టీసీకి ఆదాయం తగ్గింది. అయితే, ఈ పథకంతో ఆర్టీసీ కోల్పోయే ఆదాయాన్ని ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ చేయనున్నందున సంస్థకు అదనపు ఆదాయం సమకూరుతుంది. గతంలో సాధారణ రోజుల్లో ఆర్టీసీకి ప్రతీ రోజూ రూ.13 నుంచి 14 కోట్ల వరకు ఆదాయం వస్తుండగా, ఇప్పుడది రూ.18.25 కోట్లకు చేరుతోంది. గతంలో సాధారణ రోజుల్లో ప్రతీ రోజు ఆర్టీసీ బస్సుల్లో 25 నుంచి 30 లక్షల మంది ప్రయాణించే వారు. ఇప్పుడా సంఖ్య 43 లక్షలు దాటుతోందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. దీంతో ఈ పథకం ప్రారంభమయ్యాక 40 శాతం పెరిగినట్లు అధికారులు గుర్తించారు. సాధారణంగా ఆర్టీసీ బస్సుల్లో సోమవారం రద్దీ అధికంగా ఉంటుంది. మామూలు రోజుల్లో సగటున 28 లక్షల మంది ప్రయాణిస్తే సోమవారాల్లో ఆ సంఖ్య దాదాపు 6 లక్షలు అధికంగా ఉంటుంది. గత సోమవారం 51 లక్షల మంది ప్రయాణించినట్లు ఆర్టీసీ అధికారులు తేల్చారు. మూడు రోజుల నుంచి జీరో టికెట్ జారీతో మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళుతున్నారు ? ఎంతమంది ప్రయాణిస్తున్నారు అనే అంశాలపై ఆర్టీసీ అధికారులకు స్పష్టత వచ్చింది. దీనికి ఎంత చెల్లించాలో లెక్కించి ప్రభుత్వం ఆ మొత్తాన్ని ఆర్టీసీకి చెల్లించనుంది.

# ఆసిఫాబాద్ జడ్‌పి చైర్‌పర్సన్ పదవికి ఎన్నికలు నిర్వహించాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘానికి బిఎస్‌పి డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవికి తక్షణమే ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని బహుజన సమాజ్ పార్టీ(బీఎస్‌పీ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శి అర్షద్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి కందికంటి విజయ్‌కుమార్ రాష్ట్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018 ప్రకారం ఏజెన్సీ ఏరియాలోని ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవి ఎస్టీ(మహిళ)కు రిజర్వు చేయబడ్డస్థానంలో జనరల్ కేటగిరీకి చెందిన ప్రస్తుత జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కోనేరు కృష్ణారావును తాత్కాలికంగా ఛైర్మన్‌గా ఎంపిక చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమన్నారు. రాజ్యాంగం ప్రకారం ఆదివాసీ గిరిజన మహిళలకు కేటాయించిన స్థానంలో దక్కిన హక్కులను ఆధిపత్య వర్గాలు తమ చేతుల్లోకి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. జిల్లాలో మొత్తం 15 జడ్‌పీటీసీలకు గానూ నలుగురు ఆదివాసీ గిరిజన మహిళలు జడ్‌పీటీసీలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎటువంటి కాలయాపన చేయకుండా తక్షణమే ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవికి ఎన్నికలు నిర్వహించి ఆస్థానంలో ఎస్టీ(మహిళ)ను ఎంపిక చేయాలని కోరారు. ఇందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి ఎన్నికలు జరిగేలా చూడాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలి

### గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయండి

### అధికారులతో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు పాలన అందించే విదంగా అధికారులు ప్రజలకు జవాబుదారి తనంతో విధులునిర్వహించాలని గ్రామాల అబివృద్ధి కోస వాటి అవసరాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మంథని మండల పరిషత్తు అధ్యక్షుడు కొండ శంకర్ అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్తు సర్వసబ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మండలస్థాయి అధికారులకు ప్రజలు వినతి పత్రాలు అందిస్తే వాటిని సత్వరమే పరిష్కారం అయ్యేవిదంగా చూడాలన్నారు. ముఖ్యంగా రెవెనూ ్య అధికారులు ఈవిషయంలో తగు జాగ్రత్తలు వహించాలన్నారు. రాష్ట్రంలో ఎన్నికల తరువాత ప్రజల నిర్ణయం మేరకు నూతన ప్రభుత్వం ఏర్పాటైందని ఇక పై మంథని నియోజకవర్గంలో వ్యక్తి కేంద్రంగా కాకుండా ప్రజల కేంద్రంగా ప్రజాసంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగుతుందన్నారు. ప్రభుత్వ పాలనలో అన్ని జవాబుదారి తనం తీసుకవస్తామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ అధికారులు ఇకనుండి నిబంధనలకు అనుగుణంగా విధులను నిర్వహించాలన్నారు. అధికారులపైన ఏలాంటి రాజకీయ ఒతి _డిలు ఉండవని ప్రజలకు సుపరిపాలన అందించటంలో తనవంతు పూర్తి సహకారం ఉంటుందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరుగ్యారెంటీల అమలు దిశగా ప్రభుత్వం చిత్త శుద్దితో పనిచేస్తుందన్నారు. అర్హులైన వారందరికి ఆరుగ్యారెంటీలు అందేవిధంగా అధికారులు తమవంతు కృషిచేయాలన్నారు. మంథని అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకోవటం జరుగుతుందని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిదులు కేటాయించి త్వరిత గతిన అభివృద్ధి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు గ్రామాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు.



మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

# 20న డిఇఇసెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్

### 30న సీట్ల కేటాయింపు

### డిఇఇ సెట్ కన్వీనర్ శ్రీనివాసాచారి

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని డైట్ కాలేజీల్లో డీఈఈసెట్‌లో ప్రవేశాల కోసం గతంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కాని వారు ఈ నెల 20న జిల్లాల్లోని డైట్ కాలేజీల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం హాజరుకావాలని డీఈఈసెట్ కన్వీనర్ శ్రీనివాసాచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీటు కోసం వెబ్ ఆప్షన్లను ఈ నెల 22 నుంచి 27 వరకు ఇవ్వాలని సూచించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 30న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన అభ్యర్థులు జనవరి 1, నుంచి 3 వరకు ఫైనల్ అడ్మిషన్ లెటర్‌ను డౌన్‌లోడ్ చేసుకొని జనవరి 5 లోపుగా కాలేజీల్లో చేరాలని పేర్కొన్నారు. జనవరి 8 నుంచి క్లాసులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. 2023-25 విద్యా సంవత్సరంకు సంబంధించిన అడ్మిషన్లను పూర్తి చేయనున్నట్టు చెప్పారు.



నర్సాపూర్‌లో భూనిర్వాసిత రైతుల పాదయాత్ర

# కొండపోచమ్మ సాగర్ కెనాల్ ప్రాజెక్ట్‌ను రద్దు చేయాలి

### భూనిర్వాసితుల భూములను కాపాడాలంటూ రైతుల పాదయాత్ర

**నర్సాపూర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** కొండపోచమ్మ సాగర్ సంగారెడ్డి కెనాల్ మెయిన్ ప్రాజెక్ట్ కాలువ రిచ్ 2 కాలువ పనులు రద్దు చేయాలని. భూసేకరణ నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల రైతులు కాళేశ్వరం బాధితుల భూసాదన కమిటీ అధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలుద్దాం భూములను కాపాడుదా మన్న కార్యక్రమంలో భాగంగా సోమవారం పలు గ్రామాల రైతులు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర మండల పరిధిలోని పెద్ద చింతకుంట శివారులోని జలహనుమాన్ ఆలయం వద్ద ప్రారంభమై హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వరకు కొనసాగనుంది. ఈ పాదయాత్రలో తిమ్మాపూర్, పిల్లుట్ల, బ్రాహ్మణపల్లి, గొల్లపల్లి లింగాపూర్, పెద్దచింతకుంట, చిన్నచింతకుంట గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. రైతులు మాట్లాడుతూ మా గ్రామాల నుండి వెళుతున్న కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్ట్ పనులు నిలిపి వేయాలని ప్రాజెక్ట్ ను పూర్తిగా రద్దు చేయాలన్నారు.

# మంత్రుల పేషీల్లో మునుపటి సిబ్బందికి బైబై

### పాతవారిని పక్కన పెట్టాల్సిందే

### పిఎ, ఓఎస్డీ, పిఆర్వోల నియమాకంలో ఆంక్షలు

### ముఖ్యమంత్రి కార్యాలయ పర్యవేక్షణలో రిక్రూట్‌మెంట్

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** ఇప్పటికే అధికారుల ప్రక్షాళన ప్రారంభించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తాజాగా మంత్రుల పేషీల్లో సిబ్బంది నియామకం విషయంలోనూ దృష్టి సారించింది. మంత్రుల కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది నియామకం విషయంలో పలు జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా మంత్రుల పేషీల్లో సిబ్బంది నియామకం పట్ల పలు ఆంక్షలు విధించింది. ఇష్టానుసారంగా సిబ్బందిని నియమించుకునే వీలు లేకుండా పరిమితిలు విధించింది. పర్సనల్ సెక్రటరీ (పీఎస్‌న), ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్‌డీ) నుండి పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (పీఆర్వో) వరకూ ఎవరిని నియమిస్తున్నా ముందు ముఖ్యమంత్రి కార్యాలయం అనుమతి తప్పనిసరి చేసింది. సీఎం కార్యాలయ అధికారుల పర్యవేక్షణ, అనుమతిని తప్పనిసరి చేసింది. మంత్రులు సిఫారసు చేసిన వారిపై అవసరమైతే ఇంటిలిజెన్సీతో విచారణ చేయించిన తదుపరే వారిచ్చే నివేదిక ఆధారంగా ముఖ్యమంత్రి కార్యాలయం సంబంధిత సిబ్బందికి అనుమతిని ఇవ్వనుంది. గత ప్రభుత్వంలో మంత్రుల వద్ద పని చేసిన వారినెవరినీ ప్రస్తుత మంత్రులెవరూ నియమించు కోరాదని సీఎం కార్యాలయం నుండి అంతర్గతంగా స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. ప్రధానంగా గత ప్రభుత్వంతో సన్నిహిత సంబంధాలు కలిగిన వారు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని నిర్ణయించింది. గత ప్రభుత్వ హయంలో పలువురు మంత్రుల పీఏ, పీఎస్, పీఆర్వోలపై విమర్శలు వచ్చాయి. సీఎం పీఏగా అజిత్‌రెడ్డిని ఉన్నపళంగా పక్కన పెట్టారు. సీఎం పీఆర్వో విజయకుమార్ అకస్మాత్తుగా రిజైన్ చేశారు. అదేవిధంగా మంత్రుల పేషీల్లో మియాపూర్ భూ కుంభకోణంలో పీఎస్ పాత్ర, మరో మంత్రి పేషీలో పనిచేసిన హారీష్, అశోక్‌లను క్యాసినో కేసులో ఈ డీ విచారించడం, ఇంకో మంత్రి పీఆర్వో సెటిల్‌మెంటలు వంటి పలు సంఘటనలు గత ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చాయి. అటువంటి సంఘటనలు ప్రస్తుత ప్రభుత్వంలో పునరావృతం కాకుండా ఉండేలా చర్యలు తీసుకుంటోంది. అంతేకాకుండా మంత్రుల కార్యాలయాల్లో జరిగే కార్యకలాపాలను ప్రతిక్షాలకు లీక్ చేసేవారు, ఇతర పార్టీల సానుభూతి పరులకు ఎక్కడా చోటు లేకుండా సిబ్బంది నియామకం పట్ల ఆచి తూచి నిర్ణయం తీసుకోవాలని సూచనలు చేసినట్లు సమాచారం. మంత్రుల వద్ద పనిచేసేందుకు ఆసక్తి చూపే అధికారులు, సిబ్బంది పట్ల జాగరూకతతో, వారి గుణగణాలు, చివరకు వారి కుటుంబ సభ్యుల వివరాలను కూడా సేకరించాల్సి ఉంటుంది. ప్రతీ మంత్రీ తమ పేషీల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది వివరాలను ముందుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి విధిగా పంపాల్సి ఉంటుంది. ఇంటిలిజెన్సీ వర్గాల నుండి రిపోర్టు తెప్పించుకుని వాటిని పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాతే వారి నియామకం పట్ల తుది నిర్ణయం తీసుకోనుంది.

### లిఫ్ట్ ఇస్తానని మాయమాటలు చెప్పి

# యువతిపై అర్ధరాత్రి సామూహిక అత్యాచారం



నిందితుల వివరాలను వెల్లడిస్తున్న ఏసిపి జైపాల్‌రెడ్డి

### ఐదుగురు నిందితుల అరెస్టు, రిమాండ్

**హైదరాబాద్ (తార్నాక), డిసెంబరు 18, ప్రభాతవార్త:** తార్నాకలో లిఫ్ట్ పేరిట ఓ యువతిపై ఐదుగురు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ సంఘటన లాలాగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ నెల 7న ఘటన జరిగినా పోలీసులు గోప్యంగా ఉంచారు. ఘటన గురించి ఈస్ట్‌జోన్ ఏసిపి జయపాల్‌రెడ్డి, సిఐ మధులత తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 7న అర్థరాత్రి లాలాగూడ రైల్వేక్వార్టర్స్ వద్ద లాలాపేట్‌కు చెందిన ఓ యువతి ఒంటరిగా నడుచుకుంటూ వెళుతుండగా ఆమె వద్దకు లాలాపేటకు చెందిన బర్నా ఏసు (32) ఆక్టివాపై వచ్చి తాను డ్రాప్ చేస్తానంటూ మాయ మాటలు చెప్పడమే కాకుండా తార్నాకలో దింపుతానని లిఫ్ట్ ఇచ్చాడు. అయితే ఆమెను మాటల్లోపెట్టి ప్రశాంత్‌నగర్‌లోని రైల్వే క్వార్టర్స్ ప్రాంతం లోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. వెంటనే తన స్నేహితులైన మల్కాజిగిరి చెందిన సేతు మధుయాదవ్ (31), మౌలాలి ప్రంశాంత్‌నగర్‌కు చెందిన సిరిగిరి ప్రశాంత్‌కుమార్ అలియాస్ మిల్కీ బాయ్(20), పస్తం తరుణ్ కుమార్ అలియాస్ పూరి(20), ఉప్పుగూడకు చెందిన కేజోజు రోహిత్ అలియాస్ టక్కర్ కిట్టు(19)లను ఫోన్‌చేసి రప్పించుకున్నాడు. ఆ తర్వాత ఆమెపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. అనంతరం నిందితులు ద్విచక్రవాహనంపై ఆమెను తార్నాకలో వదిలిపెట్టి వెళ్లారు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించారు. దీంతో బాధితురాలు భయం తో మిన్నకుండిపోయింది. అయితే కుటుంబసభ్యులు ఆమె అన్య మనస్కంగా, మూభావంగా ఉండటంతో గమనించి ప్రశ్నించగా అసలు విష యం బయటపడింది. దీంతో బాధితురాలి కుటుంబసభ్యులు వెంటనే లాలాగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే పోలీసులు 10 రోజుల తరువాత నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. విలేకరుల సమావేశంలో డిఐ ప్రభాకర్, ఎస్సైలు నాగరాజు, సాహెద్ పాష, ప్రకాశ్ రెడ్డి, ఆంజనేయులుతోపాటు క్రైం సిబ్బంది పాల్గొన్నారు.

# కాల్వపల్లి గ్రామమంతా వింత వ్యాధి?

### భయాందోళనలో గ్రామస్తులు...

### ఒకరికి వస్తే ఇంట్లో అందరికీ వచ్చినట్టే

### ముందు జ్వరం, కీళ్లవాపు, దురద, నొప్పులు

### గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు?

**గరిడేపల్లి, డిసెంబరు 18, ప్రభాతవార్త :** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని కాల్వపల్లి గ్రామంలో అంతుచిక్కని వ్యాధి కలవరం సృష్టిస్తుంది. గ్రామంలోని ఒక వీధిలో మొదలైన ఈవింత వ్యాధి 20రోజులలో గ్రామం మొత్తం వ్యాపించింది. దీంతో గ్రామస్తులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈవ్యాధి ఇంటిలో ఒకరికి వస్తే చాలు ఇంటిల్లిపాది వ్యాపిస్తుంది. దీంతో గ్రా మస్తులు ఏం చేయాలో పాలుపోని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. జ్వరంతో మొదలయ్యి రెండు రోజుల్లో జ్వరం తగ్గి అనంతరం కీళ్ల వాపు, విపరీతమైన నొప్పులు వస్తున్నాయని, ఈకీళ్లవాపు నొప్పులు వచ్చిన వారిలో కొంతమంది నడిచే పరిస్థితి కూడా లేదని గ్రామస్తులు తెలిపారు. స్థానిక ఆర్‌ఎంపిలతో పాటు హుజూర్‌నగర్, కోదాడు, ఖమ్మం ఆసుపత్రులకు వెళ్లి చికిత్స చేయించుకున్నప్పటికి పలితం లేదని, ఇరవై రోజులైనా నొప్పులు తగ్గటం లేదని తెలిపారు. విషయం తెలిసిన వైద్య బృందం ఒకరోజు క్యాంపు నిర్వహించి రక్తనమూనాలు సేకరించా రు. అయితే రక్త పరీక్షల్లో ఏమి తేలలేదని, కేవలం వైరల్ ఫీవర్ అంటున్నారని గ్రామస్తులు తెలిపారు. అయితే ఒకరితో మొదలయ్యి నేడు ఊరంతా పాకిందని దాదాపు గ్రామంలో ఈవ్యాధి సోకని వారు ఎవరులేరని మాజి స ర్పంచు సూరయ్య తెలిపారు. ఈవ్యాధి సోకిన వారిని ఎవరైన చూసేందుకు వస్తే వారికి కూడా వ్యాపిస్తున్న విషయాన్ని గమనించినట్లు ఆయన తెలిపారు. అదే గ్రామానికి చెందిన సత్యనారాయణ అనే బస్సు డ్రైవర్ ఈవ్యాధి బారిన పడి 20రోజులయ్యిందని ఖమ్మం ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకున్నట్లు తెలిపారు. అక్కడ రక్త పరీక్షలో వైరల్ జ్వరంగా తేలినట్లు వైద్యులు తెలిపినట్లు చెప్పారు. అయితే జ్వరం తగ్గిన అనంతరం భరించలేనంత కీళ్ల నొప్పులు, వాపులు, దురద వసుందని జ్వరం తగ్గి 20 రోజులు దాటినా ఇప్పటికి కీళ్ల నొప్పులు తగ్గలేదని తెలిపారు.



కాల్వపల్లిలో ఈ వ్యాధి సోకి వాపుతో ఒక వ్యక్తి కాళ్లు

**మండల వైద్యాధికారి వివరణ**

మండలంలోని కాల్వపల్లిలో ఈరకమైన వ్యాధి సోకిన విషయం వాస్తవమేనని తెలిపారు. ఈవిషయం తెలిసిన వెం టనే అప్రమత్తమై గ్రామంలో రక్త నమూనాలు సేకరించినట్లు తెలిపారు. అయితే రక్త పరీక్షల్లో డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా లాంటి వ్యాధులున్నట్లు తేలలేదని తెలిపారు. ఈవిషయాన్ని జిల్లా వైద్యాధికారులకు తెలియచేసినట్లు తెలిపారు. కాల్వపల్లిలో మంగళ వారం నుంచి మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# ధరణికి దిద్దుబాటు ప్రారంభం

## సమస్యల శాశ్వత పరిష్కారంపై దృష్టి సారించిన సర్కారు

## పరిష్కారం నోచుకోని 2.31 లక్షల దరఖాస్తులు

## రెవెన్యూ కంప్యూటరీకరణలో ప్రభుత్వ తప్పులకు

## ఫీజుల రూపంలో దండగ చెల్లిస్తున్న భూయజమానులు

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి లోపాలను దిదుబాటు చేయడానికి శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భూ సమస్యలను తక్షణ పరిష్కారం చేయడానికి ధరణి వ్యవస్థలోని లోటుపాట్లను సవరిస్తూ శాశ్వత పరిష్కారం చేయాలనే సంకల్పంతో నిర్ణయాలు తీసుకుంటున్నారు. ధరణిపై సమగ్ర నివేదిక అందజేయాలని రెవెన్యూ ఉన్నతాధికారులను రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రెవెన్యూ అధికారులు జిల్లావారిగా ధరణి ఫిర్యాదులు పరిష్కారంకు నోచుకోకుండా ఆగిపోయిన దరఖాస్తుల వివరాలను సేకరిస్తోంది. ధరణి కారణంగా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది రైతులు, భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో చేర్చడమే కాదు మేం అధికారంలోకి రాగానే ధరణిని రద్దు చేస్తామని ప్రకటించింది. పక్షం రోజుల క్రితం ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న రేవంత్‌రెడ్డి రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు ,ఇతరశాఖల మంత్రులు, రెవెన్యూ అంశాలలో నిష్ణాతులైన వారితో సమీక్షా సమావేశం నిర్వహించారు, ధరణి అమలు అవుతున్న తీరు అధికారగణం వివరించగా, క్షేత్రస్థాయిలో భూయజమానులకు ఎదురవుతున్న అనుభవాలు ఇబ్బందులు రెవెన్యూ అంశాలలో నిష్ణాతులైన నిపుణులు వివిధ ప్రజారాశుల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ముఖ్యమంత్రికి వివరించారు. ధరణి వల్ల భూయజమానులకు ఏఏ అంశాలలో సమస్యలు తలెత్తాయో వాటిని ముందుగా వర్గీకరించాలని ఆయా మాడ్యుల్‌లో ఎన్ని ఫిర్యాదులు వచ్చాయనే గణాంకాలు తయారించాలని ముఖ్యమంత్రి అధికారులను కోరడంతో ఇపుడు రెవెన్యూ అధికారులు ఆదిశగా కసరత్తు ప్రారంభించారు. కోర్టువాజ్యాలలో ఉన్న భూములు, పివోబి జాబితాఉన్న భూముల వివరాలు గ్రామాల యూనిట్‌గా మొదటిదశలో రెండో దశలో మండలాల వారీగా సేకరిస్తున్నారు. స్లాట్ బుక్ చేసుకొని ఫీజులు చెల్లించి రిజిస్ట్రేషన్ రద్దు చేసుకున్నవారు ఎంతమంది ఉన్నారు అనే అంశంపై రెవెన్యూ అధికారులు సమాచారం సేకరణ చేస్తున్నారు. వారికి డబ్బులు తిరిగి చెల్లించారా ఏమైనా పెండింగ్‌లో పెట్టారా అనే అంశంపై కూడా రెవెన్యూ అధికారులు ముఖ్యమంత్రికి సమాచారం అందించేందుకు సమాచారం సేకరిస్తున్నారు. ధరణికి ముందు, ధరణికి తరువాత ఉన్న అసైన్డ్ భూమి, భూదాన్,ఎండోమెంట్ వక్ఫ్‌భూములు, పివోబి, ఎవాక్యు ప్రాపర్టీ భూములను గుర్తిస్తున్నారు. ప్రభుత్వ భూములు, వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలను సేకరించే పనిలో రెవెన్యూ అధికారులు తలమునకలై ఉన్నారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు పరిష్కరించారనే అంశంపై కూడా వారు కసరత్తుచేస్తున్నారు.

**సాంకేతిక అంశాల లోపాల వల్ల 2.31 లక్షల దరఖాస్తులు పెండింగ్**

ధరణి పోర్టల్‌లో ఒకటి నుంచి 33 సాంకేతిక అంశాలు (టెక్నికల్‌మాడ్యూల్స్) ఉన్నాయి. 33 సాంకేతిక అంశాలలో ఉండే లోపాల కారణంగా 2.31 మందికి భూమి యాజమాన్య హక్కులు దక్కకుండా అడ్డుపడుతున్నాయి. ఒకలక్షా 80వేల ఎకరాల భూములకు సంబంధించి డిజిటల్ సంతకాల కోసం భూయజమానులు పడిగాపులు కాస్తున్నారు. ధరణి అమలులోకి రాకముందు 75 రకాల అంశాలపై సమస్యలు ఉండేవి. ధరణి అమలులోకి వచ్చాక భూమి సమస్యల సంఖ్య 130కి పెరిగింది రెవెన్యూ అధికారులు, రెవెన్యూ నిష్ణాతులు అంటున్నారు. సాదాబైనామా రాసుకొని రిజిస్ట్రేషన్ కోసం వేచి వున్నవి 9.5శాతం ఉన్నాయి. సాదాబైనామా అంశంను పరిష్కరించేందుకు ధరణి పోర్టల్‌లో అవకాశం లేకుండా పోయింది. ఆర్వోఆర్ 2020 చట్టంలో చిన్నపాటి సవరణ చేస్తే వీరి నిరీక్షణకు శుభం కార్డు పడే అవకాశం వుందని భూములకు సంబందించిన అంశాలపై నైపుణ్యం ఉన్న లాయర్ సునీల్ కుమార్ అభిప్రాపడుతున్నారు. ప్రస్తుతం ధరణి ఆన్‌లైన్‌లో నమోదైన భూముల వివరాలు, యాజమానుల పేర్లు,ప్రభుత్వ ప్రైవేటు సంస్థలకు సంబంధించిన సమాచారానికి పూర్తిస్థాయిలో బాధ్యులు ఎవరు అన్న ప్రశ్న తలెత్తుతోంది. వీటికి సంబంధించిన మాన్యువల్ రికార్డులు లేకపోవడంతో ఎప్పుడైనా ఈ సమస్యలు రావొచ్చని భూసంబంధిత నిపుణులు వాదిస్తున్నారు. ఒకరి భూమి మరోకరి పేరుపై నమోదై పట్టాదారు పాస్‌బుక్‌పొందితే ఆ పాస్ బుక్ రద్దు చేసే అధికారం ఏ అధికారికి లేదు. బాధితుడు కేవలం కోర్టుకు వెళ్ళి న్యాయం తెచ్చుకోవాలి.

**ఎమ్మార్వో స్థాయిలో పరిష్కారం అయ్యేదాని సిసిఎల్ఎ వరకు..**

గోటితో పోయాదానికి గొడ్డలి తెచ్చినట్లు మన ధరణి దాపురించింది. ఎమ్మార్వో స్థాయిలో పరిష్కారం అయే అంశాలకు కూడ సిసిఎల్ఏ గడపను తొక్కేలా మన తుక్లక్ పాలకుల విధానం మాడంతో గ్రామీణ రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సర్వేనంబర్ మిస్సింగ్, ఎక్స్‌టెన్షన్ కరెక్షన్ చేయాలంటే ఆ ఫైలు సిసిఎల్ఏ వరకు వెళ్ళాల్సి వస్తోంది. డిజిటల్ పాస్‌బుక్ మొదటి పేజిలో తప్పులు సరిచేయించుకోవాలంటే కలెక్టర్‌ను ఆశ్రయించాలి. భూయజమానులు నెలల తరబడి వీటిని పరిష్కరించుకోలేక ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారు. ప్రతి సమస్య పరిష్కారానికి చార్జీలు చెల్లించుకోవడం కూడా తలుగుదండుగగా మారింది. రికార్డులు కంప్యూటరీకరణ సమయంలో ప్రభుత్వం చేసిన తప్పులకు రైతులు భూ యజమానులు ఫీజులు చెల్లించి ఫిర్యాదులు చేసుకోవడం బాధకరంగా మారింది.

# కాళేశ్వరం కూలిపోవడానికి కారణమైన ఎవరినీ వదలం

## నాణ్యతాప్రమాణాలు పాటించని ప్రాజెక్టుతో ప్రజాధనం వృధా

## ఎల్‌అండ్‌టి ప్రతినిధులపై మంత్రి ఉత్తమ్ ఆగ్రహం



సచివాలయంలో సోమవారం నీటిపారుదల అధికారులు కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాంట్రాక్టరు సంస్థ ఎల్‌అండ్‌టి ప్రతినిధులతో సమీక్ష చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌లో భాగమైన మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోవడానికి కారణమైన ఎవ్వరిని వదలమని ఎల్ అండ్ టి సంస్థ మరమ్మ తులు చేయాల్సిన బాధ్యత నుంచి తప్పించు కోలేరని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బిఆర్ అంబేద్కర్ సచివాల యంలో సోమవారం నీటిపారు దల అధికారులు కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాంట్రాక్టరు సంస్థ ఎల్ అండ్ టి ప్రతినిధులతో సమావేశమైనారు.
అంతపెద్ద ప్రాజెక్టులో నాసిరకంగా పనులు చేయడం ప్రజాధనం వృధాచేయడమే అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యతా ప్రమాణాలు ఎప్పటి కప్పుడు పర్యవేక్షించడకుండా క్వాల్టీ కంట్రోల్ అధికారులు ఏం చేశారని మంత్రి ఉత్తమ్‌రెడ్డి నిలదీశారు. మేడిగడ్డ కుంగుబాటులో మా ప్రమేయం లేదని ఏదో ఒక లెటర్ అధికారి ఇచ్చి తప్పించుకోవాలని చూస్తే మేం చేతులు ముడుచుకొని చూస్తామని అనుకుంటున్నారా అని ఎల్ అండ్ టి గ్రూప్ డైరెక్టర్ దేశాయిని మంత్రి ఉత్తమ్ గడగడలా డించాడు. డైరెక్టర్ దేశాయివైపవు చూస్తూ మంత్రి ఉత్తమ్ ఆగ్రహంగా మాట్లాడుతూ 'ఎల్ అండ్ టి సంస్థ మరమ్మతుకు ఎంత వ్యయం అవుతుందో అంత భరించాల్సిందే ఒక్క పైసా కూడా ఇచ్చేది లేదు' అని ఖరాఖండిగా అన్నారు.అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టు ఏజన్సీలను కూడా పిలిచి మాట్లాడాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తప్పులు చేసిన వారు తప్పించుకోవాలని చూస్తే న్యాయపరంగా చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఈ యేడాది ఎపి విద్యార్థులకు ఉన్నత విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు కొనసాగుతాయా?

## వచ్చే యేడాది జూన్ 2తో ముగియనున్న 10 సంవత్సరాల ఉమ్మడి కాలపరిమితి

## ప్రభుత్వ నిర్ణయంతోనే ఎంసెట్‌తోపాటు ఇతర కోర్సుల్లో ప్రవేశాలకు అనుమతి

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రం ఏర్పడి జూన్ 2, 2024తో 10 సంవత్సరాలు పూర్తవుతుంది. దీంతో ఇప్పటి వరకు కొనసాగిన ఉమ్మడి ప్రవేశాల కాల పరిమితి ముగియనుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. అప్పటి నుంచి విభజనచట్టంలో భాగంగా 10 సంవత్సరాలపాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య సంస్థల్లో ఉమ్మడి అడ్మిషన్లకు అవకాశం కల్పించారు. అదికాస్త వచ్చే ఏడాది జూన్ 2తో కాలపరిమితి ముగియనుంది. అయితే కాలపరిమితి ముగిసిన తరువాత కూడా అదే విధానాన్ని కొనసాగిస్తారా? లేకపోతే మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్ల లాగా కేవలం తెలంగాణ విద్యార్థులకు మాత్రమే స్థానికంగా 100 శాతం అడ్మిషన్లను చేపడతారా? అనేది ప్రభుత్వం నిర్ణయం తీసుకోవల్సి ఉంది. ప్రభుత్వం నిర్ణయం తీసుకుని స్పష్టత ఇస్తేనే వచ్చే ఏడాది రాష్ట్రంలోని వివిధ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షల్లో రిజర్వేషన్లను కొనసాగించడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం అవకాశం ఇవ్వకపోతే కేవలం తెలంగాణ విద్యార్థులకు మాత్రమే అవకాశాలు ఉంటాయి. అయితే ప్రభుత్వ నిర్ణయం ప్రవేశ పరీక్షలైన ఎంసెట్, లాసెట్, ఎడ్‌సెట్, ఐసెట్ వంటి కామన్ ఎంట్రన్స్‌ల నోటిఫికేషన్ వెలువడే కంటే ముందే ప్రకటించాల్సి ఉంటుంది. లేదంటే ప్రభుత్వం నిర్ణయం ప్రకటించిన తరువాత నోటిఫికేషన్లను జారీ చేయాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు కొనసాగిన రిజర్వేషన్లను అమలు చేస్తారా? లేదా? అనేది స్పష్టత ఇవ్వాల్సి ఉంటుంది.

# 20 యేళ్ల క్రితంనాటి పెళ్లి ఫొటోను షేర్ చేసిన కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 18:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ తన భార్య శైలిమకు సోషల్ మీడియా అనుసంధాన ఎక్స్(ట్విట్టర్) వేదికగా 20వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మ ఈ మేరకు సోమవారం సాయంత్రం ట్వీట్ చేశారు.
నా ప్రియమైన భార్యకు 20వ వివాహ వార్షిక శుభాకాంక్షలు.... ఈ రెండు దశాబ్దాలుగా తనకు మద్దతుగా నిలిచినందుకు... తనకు ఇద్దరు అందమైన పిల్లలను అందిం చినందుకు... అలాగే ఈ ప్రయాణంలో గొప్ప భాగస్వామిగా ఉన్నందుకు ధన్యవాదాలు అని పేర్కొన్నారు. ఈ ప్రయాణం ఇలాగే కలకాలం కొనసాగాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా 20 ఏళ్ల క్రితం నాటి పెళ్లి ఫోటోను, తన ఇద్దరు పిల్లలు,భార్యతో కలిసిన మరో ఫోటోను షేర్ చేశారు.

# ఎస్ఐ సతీష్ రెడ్డి దెబ్బల వల్లే సూర్యనాయక్ మృతి

## పౌర హక్కుల సంఘం నిజనిర్ధారణ



**చింతపల్లి, ప్రభాతవార్త:** డిసెంబర్ 10 ప్రపంచ మానవ హక్కుల దినం నాడే కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నల్గొండ జిల్లా, చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో సూర్యానాయక్‌ను ఎస్ఐ సతీష్‌రెడ్డి కొట్టి చంపాడనే అనే వార్త అన్ని పత్రికలో ప్రముఖంగా వచ్చింది. ప్రతిపక్ష బిఆర్ఎస్ నాయకులు కూడా ఈ మరణంపై కస్టోడియల్ మరణంగా ఆరోపణలు చేసారు. దీనిపై పౌర హక్కుల సంఘం రాష్ట్ర కమిటీ, హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం చింతపల్లి మండలంలో పర్యటించి నిజనిర్ధారణను నిర్వహించారు. నిజనిర్ధారణ బృందం చింతపల్లి మండలం మృతుడి స్వగ్రామమైన పాలెం తండా గ్రామంలో పర్యటించి, గ్రామస్తులతో సూర్యానాయక్ కుటుంబ సభ్యులతో కలిసి, విషయసేకరణ చేసింది. పాలెం తండాలో ఉన్న వారి భూమి, ఆస్తి తగాదాల విషయంలో సూర్యానాయక్ తమ్ముడైన భీమానాయక్ మధ్య వివాదం చోటుచేసుకోగా చింతపల్లి పోలీసులు ఎస్సై సతీష్‌రెడ్డి నాయకత్వంలో పంచాయితీ నిర్వహించే ప్రయత్నం చేశారు. అన్న సూర్యా నాయక్ కుటుంబసభ్యులందరూ హైదరాబాద్‌లోని బాలాపూర్‌లో నివసిస్తున్నందున వారిని వెంటనే రమ్మని వారం రోజులూ వేధిస్తున్నారు. కానీ పనుల ఒత్తిడిల వలన డిసెంబర్ 10న మధ్యాహ్నం 2 గంటల సమయంలో పోలీస్ స్టేషన్‌కు చేరుకొని, 2 గంటలుగా వేచి చూస్తున్నప్పటికి సమయం 4 అవుతున్నా, ఆరోపణ చేసిన తమ్ముడు భీమానాయక్ గానీ, రమ్మని ఫోన్ చేసి వేధించిన ఎస్ఐ సతీష్‌రెడ్డి గానీ పోలీస్ స్టేషన్‌కు రాలేదు. చివరికి అడగగా అడగగా అసహనం కూడా వ్యకనం చేయగా ఎస్ఐ సతీష్ రెడ్డి పోలీస్ స్టేషన్‌కు వచ్చి, మేము పిలిచిన వెంటనే రాకపోగా 2 రోజుల తర్వాత పోలీస్ స్టేషన్‌కు వచ్చి, పైగా మమ్మల్నే నిలదీస్తారా అంటూ వస్తూనే ఎస్సై సూర్యానాయక్ పెద్దకొడుకైనా రాజేష్‌పై భౌతిక దాడి చేసాడు. దానిని ఆపడానికి మధ్యలోకి వెళ్లిన తండ్రి సూర్యానాయక్‌పై కూడా సున్నితమైన భాగాలలో పిడిగుద్దులు గుద్దడం, అంతేకాక మెడపై విపరీతంగా కొట్టడంతో అక్కడికక్కడే కుప్ప కూలిపోయాడు. దీనితో తండ్రి సూర్యానాయక్‌ను తీసుకొని, అతని కుటుంబ సభ్యులందరూ చింతపల్లిలోని ప్రైవేట్ హాస్పటల్‌కు తీసుకెళ్లారు. కానీ అప్పటికి ఆగని వాంతులని చూసి, పడిపోతున్న పల్స్‌ను చూసి, సీరియస్‌గా భావించి, ప్రభుత్వ హాస్పిటల్‌కి తీసుకెళ్లాలని సూచించాడు.
దానితో సూర్యానాయక్ కుటుంబ సభ్యులందరూ దేవరకొండలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో కూర్చోని డాక్టర్ పరీక్షిస్తున్న సమయంలోనే పడిపోయాడు. అప్పటికే శ్వాస ఆగిపోయిందని ప్రభుత్వ వైద్యులు నిర్ధారించారు. సూర్యానాయక్ కుటుంబసభ్యులు, బంధువులు మీడియా ముందు చెప్పిన విషయాలే మా కమిటీ ముందు పునరుద్ఘాటించారు. ఏమి రాయని తెల్ల పేపర్‌పై సూర్యానాయక్ పెద్ద కొడుపు రాజేష్ సంతకాలను బలవంతంగా తీసుకున్నారు. డిసెంబర్ 10 సూర్యానాయక్ మరణిస్తే, 11న ఉదయం 8 గంటలకు పోస్టుమార్టం పూర్తి చేసి, శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. 10నాడు రాత్రే రాజకీయనాయకులతో, కుల సంఘాల పెద్దలతో, 50 ది పోలీసుల సమక్షంలో బలవంతపు చర్చలు కొనసాగించారు. శవం దహనం అయ్యేంతవరకు గ్రామంలో వందలాది పోలీసులు పహారాను కొనసాగించారు. గ్రామంలోని ప్రతి వాడలో మహిళా, పురుష పోలీసులను పహారాకు నియమించారు. సూర్యానాయక్ కుటుంబ సభ్యులను, ప్రధానంగా మహిళను కూడా ఎటూ కదలనీయకుండా మహిళా పోలీసులను నియమించారు. గ్రామంలో ఎవ్వరితో కూడా మాట్లాడనీయలేదు. ఈరోజు వరకు బాధితులకు ఎఫైఆర్ కాపీ ఆందించలేదు. సూర్యానాయక్ మరణంపై కుటుంబసభ్యులందరిని పూర్తిగా భయభ్రాంతులకు గురి చేసి, పోలీసులు తమకు వ్యతిరేకంగా ఎటువంటి వ్రాతపూర్వకమైన ఫిర్యాదు లేకుండా చేసుకున్నారు.

# పబ్‌లపై పోలీసుల వరుస దాడులు

## డ్రగ్స్‌ను గుర్తించేందుకు జాగిలాలతో తనిఖీ

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** జంట నగరాలలో డ్రగ్స్‌ను కట్టడి చేసేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్న పోలీసులు ఇందులో భాగంగా ఆదివారం రాత్రి బ ంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లోని పలు పబ్‌లపై దాడులు నిర్వహించారు. పబ్‌లు నిబంధనలకు లోబడి నడుస్తున్నాయా...? ఇక్కడకు వచ్చే వారికి డ్రగ్స్ సరఫరా జరు గుతుందా...? అనే అంశాలపై నిగ్గు తేల్చేందుకు పోలీసులు ఈ దాడులు నిర్వహించారు. పబ్‌లలో మాదకద్రవ్యాలను గుర్తించేందుకు తొలిసారిగా పోలీసు జాగిలాలను రంగంలో దించారు. పబ్‌లో అన్నిచోట్ల జాగిలాలు కలియ తిరిగాయి. అయితే పోలీసుల తనిఖీలో ఏ పబ్‌లోనూ మాదకద్రవ్యాలు వున్నట్లుగా తేలలేదు. ఈ సందర్భం గా పబ్ నిర్వాహకులకు పోలీసులు గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. పబ్‌లు నిబంధనలకు లోబడే పనిచేయాలని, మాదకద్రవ్యాల సరఫరా వుంటే కఠినంగా వ్యవహరిస్తామని పోలీసులు పబ్‌ల నిర్వాహకులను హెచ్చరించారు. కాగా పబ్‌ల నిర్వాహకులతో పోలీసు అధికారులు త్వరలో సమావేశం నిర్వహించి వారికి నిబంధనల గురించి వివరించే వీలుందని తెలుస్తోంది.

# ఇద్దరు ఐఎఎస్ అధికారుల బదలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 18:** రాష్ట్రంలో ఇద్దరు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఆయుష్ డైరెక్టర్ దాసరి హరిచందన మున్సిపల్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. పబ్లిక్ ఎంటర్‌ప్రైసెస్ శాఖ కార్యదర్శి కె.నిర్మలను జిఏడిలోని సర్వీసెస్ విభాగానికి బదిలీ చేశారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

# స్టాఫ్ నర్సు ఫలితాలు విడుదల

## 20లోపు అభ్యంతరాల స్వీకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 18:** తెలంగాణ ప్రభుత్వ స్టాఫ్ నర్సు పోస్టుల ఫలితాలు విడుదలయ్యాయి. 7,094 స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి గాను గత ఆగస్టు నెలలో నిర్వహించిన పరీక్షల ఫలితాలను మెడికల్ హెల్త్ సర్వీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటించింది. ఈ మేరకు టీఎస్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు వెబ్‌సైట్‌లో ప్రాథమిక జాబితాను అందుబాటులో ఉంచింది. ఫలితాల విషయంలో అభ్యర్థులు పొందిన పాయింట్లపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే బోర్డు దృష్టికి తేవాలని, ఈ నెల 20వ తేదీలోపు ఆన్‌లైన్‌లో అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు బోర్డు అధికారులు తెలిపారు.

# టాస్క్‌ఫోర్స్ డిసిపిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీబాల

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ నూతన డిసిపిగా శ్రీబాల సోమవారం సాయంత్రం బాధ్యతలు చేబట్టారు. ఇంతకు ముందు ఆమె రాచకొండ రహదారి భద్రతా విభాగం డిసిపిగా పనిచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం రాత్రి బదిలీ చేసిన ఎస్‌పి, అంతకు పైస్థాయి అధికారుల బదలీలలో శ్రీబాల కూడా వున్నారు. సిటీ టాస్క్‌ఫోర్స్ డిసిపిగా నెల రోజుల క్రితం ఎన్నికల సమయంలో నికితా పంత్ అనే మహిళా ఐపిఎస్ అధికారి బాధ్యతలు చేబట్టడం తెలిసిందే. ఆమె ను సర్కారు డిజిపి కార్యాలయానికి బదిలీ చేసి గ్రూప్ వన్ అధికారి అయిన నాన్ కేడర్ ఎస్‌పి శ్రీబాలను నియమించడం విదితమే. టాస్క్‌ఫోర్స్ బాస్‌గా నియమితులై న శ్రీబాలకు ఆ విభాగం అధికారులు స్వాగతం పలికారు. బాధ్యతలు చేబట్టిన తరువాత శ్రీబాల సిటీ కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి సహా ఇతర ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. కాగా టాస్క్‌ఫోర్స్ విభాగానికి వరుసగా రెండవసారి మహిళా అధికారి నియమించడం గమనార్హం.

# విధుల బహిష్కరణకు 'జూడా'ల నోటీసులు

**హైదరాబాద్ (గోషామహల్), డిసెంబరు 18 ప్రభాతవార్త:** గత మూడు నెలల నుంచి వైద్య విద్యార్థులకు స్టైపెండ్ ఇవ్వడం లేదని తెలం గాణలో జూనియర్ వైద్యులు మంగలవారం నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు ప్రభుత్వానికి వినతి పత్రం అందచేశారు. ఉస్మానియా ఆసుపత్రి లో కూడా జూనియర్ వైద్యులు కూడా ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ బి.నాగేంద ర్‌ను కలిసి సమ్మె నోటిసు అందచేశారు. ఆసుపత్రిలో సాధారణ వైద్యసేవలతోపాటు ఓపి సేవలను బహిష్కరించడం జరుగుతుందన్నారు. అత్యవసర సర్వీసులకు హాజరవుతా మన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైద్య, విద్యార్థులు, 10వేలమంది వరకు ఉంటారు.
గవర్నమెంట్ ఆసుపత్రుల్లో ఇంటర్న్‌షిప్ చేస్తున్న హౌస్‌సర్జన్లు, 2500, పిజి స్పెషాలిటి విద్యార్థులు జూనియర్ వైద్యులు 4000 మంది వరకు సీనియర్ రెసిడెంట్లు 1500ఉన్నారు. కాగా వైద్యం కోసం వచ్చే రోగు లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఉస్మానియా ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ బి.నాగేందర్ తెలిపారు.

# 'రైతు బంధు' కోసం ఎదురుచూపులు

## పంట సాగేదెలా అంటున్న అన్నదాతలు

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతు బంధు సొమ్ములు అందక పోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రైతు బంధు పెట్టుబడి సాయం రాక యాసంగి పంటల సాగు ఎలా చేయాలని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు రైతు బంధు చెల్లింపులు ప్రారంభించారు. గత ప్రభుత్వం ఇచ్చినట్లుగానే ఎకరానికి 5 వేల రూపాయలు చొప్పున యాసంగి పంటకు ఇవ్వనున్నట్లు కొత్త ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది.
ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో దాదాపు 7 వేల కోట్ల రూపాయలను జమ చేసేందుకు చర్యలు చేపట్టారు. అయితే ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదని రైతులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే కొన్ని చోట్ల రైతు బంధు కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. రాష్ట్రంలోని వరంగల్, నల్లగొండ, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల తదితర జిల్లాల్లో రైతు బంధు సొమ్ముల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట్, పర్వతగిరి, సంగెం, రాయపర్తి, ఐనవోలు తదితర మండలాల రైతులు తమకు ఇంకా పెట్టుబడి సాయం అందలేదని వాపోతున్నారు. యాసంగి పంటల సాగుకు అవసరమైన పెట్టుబడి లేక ఇబ్బందులు పడాల్సి వస్తోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విత్తనాలు, ఎరువులు కొనాలన్నా పైసలు లేక రైతు బంధు సొమ్ముల కోసం ఎదురు చూస్తున్నామని అంటున్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు గెలవడమే లక్ష్యం

## కాంగ్రెస్ పార్టీ దూకుడు

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోని వచ్చిన కాంగ్రెస్ పార్టీ అదే దూకుడుతో పార్లమెంట్ ఎన్నికల బరిలోకి దూకుతోంది. బిజెపి, బిఆర్ఎస్ పార్టీల కంటే ముందుగానే లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని ఛేదించేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. శాసనసభ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేందుకు చేసిన కృషికి రెట్టింపు శ్రమపడేందుకు సిద్ధపడుతోంది. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధాని పీఠంపై కూర్చోబెట్టాలన్న లక్ష్యంతో ఉన్న ఆ పార్టీ తెలంగాణలో ముఖ్యంగా దక్షిణాదిలో ఇండియా కూటమి మిత్రపక్షాలతో కలిసి అధిక స్థానాలు గెలుచుకోవాలనుకుంటోంది. రాష్ట్రంలో ఉన్న 17 పార్లమెంట్ స్థానాల్లో 2019 లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేవలం 3 స్థానాలకే పరిమితమైంది. ఆ ఎన్నికల్లో 9 లోక్‌సభ నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందగా, బిజేపి 4 నియోజకవర్గాల్లో , ఎంఐఎం ఒక స్థానం నుంచి విజయం సాధించాయి . వచ్చే మార్చి, ఏప్రిల్‌లలో జరిగే ఎన్నికల్లో మెజారిటి స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ఆ పార్టీ పావులు కదుపుతోంది. ఆ దిశలోనే పార్టీ అగ్ర నాయకత్వం ఇప్పటికే దిశానిర్దేశం చేసింది. ఎఐసిసి సూచనల మేరకు సోమవారం జరిగిన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటి( పిఎసి ) కూడా నిర్ణయం తీసుకుంది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మానిక్ రావు ఠాక్రే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఠాక్రేతో పాటు సిఎం ఎ రేవంత్ రెడ్డి కూడా పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపుపైనే నేతలకు మార్గనిర్దేశం చేశారు. ఈ సమావేశం అనంతరం పార్టీ పార్లమెంట్ పరిశీలకులను కూడా ఢిల్లీ నుంచి ఎఐసిసి ప్రకటించింది. పరిశీలకులు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కావడం విశేషం. అదేవిధంగా టిపిసిసి కూడా పార్లమెంట్ ఇంచార్జీలను ప్రకటించి వ్యూహాత్మకంగా మిగతా పార్టీల కంటె ముందున్నది. గత ఎన్నికల్లో నల్గొండ నుంచి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, భువనగిరి నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మల్కాజిగిరి నుంచి ఎ రేవంత్ రెడ్డి గెలిచారు. ఈ సారి ఎన్నికల్లో గెలిచే అభ్యర్థులకు ప్రాతిపధికగా చేసుకుని బరిలో దింపాలని నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. గత ఎన్నికలతో పోలిస్తే వచ్చే ఎన్నికల్లో మెజారిటి లోకసభ నియోజకవర్గాల్లో గెలుస్తామన్న ధీమాలో నేతలు ఉన్నారు. అయినప్పటికీ అతి విశ్వాసానికి పోకుండా వ్యూహాత్మకంగా ఎక్కువ స్థానాల్లో గెలవాలనే లక్ష్యంతో ఆ పార్టీ ఉంది. ఇప్పటికే ఎవరెవరిని ఏ నియోజకవర్గంలో దింపాలనే విషయంలో ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు చెబుతున్నారు.

# పెండింగ్ మిడ్‌మానేరు బాధితుల సమస్యలను పరిష్కరించండి

## ఎంపి సంతోష్, మాజీ సిఎం బంధువులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త** :తెలంగాణ రాష్ట్రం త్యాగాల పునాదుల మీద ఏర్పడిందని, గత ప్రభుత్వ నిర్వాహకం వల్ల దశాబ్దా కాలంగా ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారరని, వాటిని అధిగమిస్తూ ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా మీ పాలన కొనసాగా లని, ప్రజాస్వామ్యబద్ధంగా పని చేయాలని బిజెపి ఎంపి బండి సంజయ్‌కుమార్ సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినం దుకు అభినంధనలు తెలియజేస్తూ దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న మిడ్‌మానే బాధితుల సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాసారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం లో ఎన్నో ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న మిడ్ మానేరు ముంపు బాధితుల సమస్యలను, ప్రభుత్వం ఇచ్చిన హామీలను మీ దృష్టికి తీసుకుని వస్తున్నానని లేఖలో పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 17 సంవత్స రాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టు మిడ్



మానేరు అన్నారు. లక్షలాది ఎకరాలకు సాగునీటితో పాటు తాగునీటి అవసరాలను తీరుస్తుందనే భావనతో ప్రాజెక్టు ముంపు పరిధిలోని 12 గ్రామాల ప్రజలు ఇండ్లు, భూములు త్యాగం చేశారన్నారు. ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం 12,500 మంది బాధితులు ఉన్నారన్నారు. 2018 జూన్ 15న నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ ప్రాంతానికి వచ్చి మిడ్ మానేరు బాధితులకు ఐఏవై ఇండ్లకు బదులుగా డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మిస్తామని అందులో భాగంగా ఒక్కో బాధిత కుటుంబానికి రూ.5లక్షల నాలుగువేల రూపాయలు చెల్లిస్తామని హామి ఇచ్చారన్నారు. 12 గ్రామాల రైతులంతా సాగు భూమిని కోల్పోయిన నేపథ్యంలో నీలోజిపల్లి నుంచి నందిగామ, అగ్రహారం వరకు ఇండస్ట్రియల్ కారిడార్‌ను, స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీని ఏర్పాటుచేస్తామని హామి ఇచ్చారన్నారు. దీని ద్వారా వారిలో నైపుణ్యత పెంచి స్వయం ఉపాధి కల్పిస్తామని ప్రకటించారన్నారు. అదేవిధ:గా 2009 కొత్త గెజిట్ ప్రకారం 2015 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువతలకు ముంపు పరిహారం పట్టా ఇస్తానన్నారు. కానీ నేటి వరకు ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. రెండు సంవత్సరాల క్రితం మిడ్ మానేరు ముంపు బాధితుల కోసం కొదురుపాకలో నిర్వహించిన అఖిలపక్ష మహాధర్నాలో మీరు, మీతోపాటు నేను హాజరై ముంపు బాధితులకు సంఘీభావం తెలిపామన్నారు.

# తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు: నాని

నాని తాజా చిత్రం హాయ్ నాన్ని మంచి బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది.. వైర ఎంటర్‌టైన్‌మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందింది.. ఈచిత్రంతో శౌర్యన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.మృణాల్ ఠాకూర్ హీరోయిన్.. బేబి కియారా కీలకపాత్రలో నటించింది.. డిసెంబర్ 7న విడుదలైన అన్నివర్గాల నుంచి ప్రశంసలు అందుకుంది. ఈనేపథ్యంలో యూనిట్ బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్ జరిపింది... నాని మాట్లాడుతూ, ఇది చాలా స్పెషల్ ఫిల్మ్ అని అన్నారు. ఈచిత్రాన్ని ఇంత మంచిగా ఆదరించిన తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు అని తెలిపారు. టీం



అంతా కష్టపడి పనిచేసిందన్నారు.. తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ జర్నీ ఇంత అద్భుతంగా మొదలైనందుకు థాంక్స్ అన్నారు. నిర్మాత విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ, శౌర్య కథ చెప్పినపుడే ఏడ్పించాడని అన్నారు. చాలా ఎమోషనల్ అయ్యానని అన్నారు. నానిగారు వెంటనే ఓకేచేశారని తెలిపారు. ఆయనకు ధన్యవాదాలు అని తెలిపారు. దర్శకుడు శౌర్యన్ మాట్లాడుూత, మంచి హాయ్‌నాన్నలో భాగం కావటం ఆనందంగా ఉందన్నారు. నానిగారి వలనే ఇంత పెద్ద విజయం సాధ్యపడిందన్నారు. కార్యక్రమంలో ప్రియదర్శి, బేబీ కియారా, హేషం అబ్దుల్ తదితరులు మాట్లాడారు.

# రవితేజ 'ఈగల్' రిలీజ్ డేట్

మాస్‌మహారాజా రవితేజ, యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ఈగల్.. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కుతోంది.. చిత్రం వచ్చేఏడాదిలో విడుదల కానుంది.. ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.. టీజర్ విడుదల తర్వాత ఇటీవల విడుదలచేసిన ఈగల్ ఊరమాస్ ఆంథమ్ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. ఈసినిమాలో




రవితేజ మల్టి పుల్ షేడ్స్ ఉన్న పాత్రలో అలరించను న్నారు. అనుపమ పరమేశ్వర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. కావ్యథాపర్ మరో కథానాయిక.. నవదీప్, మధుబాల ఇతర పాత్రల్లో కన్పించనున్నారు.. టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. దావ్ జాంద్ సంగీతం అందిస్తున్నారు. 2024 సంక్రాంతి కానుకగా జనవరి 13న థియేటర్లలో విడుదల కానుంది.




నిహారిక కొణిదెల, వాట్ ది ఫిష్‌తో కమర్షియల్ కమ్ బ్యాక్ ఇస్తున్నారు.. ఇందులో ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. వరుణ్ కోరుకొండ ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో రూపొందుతోంది.. సిక్స్ సినిమాస్‌పై విశాల్ బెజవాడ, సూర్య బెజవాడ నిర్మిస్తున్నారు. ఈచిత్రాన్ని పాన్ ఇండియాతోపాటు ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసేందుకు ప్లాన్‌చేస్తున్నారు. ఫస్ట్‌లుక్‌లో నిహారిక చాలా స్టైల్‌గా నడుస్తూ కన్పించింది. ఎలిగెంట్ అవతార్‌లో మెరిసే వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. యాక్షన్, డ్రివెన్ పాత్రలో ఆమె పాత్ర ప్రేక్షకులను అద్భుతంగా అలరించబోతుందని దర్శకుడు తెలిపార్లు. శక్తికాంత్ కార్తీక్ సంగీతం అందిస్తున్నారు.

# వ్యవసాయ పట్టభద్రుడి ప్రేమకథ

ఆర్పిఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రాగుల ప్రసాదరావు, నిర్మాణ సారథ్యంలో వేణు గుడిపెల్లి దర్శకత్వం వహించిన యువరైతు స్వతంత్ర సినిమాలోని పాటను ప్రముఖ దర్శకుడు జాగర్లమూడి క్రిష్ తన ఫస్ట్ ఫ్రేం ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణ సంస్థలో మధుర ఆడియో ద్వారా విడుదల చేశారు.. ప్రభాకర్ దమ్ము సంగీత దర్శకత్వం వహించారు..క్రిష్ మాట్లాడుతూ, రైతుకి కన్న తల్లి, నేల తల్లి ఇద్దరూ ఒకటే అన్నారు . ఈపాట చాలా బాగుందని అభినందించారు.




వ్యవసాయ పట్టభద్రుడి అందమైన హృద్యమైన ప్రేమ కథని, వ్యవసాయాన్ని జోడించి తీసిన చిత్రమన్నారు. కార్యక్రమంలో నిర్మాత రాగుల ప్రసాదరావు, సంగీత దర్శకుడు ప్రభాకర్ తదితరులు మాట్లాడుతూ, ఇందులోని భావోద్వేగాలు అద్భుతమని, ప్రకృతికి దగ్గరగా తీసుకెళ్లే చిత్రమన్నారు.




# ఆచితూచి అడుగులు

స్టార్ భామ శ్రుతిహాసన్...మళ్లీ తన కెరీర్‌పై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది.. అందుకు ఆమె మానసికంగా కూడ ధృడపడిందని సమాచారం... అన్ని విషయాల్లోనూ ఆచితూచి అడుగులు వేస్తోంది.. అంతేకాకుండా గతంలో మారిదిగా కాకుండా మీడియాకు దొరక్కుండా ఉంటోందని అంటున్నారు. అవసరమైతే తప్ప అన్ని సందర్భాల్లోనూ మీడియా ముందుకు తీసుకురావటం లేదు.అంతేకాదు వ్యక్తిగత ఫొటోలు షేర్ చేయటం కూడ తగ్గించేసింది... ఏంచేసినా అన్నిటిని రహస్యంగా దాచేస్తోందని అంటున్నారు. వృతి, కెరీర్‌పరంగా కూడ అతే జాగ్రత్తలు తీసుకుంటోంది..

# 'డెవిల్' నుంచి 'దూరమే తీరమై..' లిరికల్ సాంగ్

డిఫరెంట్ మూవీస్‌తో తనదైన శైలిలో గుర్తింపు సంపాదించుకున్న హీరో నందమూరి కళ్యాణ్ రామ్.. తాజా చిత్రం డెవిల్.. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేకన నామా దర్శక,నిర్మాతగా ఈసినిమాను రూపొందించారు.. డిసెంబర్ 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఇదొక పీరియడ్ డ్రామా .బ్రిటీషువారు ఇండియాను పరిపాలించిన కాలానికి సంబంధించిన కథతో



తెరకెక్కిన సినిమా కావటంతో నాటి పరిస్థితులను ఆవిష్కరించేలా భారీగా సినిమాను చిత్రీకరిం చారు.. డెవిల్ సినిమా నుంచి విడుదలైన ట్రైలర్, పాటలు, టీజర్ ఆకట్టుకున్నాయి.. ఈనేపథ్యంలో సోమవారం మేకర్స్ ఈమూవీనుంచి దూరమే తీరమై. అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు.. సమీర భరద్వాజ్ ఈపాటను రాసి పాడటం విశేషం.. అభిషేకన పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తూ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, భాషల్లో రిలీజ్ చేస్తున్నారు.. హర్షవర్దన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్నారు.

# రావు రమేష్ 'మారుతినగర్ సుబ్రమణ్యం'

రావు రమేష్...తెలుగు ప్రేక్షకుల కు పరిచయం అవసరం లేని పేరు. తండ్రి దివంగత రావుగోపాలరావుకు తగ్గ తనయుడిగా, తనదైన డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల ను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఇపుడు ఓ సినిమాలో ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.. ఆయన టైటిల్ పాత్రలో పిబిఆర్ సినిమాస్, లోకమాత్రమే సినిమాటిక్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం మారుతినగర్



సుబ్రమణ్యం..నటి ఇంద్రజ కీలకపాత్రధారి, లక్ష్మణ్ కావ్య దర్శకుడు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రావు రమేష్ గారిని ఇప్పటివరకు చూసిన దానికన్నా పదిరెట్లు ఎక్కువ ఎంటర్‌టైన్ క్యారెక్టర్‌లో కన్పిస్తారన్నారు. చిత్రీకరణ పరవంగా ఆయన ఎంతో సహాయం చేశార న్నారు. తెలుగు ప్రేక్షకులకు ఈచిత్రం ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుందన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, హైదరాబాద్ పరిసన ప్రాంతాల్లో షూటింగ్ చేశామన్నారు..

# 'సలార్ సీజ్‌ఫైర్' రిలీజ్ ట్రైలర్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ టైటిల్ పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ సలార్ పార్ట్1 సీజ్ ఫైర్..ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో రూపొందింది.. ఈచిత్రం డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది.. సోమవారం ఏకర్స్ ఈ మూవీ నుంచి రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. ఇద్దరు పిల్లల మధ్య స్నేహం, వారు పెరిగి పెద్దయిన తర్వాత కాన్సార్ ప్రాంతానికి రాజు కావాలనుకున్న వాడిపై శత్రువులు దాడిచేస్తే



తన స్నేహితుడి కోసంప్రాణాలు పణంగా పెట్టి పోరాటం చేసే మరో స్నేహితుడు దేవా కథే.. సలార్ సీజ్‌ఫైర్. అని తెలుస్తోంది. ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. విడుదలైన ట్రైలర్, టీజర్, సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది. యాక్షన్ సినిమాగానే కాకుండా ఎమోషనల్ కంటెంట్ ఉంటుందని తెలుస్తోంది. నవంబర్ 22న విడుదల కానుంది.


# యదార్ధ సంఘటనల 'ఆపరేషన్ వాలెంటైన్'

సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్ గత ఏడాది విడుదలైన విజయవంతమైన చిత్రం మేజర్ ..తర్వాత మరో దేశభక్తి చిత్రం ఆపరేషన్ వాలెంటైన్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్, మానుషీ చిల్లర్ జంటగా నటిస్తున్నారు.. ఈచిత్రం మోషన్ టీజర్ గతవారం విడుదలైంది.. ప్రేక్షకుల ఉత్సాహాన్ని రెట్టింపుచేస్తూ సోమవారం ది ఫస్ట్ స్ట్రైక్ టీజర్‌ను విడుదల చేశారు.. శక్తి ప్రతాప్ సింగ్ హడా దర్శకత్వం వహిస్తున్నారు. హీరో వరుణ్‌తేజ్ కొన్ని పవర్‌ఫుల్ డైలాగులతోపాటు అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు. ఈ సినిమా కథ మన వైమానిక దళ హీరోల ధైర్యసాహసాలు, దేశాన్ని రక్షించటంలో వారు ఎదుర్కొనే సవాళ్ల నేపథ్యంలో ఉంటుంది.. నిజమైన సంఘటనల నుంచి ప్రేరణ పొంది ఆపరేషన్ వాలెంటైన్ రూపొం దుతోంది.. ఈ చిత్రం వచ్చేఏడాది ఫిబ్రవరి 16న తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది.



# అరాచకంగా ఉండే 'రాచరికం'

చిల్ బ్రోస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ ఈశ్వర్ నిర్మిస్తున్నచిత్రం రాచరికం.. విజయ్ శంకర్ హీరోగా అప్సరారాణి హీరోయిన్‌గా రాబోతున్న ఈ మూవీకి సురేష్‌లంకలపల్లి కథ, కథనం అందిస్తూ దర్శకత్వం వహిస్తునానరు. తాజాగా ఈసినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. తొలిసన్నివేశానికి నిర్మాత రాజ్‌కందుకూరి క్లాప్ ఇచ్చారు. నిర్మాత డిఎస్ రావు




కెమెరా స్విచ్చాన్‌చేశారు. నిర్మాత ఈశ్వర్ స్క్రిప్టును అందజేశారు. వెంగి సంగీతం అందిస్తున్నారు. దర్శకుడు మాట్లాడుతూ, రాచరికం అనే సినిమా.. గ్లింప్స్‌కు మంచి స్పందన వస్తోందన్నారు. సహకరించిన టీంకు థాంక్స్ అన్నారు.. నిర్మాత ఈశ్వర్ మాట్లాడుతూ, దర్శకుడు సురేష్‌తో ఆరునెలలుగా ప్రయాణం చేశానని, సినిమా అద్భుతంగా వస్తుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో విజయ్ శంకర్, అప్సరా రాణి, ప్రాచీ థాకర్, విజయ రామరాజు మాట్లాడారు.

# 'పిండం' విజయోత్సవం

ప్రముఖ హీరో శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం పిండం.. సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అయ్యారు. అవసరాల శ్రీనివాస్, ఈశ్వరీరావు ముఖ్యపాత్రల్లో నటించారు. ఈనెల 15న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలై ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటూ హిట్ టాక్ తెచ్చుకుంది.. ఈనేపథ్యలో యూనిట్ సోమవారం ప్రసాద్ ల్యాబ్స్‌లో విజయోత్సవ సభను జరిపారు. హీరో శ్రీరామ్ మాట్లాడుతూ, నిజాయితీగా పనిచేస్తే దాన్ని గెలిపిస్తారనే నమ్మకాన్ని మరోసారి అందించారన్నారు. 15ఏళ్ల తర్వాత తనకు సోలో విజయాన్ని అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు సాయికిరణ్ దైదా, నటుడు రవివర్మ, రచయిత కవి సిద్ధార్ధ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వృత్తి గొప్ప బాధ్యత..



ఉపాధ్యాయ వృత్తి ఉద్యోగం కాదు.. బాధ్యత అని నమ్మారామె. అందుకే బోధించడం, మార్కులొచ్చేలా చూడటంపైనే దృష్టిపెట్టలేదు. విద్యార్థులను ఇతర అంశాల్లోనూ ప్రోత్సహిస్తున్నారు. పేద కుటుంబాల పిల్లలను విదేశీబాట పట్టిస్తున్నారు. సంభాన రూపవతి.. ఆ ప్రయాణం ఆవిడ మాటల్లోనే..

విద్యార్థులను ఎంతసేపూ మార్కులంటూ పరుగెత్తిస్తే.. మానసిక వికాసం సాధ్యమయ్యేదెలా? వాళ్ల ఆలోచనా పరిధి ఎలా పెరుగుతుంది. దానిలో మార్పు తేవాలనుకున్నా. మాది మన్యం జిల్లా పాలకొండ. ఎంఎ బిఇడి చదివి, శ్రీకాకుళం గురుకుల పాఠశాలలో ఉపాధ్యానిగా పనిచేస్తున్నా. పాఠాలే కాదు ఎక్స్‌ట్రాకరిక్యులర్ యాక్టివిటీస్‌కీ ప్రాధాన్యమివ్వాలని నమ్ముతాను. అందుకే పిల్లలను వివిధ పోటీల్లో పాల్గొనేలా చూస్తా. 2016లో ప్రిన్సిపల్‌గా ఉన్నప్పుడు స్టెమ్ రంగాలపై వారిలో ఆసక్తి కలిగించాలని అటల్ టింకరింగ్ ల్యాబ్ మా కళాశాలకి వచ్చేలా చూశా. దీనిద్వారా కేంద్రప్రభుత్వం నుంచి నిధులతోపాటు అధునాతన సైన్స్ పరికరాలెన్నో వస్తాయి. వీటితో పిల్లలు ప్రాజెక్టులు చేయొచ్చు. సమాజంలో ఏ సమస్యనైనా సైన్స్ సాయంతో పరిష్కరించొచ్చనే ఆలోచన కలిగించడమే ఉద్దేశం. అంతేకాదు. ఏఐ, రోబోటిక్స్ వంటి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీలూ పరిచయమవుతాయి.

**టాప్‌లో.. తప్పకుండా.** జాతీయస్థాయిలో ఏటా ఏటిఎల్ మారథాన్ నిర్వహిస్తారు. దేశవ్యాప్తంగా 300 ప్రాజెక్టులను ఎంపిక చేస్తారు. మా విద్యార్థులు తయారు చేసిన. మురికి నీటిని మంచి నీటిగా మార్చడం, అంధులకు ప్రత్యేకమైన కుర్చీ, స్టిక్, రోబోలు వంటి సైన్స్ ప్రాజెక్కుటలెన్నో ఇక్కడ ఎంపికయ్యాయి. నేనెక్కడ పనిచేసినా మా స్కూలు టాప్ 20లో తప్పక ఉండేది. దీని ద్వారా ఎంపికైన మా విద్యార్థిని రష్యా వెళ్లడమే కాదు. రోబోటిక్స్‌లో 15 రోజుల శిక్షణతోపాటు అధ్యక్షుడు పుతిన్‌నీ కలిసింది. దేశవ్యాప్తంగా జరిగే సైన్స్ ఇంక్యుబేషన్, ఫెస్ట్‌లకీ తీసుకెళుతుంటా. 2016లో న్యూయార్క్‌లో నిర్వహించిన వరల్డ్ మేకర్‌ఫెయిర్‌లో 100 దేశాలు పాల్గొంటే మా పిల్లలు తయారు చేసిన రెండు రోబోలుఎంపికయ్యాయి. అమెరికా కొన్నేళ్లుగా కెనడీ లూగర్ యూత్ ఎక్స్ఛేంజ్ స్టడీ ప్రోగ్రామ్ నిర్వహిస్తోంది. దీనిలో 8 దశల్లో వడపోతలు ఉంటాయి. ఎంపికైన విద్యార్థి ఇతర దేశాలవాళ్లతో కలిసి ఏడాది అక్కడ చదువుకోవచ్చు. ఖర్చులన్నీ నీతిఆయోగ్ భరిస్తుంది. 9, ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులు పాల్గొనవచ్చు. నేను 2020లో సమన్వయకర్త అయినప్పటి నుంచీ మా పిల్లలను పంపిస్తున్నా. ఏటా కనీసం ఇద్దరు మా విద్యార్థులు ఉంటున్నారు. ఈ ఏడాదికి ఇద్దరు ఇప్పటికే ఆరోదశకు చేరుకున్నారు కూడా. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లోణాలు. సమాజానికి సాయపడే గుణం వంటివెన్నో పరీక్షిస్తారు. అన్ని స్కూళ్లలో పిల్లలకు కొన్ని అంశాలిచ్చి రాయమంటారు. దాని ద్వారా ఎంపిక చేసి, దరఖాస్తు చేయిస్తున్నాం. వారికి అవసరమైన శిక్షణనీ ఇప్పిస్తాం. ఇవేకాదు.. విద్యార్థుల ఆసక్తినిబట్టి ఆటలు, నృత్యం అన్నింట్లో ప్రోత్సహిస్తున్నా.

**పురస్కారాలెన్నో....** 30 ఏళ్ల సర్వీసు.. వరుసగా పదేళ్లు ఉత్తమ ఉపాధ్యాయినిగా నిలిచా. శ్రీమతి సావిత్రిబాయి పూలే. ముఖ్యమంత్రి ఎక్సలెన్స్ సహా పురస్కారాలెన్నో అందుకున్నా.



తొలిరోజుల్లో ఈవిడేంటి.. కూర్చోరు. కూర్చోనివ్వరు. ఏదో ఒక పోటీ అంటారు అనుకునేవారు. తర్వాతతర్వాత నా ఉద్దేశం అర్థం చేసుకొని టీచర్లంతా ముందుకొచ్చారు. మా విద్యార్థులకు కమ్యూనికేషన్, ఇంగ్లీష్, సైన్స్, మేథ్స్ ల్యాబ్‌లు ప్రారంభించాం. ఆసక్తి ఉన్నవారికి ఐఐటి, నీట్ శిక్షణతోపాటు కెరియర్ గైడెన్స్‌నీ ఇస్తున్నాం మా దగ్గరంతా పేద, కులీ కటుంబాల పిల్లలే. వాళ్ల అభివృద్ధి చెంది ఇంకొంతమందికి సాయపడే స్థాయిలో నిలపాలని నా కోరిక. అందుకే నన్ను నేను అప్‌డేట్ చేసుకుంటా. 150 వరకు ఆన్‌లైన్ కోర్సులు చేశా. టీచర్ ప్రొఫెషియన్సీ టెస్ట్ జాతీయ స్థాయిలో ఉంటుంది. ఏటా రాస్తుంటా, టీచర్లనూ రాయమంటా. నా దగ్గర చదివిన వారెందరో ఐఎఎస్, ఐపిఎస్, ఇంజినీర్లయ్యారు. ఆ సంతృప్తి కోసమే ఈ కష్టమంతా. ❑

# 3వ పాశురం

## తిరుప్పావై



ఓఙ్గియులగళన్ద ఉత్తమన్ పేర్పాడి
నాఙ్గళ్ నంపావెక్కు, చ్చాణ్ణినీరాడినాల్
తీఙ్గిన్టినాడెల్లామ్, తిఙ్గళ్
ముమారిపెయ్‌దు
ఓఙ్గుపెరుంశెన్నె లూడకయలుగళ
పూవ్వఙ్గువళైప్పోదిల్, పొఱివణ్డుకణ్ణడుప్ప
తేఙ్గాదేపుక్కిరున్దు, శీర్తములైపణ్ణి
వాఙ్గ. కుడంనిఱైక్కుం,
వళ్ళల్పెరుంపశుక్కళ్
నీఙ్గాదశెల్వం, నిఱైన్దేలో
రెమ్బావాయ్॥మూడవపాట

వామనునిగవచ్చి, వాయువేగమున ఎదిగి
అంబరంబున కెగసి, మూడులోకముల కొల్చి
దేవాదిదేవతలు సేవించు దేవుని
శ్రీహరిని కీర్తించి స్తోత్రములపాడి
శ్రీపాదసేవకై తీర్థమాడినోచ
అవనియంతయు దుర్భిక్షమంతరించు
నెలమూడువానలై పైరుపంటలు ఎదుగు
ఎర్రకలువలు విరయు, తుమ్మెదలు మురియు
పాలసంపద పెరుగు, లోకమున శాంతి పెరుగు
పరమేశ్వరుడు మెచ్చు, పరలోకములు మెచ్చు
ఇట్లు మన నోము మంచి ఫలమునిచ్చు.

**భావం:** బలి చక్రవర్తి వామనుడికి మూడడుగుల దానము ఇచ్చాడు. మూడు అడుగులతో మూడు లోకాలు తన పాదముతో కొలిచాడు వామనుడు. అతనిని మనము కీర్తించుదాము. నెలకు మూడు వానలు పడాలి. వరిచేలు బాగా పండాలి. చేపలు పుష్కలంగా ఉంటాయి. కలువ పూలు వికసిస్తాయి. తుమ్మెదలు వాటి మకరం దాన్ని సేవించి మత్తుతో నిదురిస్తాయి. పొదుగు తాకగానే పుష్కలంగా కడవలకొద్ది పాలిచ్చే గోవులు ఉండాలి. దేశము తరగని సిరులతో నిండి ఉండాలి. ప్రజలు సుఖంగా ఉండాలి. వ్రతమను వంకతో మనమంతా స్నానము చేయుదము రండని గోపికలను ఆహ్వానిస్తున్నది.

**ఫలం:** ఇహలోక, పరలోక సంపద పొందుటకు. ❑

# కొత్తిమీర వడలు..



కొత్తిమీర వడలు

కరివేపాకు, కొత్తిమీరను దాదాపు అన్ని కూరల్లో వేస్తాం. బిర్యానీ అంటే పుదీనా ఉండాల్సిందే. అయితే కాస్త భిన్నంగా ఈసారి కొత్తిమీరతో వడలు వేసుకుని కరివేపాకు చట్నీతో బ్రేక్‌ఫాస్ట్ చేయండి. సాయంత్రం వేళ పుదీనా పరోటా రుచి చూడండి.

**కావలసినవి :** శనపిండి-రెండు కప్పులు, కొత్తిమీర-రెండు కప్పులు, బియ్యపిండి-ఒక టేబుల్‌స్పూన్, పసుపు-ఒక టీస్పూన్, జీలకర్ర-రెండు టీస్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు-ఎనిమిది, అల్లం- అంగుళం ముక్క, పచ్చిమిర్చి-నాలుగైదు నూనె-పరిపడా. ఉప్పు-రుచికి తగినంత.

**తయారీ విధానం :** అల్లం, వెల్లుల్లి రెబ్బలు, పచ్చిమిర్చిని మిక్సీలో వేసి పేస్టులా తయారుచేసుకోవాలి. ఒక బౌల్‌లో శనగపిండి తీసుకుని అందులో బియ్యపిండి, తగినంత ఉప్పు, కొద్దిగా నీళ్లుపోసికలుపుకోవాలి. స్టవ్‌పై పాన్ పెట్టి నూనె వేసి కాస్త వేడి అయ్యాక జీలకర్ర, పసుపు, అల్లం, వెల్లుల్లి, పచ్చిమర్చి పేస్టు వేసి వేగించాలి. కాసేపు వేగిన తరువాత కొత్తిమీర వేయాలి. ఒకనిమిషం పాటు వేగిన తరువాత శనగపిండి మిశ్రమం వేసి కలుపుకోవాలి. మిశ్రమం చిక్కగా అయ్యేంత వరకు ఉంచి దింపుకోవాలి. ఒక ప్లేట్‌లో సిల్వర్ ఫాయిల్ పేపర్ తీసుకుని దానిపై ఈ మిశ్రమం ఓయాలి. అంతటా సమంగా పరుచుకునేలా చేతితో ఒత్తాలి. చల్లారిక తరువాత ముక్కలుగా కట్ చేసుకోవాలి. ❑

# చాక్‌పీస్‌ని ఇలా కూడా..



చిన్న చిన్న వస్తువులే ఒక్కోసారి పెద్ద సమస్యలు తీరుస్తాయి. అలాంటిదే చాక్‌పీస్కూడా.. ! కేవలం బోర్డు మీద రాయడానికో, ముగ్గులు వేయడానికో కాకుండా దీన్ని చాలా రకాలుగా వాడొచ్చు. అదెలాగో తెలుసుకుదాం.

- దుస్తుల మీద, లెదర్ వస్తువుల మీద నూనె మరకలు పడ్డప్పుడు చాక్‌పీస్‌తో రుద్ది, ఒక పది నిమిషాల తర్వాత దులిపేయాలి. చాక్‌పీస్ నూనెను పూర్తిగా పీల్చుకుని మరకని మాయం చేస్తుంది.
- వెండి, రాగి, ఇత్తడి వస్తువులు నల్లబడుతున్నాయా? అయితే వాటిని తిరిగి మెరిపించాలంటే చాక్‌పీస్ పొడితో శుభ్రపరిస్తు సరి.
- చాక్‌పీస్ పొడిని గుడ్డలో కట్టి తడిగా ఉన్న లేదా చెమట వాసన ఉన్న షూలలో రెండు గంటపాటు (రాత్రంతా ఉంచితే మరీ మంచిది) ఉంచాలి. ఇలా చేస్తే తడి, వాసన పోయి షూలు శుభ్రంగా ఉంటాయి.



- పెన్నుతో రాసేటప్పుడు తప్పు దొర్లిందా.. అందుబాటులో వైట్‌నర్ లేకపోతే కంగారు పడకండి. చాక్‌పీస్ వైట్‌నర్‌గా ఉపయోగించి చూడండి. సమస్య ఇట్టే పరిష్కారమౌతుంది.
- అతి ముఖ్యమైన పేపరు మీద నీళ్ల ఒలికిపోయాయా..? ఫర్వాలేదు. ఆ తడి మీద చాక్‌పీసును దొర్లించండి. నీరంతా మాయమౌతుంది.
- తాళపు చెవి తరచూ తాళంలో ఇరుక్కుపోతుంటే ఆ తాళానికీ తాళపు చెవికీ చాక్‌పీస్ను రుద్దండి సమస్య పరిష్కారమౌతుంది.
- చీమలు పోవాలంటే ఇలా చేయండి. చాక్‌పీసుని కాస్త గ్యాసోలిన్ నూనెలో తడపాలి. లేదంటే దానిపై నాలుగు లెమన్ గ్రాస్ ఎసెన్షియల్ ఆయిల్ చుక్కలు వేయాలి. ఆ చాక్‌పీస్ను గోడ వెంబడి గీస్తే ఇక చీమలు ఆ ప్రదేశానికి




- తెల్లని గోడలపై పగుళ్లను మేకులు కొట్టిన మరకలను, చాక్‌పీస్తో రుద్ది కవర్ చేయొచ్చు.
- పాత దుస్తులు, దుప్పట్లు పెట్టే ప్రదేశంలో చాక్‌పీస్లని ఒక పల్చని గుడ్డలో కట్టి ఉంచితే ముతక వాసన రాదు. ❑

## చెలి చిట్కా

కూరగాయలు వడిలినట్లయితే.. వాటిని నిమ్మరసం కలిపిన నీటిలో కాసేపు ఉంచండి. తాజాగా మారతాయి.



# దుస్తులకు సహజ పరిమళాలు !



తాజాగా కనిపించాలి, చెమట దుర్వాసన రాకూడదు అని సువాసనలిచ్చే ఫ్యాబ్రిక్ కండిషనర్లను వాడతాం. లేదంటే పర్‌ఫ్యూమ్‌లను స్ప్రే చేసుకుంటాం. వీటితో ఎన్నో అనారోగ్య సమస్యలు. బదులుగా సహజ నూనెలను ప్రయత్నించి చూడండి.

- పెర్‌ఫ్యూమ్‌లు, ఫ్యాబ్రిక్ కండిషనర్ల లోని రసాయ నాలు కొన్నిసార్లు చర్మ సమస్యలకు దారితీస్తే.. మరికొన్ని శ్వాస సంబంధ సమస్యలు తెచ్చిపెడతాయి. సహజ నూనెలు తాజా అనుభూతిని కలిగించడమే కాదు.. ఒత్తిడినీ దూరం చేస్తాయి.
- లావెండర్, నిమ్మ, యుకలిప్టస్, పెప్పర్‌మింట్.. ఇలా మీకు నచ్చిన ఎసెన్షియల్ ఆయిల్‌ని తీసుకోండి. సహజమైనవే కదా.. అని నేరుగా దుస్తులపై చిలకరించేయొద్దు. ఎంచుకున్న ఫ్లేవర్ ఏదైనా ముందు చర్మానికి ఎక్కడైనా రాసుకొని చూడండి. గంటలు గడిచినా ఎలాంటి దురద, మంట ఉండకపోతేనే మీకు నప్పుతుందని అర్థం.
- . ఆ తర్వాత దుస్తులపై ఏదో మూలన కొద్దిగా పూసి కాసేపు వదిలేయాలి. వాటిపైనా మచ్చల్లాంటివి కనిపించకపోతే ఎంపిక సరైయినదన్నట్లే ఇక అప్పుడు అరకప్పు వైట్ వెనిగర్‌కి 10 చుక్కల సహజ నూనెలు కలిపి, జాడించే నీటిలో కలిపితే సరి. దుస్తులు సహజ సువాసనతో నిండిపోతాయి. ❑

# జుట్టుకు రాత్రిపూట నూనెవద్దు..



మనలో చాలామంది రాత్రి నిద్రపోయే ముందు జుట్టుకు నూనె రాస్తారు. కొందరు ఎప్పుడూ నూనెపెట్టుకునే ఉంటారు. ఇలా చేస్తే మేలుకన్నా జుట్టు రాలిపోయే ప్రమాదమే ఎక్కువ.

- జుట్టుకు రాత్రిపూట నూనె రాసుకుని మరుసటి రోజు ఉదయం షాంపూతో స్నానం చేస్తుంటాం. ఎంత ఎక్కువ సేపు నూనెతో ఉంటే అన్ని పోషకాలు అనుకుంటాం. ఇలా చేస్తే జుట్టుకు పోషణ అందదు సరికాదా. మురికి పేరుకుపోతుంది. జుట్టుకు నూనె పెట్టిన రెండు గంటల తర్వాత తలస్నానం చేస్తే చాలు.
- చంద్రుడు ఎక్కువగా ఉన్నప్పుడు తలపై నూనె పెట్టొద్దు. ఇలా చేస్తే సమస్య రెట్టింపవుతుంది. బదులుగా హెయిర్ ప్యాక్‌లను ఉపయోగించండి.
- చాలామంది జుట్టు రాలుతుంది అంటే ఎక్కువ మొత్తంలో నూనెను రాస్తుంటారు. ఇదే చికిత్స అనుకుంటారు. కానీ జుట్టు రాలడానికి కారణం హార్మోన్ల హెచ్చుతగ్గులు. సరైన పోషకాలు అందకపోవడం, కేవలం జుట్టు పొడిగా మారినప్పుడు మాత్రమే నూనె రాస్తే సరిపోతుంది. అంది కూడా తగినంత.
- ఏదైనా మితిమీరి చేయకూడదు. చాలమంది హాయిగా ఉంది కదా అని నూనె రాసుకున్నప్పుడల్లా గంటల కొద్ది మసాజ్‌లు చేయించుకుంటుంటారు. ఇలా చేయడం సరైనది కాదు. దీని వల్ల కుదుళ్ల బలహీనమవుతాయి. ఎక్కువసేపు కురులను తాకడం వల్ల అవి రాలిపోయే అవకాశమూ ఉంటుంది. అందుకే ఆయిల్ మసాజ్‌ను నెలకోసారి చేయించుకుంటే చాలు. ❑

# పిల్లల్ని సముదాయించేద్దామిలా !

పొత్తిళ్లలోని పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ఎదిగే సమయంలోనే మనల్ని క్షణం ఊపిరి తీసుకోనివ్వరు. ఏదైనా ఇవ్వకపోయినా.. వద్దని వారించినా ఏడుపూ ఆలకలు. మనకేమో విసుగొచ్చేస్తుంది. అలాగని కఠినంగా ప్రవర్తిస్తే వారిపై చెడు ప్రభావం పడగలదు కాబట్టి. పిల్లలు ఎదిగే సమయంలో పడిపోవటం, ఏడవటం, చేతికందినవి దొర్లించటం.. వాళ్లు చేసే అల్లరి మామూలుగా ఉండదు. అంత మాత్రాన మనం కోపం, చిరాకు ప్రదర్శించకూడదు. ఎందుకంటే ఇదంతా వాళ్ల కొత్త విషయాల్ని నేర్చుకునే క్రమమే. ఆ సమయంలో మన స్పందనను బట్టే పిల్లల ప్రర్తన కూడా మారుతుంది. గట్టిగా అరిచి చెప్పినా, కొట్టినా మొండిగా తయారవుతారు. అందుకే వీలెనంత నెమ్మదిగా ప్రశాంతంగా ఉండాలి. మాట్లాడాలి. అప్పుడే వాళ్లూ మన మాట వింటారు. మనసికంగానూ ఆరోగ్యంగా ఉంటారు.

**భావోద్వేగాలను గమనించండి...** అప్పుడప్పుడే అన్నీ నేర్చుకునే దశలో ఉన్న పిల్లలు.. వాళ్ల భావాలను సరిగా వ్యక్తీకరించలేరు. అడిగినది ఇవ్వలేదనో, నచ్చినట్లు చేయనివ్వల్లేదనో ఏడవటం, మాట వినకపోవడం మామూలే. అలాగని వారి భవోద్వేగాలను కొట్టిపారేయకూడదు. వారి చిట్టి మనసుల్లో ప్రతికూల భావాలు ఏర్పడి, మరింత మొండిగా మారే ప్రమాదం ఉంది. ఎంత అసహనమైనా రానీ.. మనం మాత్రం సానుకూలంగానే మాట్లాడాతి. అప్పుడు వాళ్లూ చెప్పింది అర్థం చేసుకుంటారు. క్రమంగా వారిలో ఎమోషనల్ ఇంటెలిజెన్స్ పెరుగుతుంది.

**దృష్టి మరల్చండి...** ప్రతిదీ వద్దు అని చెబితే పిల్లలు చిన్నబుచ్చుకుంటారు. ఒకటి వద్దూ అన్నప్పుడు వాళ్ల దృష్టిని మరల్చడానికి ఇంకేదైనా ఇవ్వాలి. అప్పుడు నెమ్మదిస్తారు. అలాగే నిర్ణయాధికారం కూడా చిన్నప్పటి నుంచీ పెంపొందిం చాలి. రెండు వాళ్ల ముందుంచి ఏదో ఒకటి ఎంచుకోనిస్తే వాళ్లకీ సంతృప్తి. ఈ తీరుతో వాళ్లని వాళ్లు నియంత్రించుకునే సామర్థ్యం కూడా



పెరుగుతుంది. ఒక్కోసారి మనం అశ్రద్ధ చేసినప్పుడు వాళ్ల అసంతృప్తిని ప్రదర్శించడానికి కూడా ఇలా మొండిగా ప్రవర్తిస్తుంటారు. కోపం పెంచుకోక మనల్ని మనం పరిశీలించుకుంటే ఆ తీరునీ మార్చొచ్చు. పిల్లలు చెప్పేది వినడం, ఏదైనా ప్రయత్నించే మెచ్చుకోవడం, బహుమతుల్విడం వంటివి చేస్తే వారి ప్రవర్తనలో మొండితనానికి తావుండదు. ❑

17 చుక్కలు 9 వరకు మధ్య చుక్కలు





శాంతి
పి.అండ్ టి కాలని
సరూర్‌నగర్

# ముగ్గులకు ఆహ్వానం

ముగ్గుల సీజన్ వచ్చేసింది. న్యూఇయర్, సంక్రాంతి పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడు తున్నారు. ఈ సందర్భంగా వార్త 'చెలి' కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది... **సూచనలు**

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫోటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా:** ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080. మెయిల్ : cheli@vaartha.com






## వన్డేల్లో కివీస్‌పై పాకిస్థాన్ మహిళా జట్టు తొలి విజయం

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** పాకిస్థాన్ మహిళల జట్టు వన్డేల్లో న్యూజిలాండ్‌పై తొలి విజయం సాధించింది. న్యూజిలాండ్ గడ్డపై జరిగిన మూడో వన్డేలో ఉత్కంఠ రేపిన సూపర్ ఓవర్ థ్రిల్లర్‌లో కివీస్‌ను 3 పరుగుల తేడాతో మట్టి కరిపించింది. సూపర్ ఓవర్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ వికెట్ నష్టపోకుండా 11 పరులు కొట్టింది. అనంతరం న్యూజిలాండ్ 2 వికెట్ల నష్టానికి 8 పరుగులు మాత్రమే చేసింది. దాంతో పాకిస్థాన్ వన్డేల్లో న్యూజిలాండ్‌పై డెవినే చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది.



సూపర్ ఓవర్‌లో తొలుత పాక్ బ్యాటింగ్ చేసి 11 పరుగులు బాదింది. అమేలియా కేర్ వేసిన తొలి బంతికి అలియా బౌండరీ బాదింది. రెండో బాల్‌కు రన్ రాలేదు. మూడు, నాలుగో బంతికి రెండేసి పరుగులు వచ్చాయి. ఐదో బంతికి సింగిల్, ఆరో బంతికి ఫాతిమా సనా రెండు పరుగులు తీసింది. అనంతరం న్యూజిలాండ్ బ్యాటర్ అమేలియా కేర్ సదియా ఇక్బాల్ వేసిన రెండో బంతికే ఔటయ్యింది. ఆ తర్వాత డెవినే ఒకసిక్స్ కొట్టింది. ఆఖరి బంతికి డేవినే ఔట్ కావడంతో న్యూజిలాండ్ 8 పరుగులకే పరిమితమైంది. మొదట ఆడిన న్యూజిలాండ్ 8 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. అమేలియా కేర్ 77 పరుగులు, మడ్డీ గ్రీన్ 65 పరుగులతో అర్థ శతకాలతో రాణించారు. భారీ ఛేదనలో పాకిస్థాన్ బ్యాటర్లు బిస్మాహ్ మరూఫ్ 68 పరుగులు, అలియా రియాజ్ 44 పరుగులు దంచికొట్టారు. మిగతా బ్యాటర్లు చేతులెత్తేయడంతో పాక్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. స్కోర్లు సమ కావడంతో విజేతను నిర్ణయించేందుకు అంపైర్లు సూపర్ ఓబర్ నిర్వహించారు.



### ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో


## మళ్లీ నంబర్ 1 స్థానానికి భారత్ జట్టు

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్ 2023-25 పాయింట్ల పట్టికలో భారత్ జట్టు మళ్లీ నవంబర్ 1 స్థానానికి ఎగబాకింది. ఆస్ట్రేలియాతో జరిగిన పెర్త్ టెస్ట్‌లో పాకిస్థాన్ ఓటమితో రెండో స్థానంలో ఉన్న టీమిండియాకు కలిసొచ్చింది. దీంతో పాయింట్ల పట్టికలో భారత్ మొదటి స్థానానికి చేరుకుంది. ఇక ఆస్ట్రేలియా చేతిలో భారీ ఓటమితో పాకిస్థాన్ రెండో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం భారత్, పాక్ 66.67 శాతం విజయాలతో ఉన్నాయి. 50 శాతం విజయాలతో న్యూజిలాండ్ మూడో స్థానంలో నిలిచింది. స్వదేశంలో న్యూజిలాండ్‌పై చారిత్రాత్మక టెస్ట్ విజయం సాధించిన బంగ్లాదేశ్ నాలుగు, ఆస్ట్రేలియా ఐదు, వెస్టిండీస్ ఆరు స్థానాల్లో పాయింట్ల పట్టికలో కొనసాగుతున్నాయి. వరుసగా రెండు సార్లు వరల్డ్ టెస్ట్ చాంపియన్ షిప్ ఫైనల్ చేరిన టీమిండియా అనూహ్యంగా ఆఖరి మెట్టుప తడబడింది. దాంతో ఈ సారి ఎలాగైనా టెస్ట్ మ్యాచ్‌ను దక్కించుకోవాలనే కసితే భారత్ ఆటగాళ్లు ఉన్నారు. వరల్డ్ టెస్ట్ చాపింయన్ షిప్ 2023-25 సైకిల్‌లో భాగంగా 2024 సంవత్సరంలో భారత్ 16 టెస్ట్‌లు ఆడనుంది. ప్రస్తుతం రోహిత్‌శర్మ నేతృత్వంలోని భారత్ రెండు టెస్టుల సీరిస్ కోసం దక్షిణాఫ్రికాలో పర్యటిస్తోంది. ఈ నెల 26 నుండి ఇరు జట్ల మధ్య టెస్ట్ సమరం షురూ కానుంది. వచ్చే ఏడాది జనవరిలో ఇంగ్లండ్ జట్టు భారత్ పర్యటనకు రానుంది. నాలుగు టెస్టుల సిరీస్‌లో మొదట టెస్టు 2024 జనవరి 25న హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరగనుంది.

## ఐపీఎల్ మాక్ వేలంలో భారీ ధర పలికిన ఆటగాళ్లు

### అత్యధికంగా స్టార్క్‌కు రూ.18.50 కోట్లు

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు (ఐపీఎల్) సంబంధించి జరిగే వేలానికి ముందు నిర్వహించిన మాక్ వేలంలో పలువురు ఆటగాళ్లకు భారీగా ధర పలికింది. వేలానికి ఈ నెల 19వ తేదీన జరిగే వేలానికి ముందు సోమవారం జియో సినిమా దీన్ని నిర్వహించింది. ఈ వేలంలో భారీధర కొల్లగొట్టిన వారిలో అగ్రస్థానంలో స్టార్క్ ఉండగా, రెండోస్థానంలో కమిన్స్ ఉన్నాడు. అలాగే ఎవరూ ఊహించని విధంగా శార్దూల్ ఠాకూర్ కూ అధిక ధర పలికింది. ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్‌తో పాటు, ఆ జట్టు సారధి పాట్ కమిన్స్‌లు ఈ మాక్ వేలంలో భారీ ధరను దక్కించుకున్నారు.




మిచెల్ స్టార్క్ గతంలో ప్రాతినిధ్యం వహించిన బెంగుళూరుకు చెందిన రాయల్ ఛాలెంజర్స్ అతడిని ఏకంగా 18.5కోట్ల రూపాయలుపెట్టి దక్కించుకుంది. ఇక వన్డే ప్రపంచ కప్‌లో అందరి దృష్టిని ఆకర్షించిన దక్షిణాఫ్రికా స్టార్ పేసర్ రెరాల్డ్ కోయెట్జ్ కూడా 18 కోట్ల రూపాయల మేర ధర పలకగా, ఆసిస్‌కు చెందిన పాట్ కమిన్స్‌ను హైదరాబాద్‌కు చెందిన సన్ రైజర్స్ రూ. 17.50కోట్లు వెచ్చించి సొంతం చేసుకుంది. గత 2సీజన్లలో అటు బ్యాటింగ్‌తో పాటు, బౌలింగ్‌లో కూడా విఫలమవుతున్న శార్దూల్ ఠాకూర్ అయితే ఏకంగా రూ.14 కోట్ల చొప్పున ధర దక్కించుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. భారత మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, పార్థీవ్ పటేల్, అనిల్ కుంబ్లేతో పాటు, ఆర్సీబీ మాజీ డైరక్టర్‌ఐక్ హెసెన్, ఇంగ్లండ్ మాజీ సారధి ఇయాన్ మోర్గాన్‌లు ఈ మాక్ వేలంలో పాల్గొన్నారు. హైదరాబాద్ తరపున ఈ వేలంలో పాల్గొన్న మోర్గాన్, కమిన్స్‌కు భారీ ధరకు వెచ్చించగా, గుజరాత్ తరపున పార్థీవ్ పటేల్ కోయెట్జ్ కోసం పోటా పోటీగా వేలం పాడాడు. ఇక తన సుదీర్ఘ కెరీర్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌తోనే ఆడిన సురేశ్ రైనా, సీఎస్కే ప్రతినిధిగా వ్యవహరించిన హసరంగ, ట్రావిస్ హెడ్, జోష్ హెజిల్‌వుడ్ వంటి ఆటగాళ్లను దక్కించుకున్నాడు. పంజాబ్ కింగ్స్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న అనిల్ కుంబ్లే, శార్దూల్ ఠాకూర్‌కు 14 కోట్ల రూపాయల చొప్పున ధర పలకడం విశేషం. లంక యువ పేసర్ దిల్షాన్ మధుశంకను కోల్‌కతా నైట్ రైడర్స్ 10.50 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. అయితే మాక్ వేలంపాటలో అత్యధిక ధర పలికిన ఆటగాళ్లంతా ప్రధానంగా బౌలర్లే కావడం గమనార్హం. దుబాయ్‌లో ఈ నెల 19వ తేదీన జరగనున్న అసలైన వేలంలో కూడా ఈ 10 ఫ్రాంచైజీలు బౌలర్ల మేదే దృష్టి సారించనున్నట్లు సమాచారం.


## నవీన్ ఉల్ హాక్‌కు భారీ షాక్

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** గత ఏడాది ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీతో గొడవపడి అతడి అభిమానుల ఆగ్రహానికి గురైన అఫ్గానిస్తాన్ పేసర్ నవీన్ ఉల్ హాక్‌కు భారీ షాక్ తగిలింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా జరిగే ఇంటర్నేషనల్ లీగ్ టీ20 (ఐఎల్‌టీ 20) ఈ అఫ్గానిస్థాన్ పేసర్‌పై 20 నెలల పాటు నిషేధం విధించింది. ఈ లీగ్‌లో షార్జా వారియర్స్ తరపున ఆడుతున్న నవీన్ రెండుతో పాటు, మూడో సీజన్‌కూ దూరమవనున్నాడు. కోహ్లీ అభిమానులతో మ్యాంగో మ్యాన్ అని పిలిపించుకున్న నవీన్ నిషేధానికి కారణం ఏమిటనేది తెలుసుకుంటే ఐఎల్‌టీ 20లో భాగంగా నవీన్ ఉల్ హాక్ షార్జా వారియర్స్ తరపున ఆడుతున్నాడు. అయితే వచ్చే జరుగబోయే రెండో సీజన్ కోసం ఇటీవలే రిటెన్షన్ ప్రక్రియ కూడా మొదలైంది. ముందస్తు ఒప్పందంలో భాగంగా షార్జా టీమ్ నవీన్‌ను రెండో సీజన్‌లో కూడా రిటైన్ చేసుకుంది. ఆ మేరకు అతడికి పేపర్లు పంపినా అగ్రిమెంట్ మీద సంతకం చేయ లేదు. దీనిపై పలు మార్లు అతడిని సంప్రదించినా నవీన్ నుండి ఏ స్పందనా రాకపోవడతో షార్జా జట్టు అఫ్గాన్ పేసర్ నిబంధనలను ఉల్లంఘించాడని ఆరోపిస్తూ ఇంటర్నేషనల్ లీగ్ టీ 20 క్రమశిక్షణా కమిటీకి ఫిర్యాదు చేసింది. దీంతో విచారణ చేపట్టిన డిసిప్లినరీ కమిటీ నవీన్‌పై ఇంటర్నేషనల్ లీగ్ టీ 20లో 20 నెలల పాటు నిషేధం విధించింది.

## వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 18:** దేశీయ స్టాక్ మార్కెట్లు స్వల్పనష్టాలతో ముగిసాయి. సోమవారం ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు రోజంతా ఒడుదుడుకుల మధ్య కొనసాగి చివరికి నిఫ్టీ 38 పాయింట్లు క్షీణించి 21,418 పాయింట్ల వద్దకు చేరింది. సెన్సెక్స్ 168 పాయింట్లు నష్టపోయి 71,315 పాయింట్ల వద్ద నిలిచింది. అమెరికా మార్కెట్లు శుక్రవారం స్వల్ప లాభాలతో ముగిసాయి. అయితే అక్కడి సూచీలు వరుసగా ఏడో వారం లాభాలు నమోదు చేశాయి. ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో ప్రధాన సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.3,077.43 కోట్లు విలువ చేసే షేర్లను విక్రయించారు. ఈ వారం స్టాక్ మార్కెట్లలో లాభాల స్వీకరణకు అవకాశం ఉంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మార్కెట్ అధిక కొనుగోళ్ల జోన్‌లో ఉండడమే ఇందుకు కారణమంటున్నారు. పలు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు, వడ్డీరేట్ల తగ్గింపు దిశగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ సంకేతాలు, విదేశీ పెట్టుబడిదార్లలో ఉత్సాహం వంటి సానుకూలతల నేపథ్యంలో గతవారం అధిక కొనుగోళ్లు జరిగిన విషయం విదితమే. అందువల్ల స్వల్ప కాలంలో స్థిరీకరణకు అవకాశం ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, హిందుస్థాన్ యూనిలీవర్, బజాజ్ ఫైనాన్స్, ఏసియన్ పెయింట్స్, మారుతి సుజుకి, టైటాన్, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటిసి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



## ఐటి రంగంపై ఆర్థికమాంద్యం ఎఫెక్ట్..

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** ఐటి రంగం ఈ యేడాది తీవ్ర ఒడుదుడుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. గతంలో ఎన్నడూ లేనంతగా ఈ యేడాది వేలాది మంది ఉద్యోగులు కొలువులు కోల్పోయి రోడ్డున పడ్డారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, సేల్స్ ఫోర్స్, ట్విట్టర్ ఇలా ఒకటేమిటి అనేక సంస్థలు ఖర్చు తగ్గింపులో భాగంగా వేలాది మందిని తొలగించాయి. ఇక పింక్‌స్లిప్‌ల బాధ వదిలి పోయిందనుకుంటున్న వేళ ఐటి రంగంలో మరోమారు కుదుపు కనిపిస్తోంది. ప్రపంచ ఆర్థిక మాంద్యం నేపథ్యంలో బెంగళూరులోని ఐటి సంస్థలు షాకింగ్ నిర్ణయాలు తీసుకుంటున్నాయి. ఉద్యోగుల వార్షిక వేతన పెంపు, ఉద్యోగులకు ప్రమోషన్లు నిలిపి వేయాలని నిర్ణయించాయి. బెంగళూరు కేంద్రంగా పనిచేసే దిగ్గజ ఐటి సంస్థ ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు ఇచ్చే వార్షిక పెంపును 10శాతం లోపుకే పరిమితం చేసింది. అమెరికా, యూరప్‌లో ప్రధాన కార్యాలయాలు కలిగి బెంగళూరులో సేవలందిస్తున్న గ్లోబల్ ఐటి కంపెనీల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొంది. నిజానికి ఉద్యోగాల తొలగింపులు ఈ యేడాది మొదట్లోనే ప్రారంభమైనప్పటికీ ఆరు నెలల్లో అంతా సమసిపోయి మళ్లీ ఐటి రంగం పట్టాలెక్కుతుందని భావించారు. అయితే పరిస్థితి మళ్లీ మొదటికే రావడం ఆందోళన కలిగిస్తోంది. ఇక కొత్తగా అడుగు పెట్టిన సంస్థలైతే పెంపు మాటనే పక్కనపెట్టేశాయి. సాధారణంగా ఐటి కంపెనీల్లో వార్షిక పెంపు 20శాతం వరకు ఉంటుంది. ప్రమోషన్లు పొందిన వారికి ఇది దాదాపు 50 శాతం వరకు ఉంటుంది. అయితే ఈ సారి ప్రమోషన్లను నిలిపివేశారు. ఇప్పటికే ప్రమోషన్లు పొందిన వారికి కూడా 10 నుంచి 20శాతంలోపే పెంపు ఇస్తున్నట్లు తెలిసింది. అమెరికా ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ ఉద్యోగి ఒకరు తెలిపారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే 2007, 2009 నాటి పరిస్థితులు కనిపిస్తున్నాయని ఐటి నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉద్యోగుల స్థానాన్ని ఆక్రమిస్తుండడం ఆందోళన కలిగిస్తోందని ప్రముఖ టెక్ కంపెనీ సీనియర్ హెచ్‌ఆర్ మేనేజర్ ఒకరు తెలిపారు.




## చక్కెర షేర్ల ర్యాలీ



**ముంబై, డిసెంబరు 18:** ఇథనాల్ ఉత్పత్తి చేసేందుకు చెరకు రసాన్ని ఉపయోగించకూడదని కేంద్రం గతంలో నిషేధం విధించింది. కాగా ఇప్పుడు ఆ ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు నివేదికలు వెలువడుతున్నాయి. దీంతో సోమవారం షుగర్ స్టాక్స్ 10శాతానికిపైగా పెరిగాయి. పర్యావరణ అనుకూల ఇంధన ఉత్పత్తి కోసం చెరకు రసం, మొలాసిస్ రెండింటి వినియోగాన్ని అనుమతించడం ద్వారా ఈ భారీ ర్యాలీ నమోదైనట్లు తెలుస్తోంది. ఈ రంగంలోని ప్రముఖ ప్లేయర్స్ బలరాంపూర్ చినీ మిల్స్ మరియు శ్రీ రేణుకా షుగర్స్ వంటి కీలక సంస్థల స్టాక్స్ ప్రైస్ దాదాపు 7.5శాతం పెరిగాయి. దాల్మియా భారత్ షుగర్ 6.5శాతం, త్రివేణి ఇంజినీరింగ్ ఇండియా కూడా ఈ ర్యాలీలో భాగమయ్యాయి. ఇవి దాదాపు 5శాతం మేర లాభాలను నమోదు చేశాయి. బజాజ్ హిందుస్థాన్ షుగర్ 9.22శాతం, ధంపూర్ షుగర్ మిల్స్ షేర్లు 8.22శాతం, ద్వారికేష్ షుగర్ ఇండస్ట్రీస్ స్టాక్ 6.39శాతం, భారతీయ సర్కోజ్ 10.65శాతం, మగధ్ షుగర్ అండ్ ఎనర్జీ లిమిటెడ్ 6.56శాతం లాభపడ్డాయి. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం చక్కెర ఉత్పత్తికి మరింత సౌలభ్యాన్ని అందించే కీలక చర్యగా బల్‌రామ్‌పూర్ చినీ మిల్స్ ఎండి వివేక్ సరయోగి అభివర్ణించారు.

## 10% ఉద్యోగులకు ఉడాన్ ఉద్వాసన

**ముంబై, డిసెంబరు 18:** ఇ-కామర్స్ యూనికార్న్ ఉడాన్ రూ.2,800 కోట్ల మూలధనాన్ని సమీకరించిన తర్వాత తాజాగా 150 మంది ఉద్యోగులను అంటే 10శాతం తొలగించినట్లు తెలిపింది. ఉడాన్ తన సరఫరా గొలుసును బలోపేతం చేయడానికి, తాజా నిధులతో ఇతర సంస్థలతో తమ భాగస్వామ్యాన్ని పెంచడానికి ప్రణాళిక వేసినట్లు పేర్కొంది. ఇప్పటి వరకు కంపెనీలోని ఎఫ్ఎంసిజి బృందం దేశ వ్యాప్తంగా పనిచేసేదని సంస్థ ప్రతినిధులు తెలిపారు. కానీ ప్రస్తుతం క్లస్టర్ వారీగా కార్యకలాపాలు నిర్వహించన్నుట్లు కంపెనీ ఒక నివేదికలో తెలిపింది. కొన్ని సంవత్సరాలుగా స్థిరమైన వ్యాపారాన్ని నిర్మించడానికి భారీగా పెట్టుబడులు పెట్టామని, వ్యాపారాన్ని మరింత మెరుగుపరచడానికి, స్థిరంగా వృద్ధి చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. అయితే అందులో భాగంగా కంపెనీ ఇప్పటికే గణనీయమైన పురోగతి సాధించిందని కంపెనీ ప్రతినిధి ఒకరు తెలిపారు. కంపెనీ తాజాగా నవంబర్‌లో రూ.990 కోట్ల మేర కన్వర్టబుల్ నోట్లను సేకరించిన తర్వాత ఉడాన్10శాతం ఉద్యోగులను తొలగించినట్లు తెలిసింది. కంపెనీ కార్యకలాపాల్లో వస్తున్న మార్పుతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ యేడాది ఇప్పటి వరకు రూ.2800 కోట్ల మేర నిధులు సమీకరించింది. గతేడాది జూన్ నుంచి నవంబర్ వరకు 500 మంది ఉద్యోగులను తొలగించింది. ఇదిలా ఉండగా, 2025లో ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్‌గా స్టాక్ మార్కెట్లోకి రానున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఉడాన్‌ను 2016లో ముగ్గురు ఐఐటి పూర్వ విద్యార్థులు అమోద్ మాల్వియా, సుజీత్ కుమార్, వైభవ్ గుప్తా స్థాపించారు. వీరు గతంలో ఫ్లిప్‌కార్ట్‌లో పనిచేశారు.



## టెలికం బిల్లులో వాట్సాప్, టెలిగ్రామ్‌కు ఊరట

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** టెలికం రంగంలో నియమ నిబంధనల కోసం 138 యేళ్లుగా కొనసాగుతున్న ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం, ఇండియన్ వైర్‌లెస్ టెలిగ్రాఫ్ చట్టం, టెలిగ్రాఫ్ వైర్స్ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం తీసుకురాబోతోంది. ఈ మేరకు టెలికమ్యూనికేషన్స్ బిల్లు-2023ని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు ఆగస్టులోనే కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ కొత్త టెలికం బిల్లులో కమ్యూనికేషన్స్‌కు సంబంధించి అనేక నిబంధనలు రూపొందించినట్లు తెలుస్తోంది. శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సర్వీసుల కోసం స్పెక్ట్రమ్ కేటాయింపుల్లో కీలక మార్పులు చేసినట్లు అధికారిక వర్గాల సమాచారం. ఇక ట్రాయ్ అధికారుల్లో మార్పులు చేసినట్లు తెలుస్తోంది. ఇంటర్నెట్ కాలింగ్, మెసేజింగ్ యాప్‌లను టెలికం లైసెన్సు పరిధిలోకి తీసుకురావాలని తొలుత ముసాయిదా బిల్లులో పేర్కొన్నారు. అయితే ఆ తర్వాత ఈ అంశాన్ని తొలగించినట్లు తెలుస్తోంది. వీటిని టెలికమ్యూనికేషన్స్ పరిధిలోకి తీసుకురావాలని గతంలో పెద్ద ఎత్తున డిమాండ్లు వచ్చాయి. అయితే వాటిని తాజా బిల్లులో చేర్చకపోవడంతో వాట్సాప్, టెలిగ్రామ్ వంటి కమ్యూనికేషన్ సర్వీస్ ప్రొవైడర్లకు ఊరట కల్పించినట్లయింది. మరోవైపు టెలికం సేవల కోసం తప్పుడు వివరాలను సమర్పిస్తే యేడాది వరకు జైలు శిక్ష విధించాలని కూడా బిల్లులో ప్రతిపాదించారు. టెలికం సంస్థలకు ఒక్కో సర్కిల్‌పై గరిష్ఠ జరిమానా విధింపు పరిమితిని రూ.50 కోట్ల నుంచి రూ.5 కోట్లకు కుదించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.



## సంపద సృష్టిలో రిలయన్స్ టాప్

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** స్టాక్ మార్కెట్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) హవా కొనసాగుతోంది. గత ఐదేళ్లలో ఈ కంపెనీ షేర్లు ఇన్వెస్టర్లకు రూ.9,63,800 కోట్ల సంపద సృష్టించి పెట్టాయి. ఇదే సమయంలో అదానీ గ్రూప్ ప్రధాన కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ టాప్ ఆల్‌రౌండ్ వెల్త్ క్రియేటర్‌గా నిలిచినట్లు ఒక నివేదిక వెల్లడించింది. ఈ లెక్కన 2018లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ షేరు గత ఐదేళ్లలో యేటా 78శాతం చొప్పున ఇన్వెస్టర్లకు లాభాలు పంచింది. స్టాక్ మార్కెట్లో కంపెనీల పని తీరు ఆధారంగా ఈ నివేదిక రూపొందించింది. ఇన్వెస్టర్లకు అత్యధికంగా రూ.9,63,800 కోట్ల సంపద సృష్టించడంతో రిలయన్స్ ఇండస్ట్రీస్



వరుసగా ఐదోసారీ ఈ జాబితాలో అత్యధిక సంపద సృష్టికర్తగా నిలిచింది. టిసిఎస్ రూ.6,77,400 కోట్లు, ఐసిఐసిఐ బ్యాంకు రూ.4,15,500 కోట్లు, ఇన్ఫోసిస్ రూ.3,61,800 కోట్లు, భారతీ ఎయిర్‌టెల్ రూ.2,80,800 కోట్లు వరుసగా తర్వాతి స్థానాల్లో నిలిచాయి. గత ఐదేళ్లలో అత్యంత వేగంగా సంపద సృష్టించిన టాప్ 10 కంపెనీల షేర్లలో రూ.10 లక్షల మదుపు చేస్తే, ఆ పెట్టుబడుల విలువ యేటా 59శాతం వృద్ధితో ఇప్పుడు రూ.కోటికి చేరినట్లు నివేదిక తెలిపింది. కాగా గత ఐదేళ్లలో దేశంలోని టాప్-100 లిస్టెడ్ కంపెనీలు ఇన్వెస్టర్లకు రూ.70.5 లక్షల కోట్ల సంపద సృష్టించి పెట్టాయి. అంతకు ముందు ఐదేళ్లలో సృష్టించిన రూ.92.2 లక్షల కోట్లతో పోలిస్తే ఇది తక్కువే. ఇదే సమయంలో సంపద సృష్టి వేగం కూడా 28శాతం నుంచి 21 శాతానికి పడిపోయింది. అయితే బిఎస్ఇ సెన్సెక్స్ వృద్ధి రేటు 12శాతంతో పోలిస్తే ఇది తొమ్మిది శాతం ఎక్కువని నివేదిక వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.